ఆంధ్రసచిత్రవార

పత్రిక




9-4-6

30 పైస



వెలుగుల జిలుగుల్లో నటి రాజసులోచన

—ఫొటో : ప్రభాకర్



బాబూమూవీస్ వారి
అందాల
హరివిల్లు
తేనెమనసులు
ఈస్ట్‌మన్ కలర్

దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు నిర్మాత స.సుందరం
కోడైరెక్టర్ కె.విశ్వనాథ్ సంగీతం మహదేవన్
శ్రీఫిలింస్ విడుదల

NVKR

ఉత్తరాలు

ముఖచిత్రం

క్రిందటివారం కొత్త నటి సంధ్యారాణి ముఖచిత్రం చూడ చక్కగా ఉన్నది.

పరిమి అనూరాధ, జాన్సీవాణి.
అద్దేపల్లి భాగ్యలక్ష్మి, సుధారాణి.
(చీరాల)

పోర్టరు కథ

12—3—65 సంచికలో పోర్టర్ భగవంతము కథ చాలా బాగుంది. నేనూ నా స్నేహిత బృందము యావన్మంది చదివి చాలా విచారించితిమి. భగవంతమువంటివారు, మన భారత దేశములో లక్షలాది యున్నారు. వారిలో ఇతనూ ఒకడేగానీ ఇలాంటి వారు రైల్వే ప్లాటుఫారముపై చాలా అరుదు.

యన్. ఆనందరావు. (స్టీమ్ లోకో, టాటానగర్)

సినిమా

19—3—65 ఆంధ్ర సచిత్ర వార పత్రిక లోని 'చిత్రలహరి'లో మీరు 'తేనె మనసులు' లో నటించిన తారలను గురించి ప్రచురించినందుకు మేము ఎంతో సంతోషించాము. కాని అందులో కృష్ణను పరిచయంచేస్తూ బి. ఎస్. సి. లో ఎకనామిక్సు ఉండిపోయింది అని వ్రాశారు. ఇది సంభవమా? బి యస్. సి. అనగా సైన్సు. సైన్సు సబ్జక్టులలో ఆర్ట్సు సబ్జక్టు ఎకనామిక్స్ ఉండడమేమిటి? విద్యా విషయాల్లో కూడా ఇలాంటి స్వల్పమైన పొరపాటుండడము చాలా శోచనీయం. దీనికి మీరేమంటారు? ఇది మీ పొరపాటా? లేక అచ్చు పొరపాటా?

వి. సురేందర్, వి. రాంమోహన్. (హైద్రాబాదు)

న్యూఢిల్లీ లేఖ

కొంతకాలం— అంటే కొన్నినెలల— క్రిందటి వరకు తమిళనాడులోని కొంతమంది వ్యక్తులు హిందీని వ్యతిరేకిస్తున్నారంటే ఒక్క ప్రాంతీయ భాషా దురభిమానమే కారణమని అనుకుంటూ ఉండేవాణ్ణి. అప్పుడప్పుడు, మీ పత్రికలో కూడా హిందీని విమర్శిస్తూ శ్రీకృష్ణగారి 'లేఖ'లు అచ్చవుతూండేవి. దానిలో కొంతమందికి శ్రీకృష్ణగారు డి. యం కే వారేమో నన్న అనుమానం కలిగింది కాని, మాకు తెలిసినంతవరకూ కాదని మీరొకసారి ఒక పాఠకునికి సమాధానమిచ్చారు. మరి, డియంకే కాకపోతే వారికి ఆ అభిప్రాయం ఎలాకలిగిందో మాకు చాలా కాలం వరకూ అర్థమవలేదు కాని, 1965 జనవరి 26 వ తేదీ తర్వాత తమిళనాడులో సాగిన హిందీ వ్యతిరేకోద్యమం నిజానికి 'నా వంటివారికి' కళ్లు తెరిపించిందనే చెప్పాలి. ఆ తర్వాత ఒకరోజు పాత పత్రికలు తిరగవేస్తూంటే 19—7—63 వ తేదీ సంచికలో శ్రీ కామరాజ్‌కు మీరు జన్మదిన శుభాకాంక్షల నందజేస్తూ, హిందీని గురించి వ్రాసిన మాటలు చదివాము. వాటిలో శ్రీకృష్ణగారి, మా మాటలలోని దూరదృష్టి, ఈనాటికి అర్థమయింది.

ఎం. ఎస్. రామశేషు (విజయవాడ)


గూడవల్లి వర్థంతి

సనాతన పద్ధతులకు, సాంఘిక దురాచారాలకు ఒకప్పుడు ఎంతో బలముంది. వాటి శక్తికి సాంఘిక సంస్కర్త లనేకమంది బలియై పోయారు. అనేకమంది అణగద్రొక్కబడ్డారు. అగ్రజాతి నివసించే వీధిని అట్టడుగు జాతి నడవటానికే ఆనాడు అవకాశం లేకుండా పోయింది. వారు అన్నమాటే— ఆదేశంగానూ, చెప్పిందే—శాస్త్రంగాను, వల్లించిందే—వేదంగానూ, చలామణి అయ్యే రోజులవి. వారిని ఎదిరించి నిలవడమంటే మాటలుకాదు. ఆనాడు దేశం నలుమూలలా ఈ జాతి అహంకారం వ్యాపించి ఉంది. అటువంటి సమయంలో—

విప్లవమూర్తి శ్రీరామబ్రహ్మం— "మాలపిల్ల" అనే చిత్రాన్ని నిర్మించి—అగ్రజాతి దూషణలను, అడుగుజాతి భూషణలను, సంస్కర్తల ఆశీర్వాదాన్ని పొందారు. అన్ని మారుమూలలకు పాకిపోయింది యీ "మాలపిల్ల" గురించి ప్రజలు తండోపతండాలుగా వచ్చి చూస్తున్నారు, యీ చిత్రాన్ని. తిరణాలకు వెళ్లినట్లుగానే, అన్నం మూటలతో వచ్చి ఆదరించారు. ఏ నాయకుని ఉపన్యాసానికి కూడా ఇంత ప్రజ వచ్చి ఉండలేదేమో. ఒకవేళ వచ్చినా ఆ ఉపన్యాసాలు వారిని ఆకర్షించేవో లేదో కాని ఈ చిత్రం మట్టుకు ప్రతి ప్రేక్షకుని హృదయాన్ని ఆకట్టుకుంది. చూసిన ప్రతివారూ, రోజుల తరబడి దీనిని గురించే చర్చించుకునేవారు. "మాలలు కూడా మానవులే" అంటూ జాతి పిత గాంధిజీ ఆ రోజుల్లో వూరూరా తిరిగి ప్రచారం చేసేవారు. మాలపిల్ల చిత్రం ద్వారా యింటింటికి ... కాదు . . వ్యనిషి— వ్యనిషికీ ప్రబోధం చేశారు రామబ్రహ్మం.

గాంధి, నెహ్రూ, ప్రకాశం మొదలగు రాజకీయ నాయకులను; వీరేశలింగం, గురజాడ వంటి సంఘ సంస్కర్తలను మనం మర్చిపోకుండా వారిన్నీ, వారి ఆశయాలను ఏవిధంగా గౌరవిస్తున్నామో— "రైతుబిడ్డ" చిత్రం ద్వారా ఆర్థిక, రాజకీయ హక్కులకోసం "మాలపిల్ల" చిత్రం ద్వారా సాంఘిక సంస్కరణ, అభ్యుదయం కోసం—జాతీయోద్యమంలో ఒక భాగంగా, చలనచిత్ర రంగం ద్వారా, అసమాన ధైర్య సాహసాలతో, ఎనలేని పోరాటం సల్పిన "విప్లవ కళామూర్తి—శ్రీ గూడవల్లి రామబ్రహ్మం" వర్ధంతోత్సవాలు జరపటం సముచితమే కాకుండా, మన ధర్మం కూడాను. రామబ్రహ్మంగారి ద్వారా చిత్రసీమలో అభివృద్ధికి వచ్చిన ప్రముఖ కళాకారులు, ఇప్పుడు చాలా ఉన్నత స్థితిలోనూ, పలుకుబడిలోనూ ఉన్నారు. అటువంటివారైనా ముందుకువచ్చి—ఆ మహనీయుని ఆశయాలను, ఆదర్శాలను, ఆత్మ స్థైర్యాన్ని—నేటి యువతరం వా రందరికీ తెలియటం కోసం, వారి ఆత్మశాంతి కోసం వర్ధంతోత్సవాలను జరపటం ఎంతైనా అవసరం.

'ఆడబాల' (పాలకొల్లు) ★


మనం,మనం ఒకటి ఆపెద్దమనిషి ఎందుకు మథన?
కేరళ
పెట్టుబడులు
ఇదివరకే
చాలీచాలని ఫలితాలు
మరి, నెహ్రూగారి చెల్లాయి కదా!
కేంద్ర మంత్రి వర్గం
విజయలక్ష్మీ పండిట్
ఆశాభంగం!
ఎన్నికల ఫలితాలు

న్యూ ఢిల్లీ లేఖ :

పార్లమెంటులో సభ్యుల వింత ప్రవర్తనలు

అహమ్మదాబాదులో వ్యోమనౌకా శిక్షణ కేంద్రం

ఇండియా ప్రత్యేక ప్రాతినిధ్యంగల ప్రజాస్వామ్యాన్ని రూపొందించుకుంటున్నది.

బ్రిటిష్‌వారి హయాంలో ప్రభుత్వం డబ్బును అడగటం ప్రజా ప్రతినిధివర్గం దాన్ని మంజూరు చేయటం జరిగేది. ఏలాంటి ఆర్థిక సహాయమూ ప్రభుత్వం కోరందేమాత్రం ప్రతినిధివర్గం తనంతట తానుగా చేసేదికాదు పన్నులు అదనంగా వేసినా ఆ ధనాన్ని ప్రజా సౌకర్యార్థం వినియోగించటానికే వాడేవారు. రాజ్యాంగ సలహాదారుల సమ్మతిపైనే ఇదంతా చేయటానికి సంకల్పించేది ప్రభుత్వం.

ఖర్చును మంజూరు చేయటం దానికి సరిపోయే విధంగా ఆదాయాన్ని పెంచాల్సిన అధికారం ప్రతినిధివర్గం చేతుల్లోనే ఉండేది. ఇండియాలో తమ విధానాల్నే బ్రిటిష్‌వారు అమలు పరచినా వాళ్ళు వెళ్ళిపోయాక కూడా వాళ్ల విధానాల వలెనే రాజ్యసభ ఖర్చును నిర్ణయించటం, దిగువ సభ దాన్ని మంజూరు చేయటం జరుగుతున్నది. అందుకే పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యత్వం దిగువ సభకి ప్రత్యేకింపబడుతుంది. ఈ విధానం కొన్ని సంవత్సరాల క్రితం వరకూ అమల్లో ఉన్నది అంటే పబ్లిక్ ఎకౌంట్స్ అండ్ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యత్వం ఎగువ సభకి సంక్రమించేవరకూ ఈ సంవత్సరం బడ్జెట్ చర్చ అంతా ఎగువ సభ ద్వారానే జరిగింది.

ఈ మధ్య ప్రధాని సభలకి హాజరయ్యే సభ్యులసంఖ్య నానాటికీ తగ్గుతున్నదనీ, ప్రశ్నాసమయం అయిపోగానే ఎవరికి వాళ్లు వెళ్ళిపోయి మళ్లీ పిలిచేసరికి చాలా తక్కువ మంది హాజరవుతున్నారని చెప్తూ ఈ సభలకు కనీసం యింతమంది హాజరవాలనే నిర్ణయాన్ని మార్చాలని సూచించారు.

ప్రభుత్వం సభను స్థాపించటం, దానిచే బాగా పని చేయించటం, తద్వారా మంత్రిని ఉత్సాహపర్చాలని తాను పార్లమెంట్‌ను గూర్చి వ్రాసిన పుస్తకంలో సర్ ఐవర్ జెన్నింగ్ పేర్కొన్నాడు. సభని సక్రమంగా పని చేయించటం అంటే— సభ్యులు అధమపక్షం రావాల్సిన సంఖ్యకి తగ్గకుండా చూడటమే! రాజ్యసభకి హాజరయ్యే సభ్యుల సంఖ్య తగ్గిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు లార్డ్ మారిసన్, ఐవర్ జెన్నింగ్‌లు న్యూఢిల్లీ వాతావరణం ప్రస్తుతం దీనికి అభిముఖంగా ఉంది.

పరాన్న భుక్కుల్లాంటి డిప్యూటీ మంత్రులు గనుక సభలో ఉండేట్లయితే ఈ కొరత తీర్తుంది. కాబట్టి ప్రధాని ఆపనికి పూనుకోవాలి.


ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ఇరవై ముగ్గురు డిప్యూటీ మంత్రులు కాబినెట్ హోదాగల మంత్రుల కన్నా తీరిక లేనివాళ్లుగా-'బిజీ'గా ఉన్నారు. ప్రశ్నాసమయం అయిపోగానే వీళ్లందరూ తేనెటీగల బారుల్లా గేట్లదగ్గర కన్పిస్తారు.

పార్లమెంటరీ సెక్రటరీలు కూడా ఈలోటు పూర్తి చేయటానికి సభకు హాజరు కావాలి అలాగైనా కొంత సంఖ్య పెరుగుతుంది. వీళ్లను సభ నుంచి వెళ్ళిపోకుండా ఉండేట్లు చూడాలి

సెషన్స్ సమయంలో లోక్ సభలో కాగితాలు కట్టలుకట్టలుగా పడి ఉంటయి కాని అందులో అవసరాని కుపయోగించేది ఒక్కటీ కనపడదు.



ఇద్దరు వ్యక్తులతో ఇటీవలనే అమెరికా ప్రయోగించిన రాకెట్ విజయవంతంగా తిరిగి వచ్చింది. జాన్. డబ్ల్యు. యేంగ్, వర్జిల్ గ్రిజమ్‌లను యీ చిత్రంలో చూడవచ్చును.


THE
CREME SHAMPOO
THAT COMES
IN A JAR...
TIARA
CREME SHAMPOO



న్యూఢిల్లీ లేఖ

కేరళ ప్రభుత్వం 20,000 ఎకరాల్లో రబ్బరు పరిశ్రమను ప్రవేశపెట్టటానికి నిశ్చయించింది. మూడవ ప్రణాళికా కాలంలో 2 50 కోట్ల రూపాయలు దానికి కేటాయించారు దాన్ని మళ్లీ పునరాలోచించి 15,000 ఎకరాల్లో రూ 1 66 కోట్లకి తగ్గించారు ఆగస్టు, 1964 దాకా 11,145 ఎకరాల్లో మాత్రం రబ్బరు మొక్కల్ని నాటారు ఈ కార్పొరేషన్‌కు 'ది ప్లాంటేషన్ కార్పొరేషన్ ఆఫ్ కేరళ లిమిటెడ్' అని పేరుపెట్టారు. కేంద్రం దీనికి సంపూర్ణ సహకారాన్నిస్తానని ఒప్పుకుంది. ఇంతవరకూ కేంద్రం దీనికి 1 06 కోట్ల రూపాయల రుణాన్ని మంజూరు చేసింది. 1964—65 కి 38.61 లక్షలు అంచనా 1965—66 లో 21 లక్షలకు అవకాశం కల్పించారు.

సర్వేల ఆధారంగా అండమాన్, నికోబార్, లలో 15,000 ఎకరాలు రబ్బరు సాగుకు అనుకూలంగా ఉన్నట్లు రబ్బరు బోర్డువారు తెలియజేశారు ఇందులో 10,000 టన్నుల రబ్బరు ఏటా ఉత్పత్తి కాగల అవకాశాలుంటాయి ఇది దేశావసరాల్లో 16% ఉంటుంది.

మద్రాసు వద్దనున్న కాల్‌పక్కమ్‌లో 400 మెగావాట్ల అణుశక్తి కేంద్రాన్ని స్థాపించేందుకు, ఇదిగాక అదనంగా 200 మెగావాట్ల యూనిట్‌ని రాజస్థాన్‌లో ఉన్న రాణాప్రతాప్‌సాగర్ వద్ద ఏర్పాటు చేయడానికి ప్రణాళికా సంఘం అంగీకరించింది. దీనికి కావలసిన ఖర్చును పునఃపరిశీలించి అంచనాల లెక్కల్లో చేర్చారు. స్థలం, అభివృద్ధి, వాతావరణం, సర్వేలకు 1965-66 బడ్జెట్ అంచనాల్లో స్థానం కల్పించబడుతుంది.

వ్యోమనౌకల సంకేతాల శిక్షణ కేంద్రానొకదాన్ని అహమ్మదాబాద్‌లో పెట్టే ప్రయత్నం జరుగుతున్నది. దీనికి సంబంధించిన స్థల నిర్ణయం, విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు ఇదివరకే మొదలుపెట్టారు. అవి ఈ యేటిలోగా పూర్తవుతాయి. మిగతా ముఖ్యమైన పనులు వచ్చే ఏడాది ప్రారంభంలో మొదలయి 18 నెలల్లోగా పూర్తవుతాయని అంచనా.

—శ్రీకృష్ణ★

కథలూ - కాకరకాయలూ

[శ్రీ 'చంద్రమౌళి' మరాఠీనుంచి చేసిన అనువాదాలు కొన్ని ఆంధ్రసచిత్ర వార పత్రికలో వేశాము. ఆయన అప్పుడప్పుడు సమకాలీన సాహిత్యం గురించి వ్రాస్తూ ఉంటారు. ఇది మొదటి వ్యాసం.]

"ఆర్యా, మీరు పంపిన కథ అందినది. మేము మా పత్రికలో ప్రచురించే కథలకు, ముఖ్య లక్షణంగా ఎన్నుకున్న వస్తువొకటున్నది కథ ముఖ్యంగా 'ఫేల్' ఐ ఉండాలనే ఆ లక్షణం"

ఆ ఉత్తరాన్ని, తిరిగి వచ్చిన వ్రాతప్రతినీ చూచిన రచయిత ఏమనుకుంటాడో అందరికీ తెలిసినదే తన కథలో ఉన్న గొప్పతనాన్ని ఆ సంపాదకుడు గుర్తించలేదనే అతను అనుకుంటాడు ఒక భారతీయ భాషలో ప్రచురించబడినప్పుడు— ఆ కథనే ఎంతోమంది విమర్శకులు మంచి కథగా మెచ్చుకున్నారు ఆ కథ ఆంగ్లానువాదాన్నే తిప్పి పంపుతూ, ఒక త్రైమాస పత్రిక సంపాదకుడు రాసిన జాబులో ఓ భాగం నేను పై నుదహరించిన మాటలు అనువాదం సరిగా లేక తిరిగి రావటం కాక—అసలు అది కథే కాదు అనే భావం కలిగేలా ఉన్న ఆ సంపాదకుని సమాధానానికి విమర్శ అనేది అవసరమా ?

ఈ సంఘటన విన్నప్పుడు నా కింకొక సంగతి గుర్తుకొచ్చింది ఇంగ్లీషులో వ్రాసే ప్రఖ్యాత భారతీయ రచయిత శ్రీ రాజారావుతో ఒక ప్రఖ్యాత హిందీ మాస పత్రిక సంపాదకుడు, తను నెలనెలా పదో, పన్నెండో మంచి కథలను తన పత్రికలో ప్రచురిస్తూ న్నప్పుడు, శ్రీ రాజారావు "మొత్తం ప్రపంచంలోనే మహా ఐతే సంవత్సరానికి ఐదో, ఆరో మంచి కథలు వెలువడతయ్యో లేదో మరి—" అని నావ్వారుట

ఒక కథ మంచిదా కాదా అన్నప్పుడు విభిన్న అభిప్రాయాలు ఉండటం సహజమే విపరీత అభిప్రాయాలు ఉంటే—దానికి కారణం కనుక్కోవటం కూడా అవసరమే

* * *

తెలుగులో నెలనెలా దాదాపు అరవై కథలదాకా అచ్చుపడతాయా మరి. అచ్చు పడకుండానే సిరాలోనే ఎండిపోయే కథలు ఇంకెన్నో. తెలుగు సాహిత్యంలో కథానికాశిల్పం పరిణతి చెందిందని అంటుంటారు చాలామంది భారతీయ భాషా సాహిత్యం పరిశీలిస్తే. తెలుగు కథానికా సాహిత్యానికి మకుటాయమానమైన స్థితి ఉన్నదో లేదో గాని, ఉన్నతస్థానం ఉన్నదనటం నిర్వివాదాంశం అయితే తెలుగులో నెలనెలా ప్రచురితమయ్యే కథల్లో, అంతర్జాతీయ విలువల ప్రకారం కథలుగా మిగిలేవి ఎన్ని ? అంతర్జాతీయంగా పేరు పొందిన కథలు కొన్ని చదవటం తటస్థించింది వాటి అనువాదాలు (వాటి పేరు గొప్పదని చెప్పకుండా) పంపిస్తే భారతీయ భాషా పత్రికలు— వేస్ట్ పేపర్ బేస్కెట్ వైపు వేలు చూపవూ—?

భారతీయ భాషల్లో వస్తున్న సాహిత్యాన్ని పరిశీలిస్తే ..... భాషలో కథానికా సాహిత్యం— ఒక్కొక్క విధంగా పెరిగిందేమోననిపిస్తుంది భారతీయ కథ లన్నిటికీ సామాన్యమైన 'సెంటిమెంట్' కూడా గత దశాబ్దంలో చాలా భారతీయ భాషల్లో లోపించటం చూడవచ్చు అయినా 'సెంటిమెంట్' ప్రధానంగా లేని కథలు భారతీయ భాషల్లో పేరు ప్రఖ్యాతులు పొందలేదు 'నియోరియలిజమ్' వచ్చిన తరువాత కథమీద 'సెంటిమెంటు' కున్న బలం ధృవపడింది కూడాను

* * *

మళ్లీ వాళ్లిద్దరిమధ్యా నిశ్శబ్దం ఆవరించింది మున్షీజీ భోజనం పూర్తయిపోయింది. అయినా కోతిలాగా, మిగిలిపోయిన ఒకటి రెండు శనగ గింజలు ఏరాడు

"రామచంద్రుడిమీద వొట్టు— మీ రింకో చపాతీ తినాలి. ఇంకా చాలా మిగిలిపోయినై"

మున్షీజీ తప్పుచేసిన వాడిలా భార్యవంకా, వంటగది వంకా చూచాడు

"చపాతీ— వద్దులే నాకడుపు నిండిపోయింది పైగా ఎప్పుడూ ఒకేరకం తిని తిని నాకు విసుగెత్తి పోయింది. అనవసరంగా వొట్టు పెట్టుకున్నావా మరి. దానివల్ల కలిగే కీడునుంచి మనని తప్పించుకోవటానికి నేనేదో ఒకటి తింటాను చెరకు పిప్పి ఉందా?" సిద్ధేశ్వరి, కుండలో యింకా కొద్దిగా ఉన్నదన్నది.

"అయితే కొంచెం రసం కలిపియ్యి నాకు"— మున్షీజీ ఆతృతలో అన్నాడు, "దానివల్ల నీవొట్టు కుడా తీరిపోతుంది రుచి కూడా మారుతుంది పైగా, అది, తిన్నది జీర్ణమయ్యేట్టు చేస్తుంది చపాతీ తినితిని— నేవేసారి పోయాను" అని అతను బిగ్గరగా నవ్వసాగాడు

భర్త తినటం పూర్తయిన తరువాత సిద్ధేశ్వరి వంటింట్లో నేలమీద కూలబడి, అతను తిన్న మకిలి కంచం దగ్గరకు లాక్కున్నది ఆమె కూడా దాంట్లోనే తింటుంది. మిగిలిపోయిన నీళ్ళపప్పు వంచి వేసుకున్నది చిన్నగిన్నె నిండేటంత కూడా మిగలలేదు శనగలతో చేసిన కూర, కొద్దిగా మిగిలితే అది కూడా వంచుకున్నది. చివరకు చపాతీలున్న పళ్లెం దగ్గరకు లాక్కున్నది దాంట్లో ఒకటే ఒక చపాతీ, మసిబారి, పొడిపొడిగా ఉన్న చపాతీ ఉంది. అది కూడా గుండ్రంగాలేక అంచులు ఎగుడుదిగుడుగా ఉన్నది

* * *

అది ఆమె కంచంలో వేసుకోబోతున్నంతలో వరండాలో మంచంమీద నిద్రపోతున్న ప్రమోద్ (జబ్బుతో ఉన్న మూడో కొడుకు) మీదకు ఆమె చూపు మళ్లింది ఆమె వాడివంక ఒకక్షణం చూస్తూ ఉండిపోయింది తరువాత చపాతీని రెండు సమభాగాలుగా తుంచింది అందులో ఒకటి విడిగా పెడుతూ, రెండోది తన కంచంలో వేసుకున్నది. కూజాతో నీళ్ళు పెట్టుకు తినటానికి కూర్చున్నది మొదటి ముద్ద ఆమె నోట్లో పెట్టుకున్నదో లేదో, ఆమె కనుకొలకుల్లో నీళ్ళు నిండుకు వచ్చినై.

* * *

అమర్‌కాంత్ అన్న రచయిత ప్రఖ్యాత హిందీ కథలో ఒక భాగమే ఈ పై నుదహరించినది. గర్భదరిద్రం తాండవమాడుతున్న మధ్యతరగతి కుటుంబంలో యజమాని ఉద్యోగం పోగొట్టుకుని కూడా బేఫర్వాగా తిరుగుతుంటాడు కంచం ముందు కూర్చున్నవాడికి, పిల్లలూ పెళ్లామూ తిన్నారో తినలేదో కూడా అక్కర్లేదు. పైగా తిన్నదే తిని విసుగు కలుగుతుంది ఆ మహానుభావుడికి

అతి చిన్నవయసులోనే కుటుంబ భారం మీద పడ్డ పెద్దకొడుకు, జీవితమంతా విషాదమయంగా ఉన్నా, బాధ్యత అన్నదాన్ని విస్మరించలేక పోయాడు తన తమ్ముళ్ళు పైకిరావటం ఎలా అన్నదే అతని ధ్యాస తండ్రిమీద కోపం తల్లిమీద కనపడని జాలి.

ఈ కుటుంబానికి తల్లి చుక్కానికాదు తెరచాపకూడా కాదు. తన పిల్లలూ, భర్తా, ఏంబాధ పడిపోతారో అని అల్లల్లాడిపోయే ఒక ప్రయాణీకుడి లాటిది మాత్రం అయినా— తన పిల్లల్లో అన్యోన్యత కలగాలనీ—ఎవరికీ కష్టం కలుగకూడదనీ— ఆమె పడే ఆవేదన ఆమెను 'నావ' గానే మార్చివేస్తుంది. వాళ్ళు, అర్ధాకలితో లేచిపోతారేమోనన్న బాధ ఆమెది తన పొట్ట నింపు కోవటానికి కూజాలో నీళ్లు ఎలాగో ఉన్నై.

అమర్‌కాంత్ అలహాబాదులో నివసిస్తున్నారు. కథానికా రచయితగా ఆయనకు మంచి పేరున్నది 'మధ్యాహ్న భోజనము' అన్న పై కథ చాలా ప్రఖ్యాతి పొందిన కథ. స్వాతంత్ర్యం తరువాత అభివృద్ధిలోకి వచ్చిన, కొత్త కథానికా పోకడకు సంబంధించిన కథకులలో యీాయన ఒక యువకుడు ఈ కొత్త పోకడలలో రియలిజమ్ ఎక్కువ మోతాదులో ఉంటుంది సాంఘిక సమస్యల మీదకన్న, వ్యక్తిగత సమస్యలకే యిలాటి కథలు అవకాశం కలుగ జేస్తయ్.

శిల్పం విషయంలోనూ చెప్పే విషయం పాతదేఐనా ఉత్కంఠ కలిగేట్టు చేయటంలోను 'మధ్యాహ్న భోజనం' అన్న కథ పరాకాష్ఠనందుకున్నది ఈ కథ ఇంగ్లీషు అనువాదం యీ మధ్యనే, షికాగో యూనివర్సిటీలో, దక్షిణ ఆసియా భాషలకు ప్రాతినిధ్యం కలిగించే త్రైమాస ఆంగ్ల పత్రిక, 'మెహఫిల్' లో ప్రచురింపబడింది. శ్రీ గోర్డన్. సి రోడర్‌మెల్ చక్కగా అనువదించారు

1964 వ సంవత్సరపు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు ప్రకటించారు. ఏ భాషలోను ఉత్తమ కథానికా సంపుటికి— బహుమతి లభించలేదు కావ్యాలకో, నవలలకో తప్పించి అకాడమీ పురస్కారాలు, రచనలను దృష్టిలో పెట్టుకుని యివ్వటం జరుగుతుందో, రచయితలను దృష్టిలో పెట్టుకుని యివ్వటం జరుగుతున్నదో నలుగురికీ తెలియదు

అస్సామీ భాషలో 'ఆసామేర్‌లోక్ సంస్కృతి' అనే పుస్తకానికి బహుమతి లభించింది. రచయిత కీ. శే. బిరించి కుమార్ బడూయా కీ. శ. 1910వ సంవత్సరంలో జన్మించారు. ఈయన సంస్కృతికి సంబంధించిన విమర్శన గ్రంథాలే కాకుండా, కథలూ, నవలలూ కూడా వ్రాశారు.

కథలూ కాకరకాయలూ

ఆయన వ్రాసిన గ్రంథాలలో ముఖ్యమైనవి—'పరివర్తన్', 'జీవనేర్ బాతత్', 'శ్రీ కల్చరల్ హిస్టరీ ఆఫ్ అస్సామ్' మొదలైనవి.

బెంగాలీపుస్తకం 'జతేదూరేయ్ జాయీ' అనే కావ్యానికి శ్రీ సుభాష్ ముఖోపాధ్యాయకి బహుమతి యివ్వబడింది. 'పదాతిక్' అనే కావ్యరచనతోనే శ్రీ సుభాష్ ముఖోపాధ్యాయ ఖ్యాతి బెంగాలీ సాహిత్య జగతిలో సుప్రతిష్ఠమైనది. ఈయన 1919వ సంవత్సరంలో జన్మించారు. కవిత్వ రచనలే కాక గద్య రచనలుకూడా యీయన చేశారు. 'చిరకూట్' 'అగ్నికోణ్' మొదలైనవి యీయన రచనలు.

ఒరియాలో 'ఆత్మజీవన' అనే ఆత్మకథకు పండిత నీలకంఠదాస్‌కు బహుమానం ఇవ్వబడినది. ఈయన 1884 వ సంవత్సరంలో పూరీ జిల్లాలో జన్మించారు. డాక్టర్ ఆఫ్ లిటరేచర్ పదవి గ్రహీతు అయిన డా దాస్, ఒరియా సాహిత్యాన్ని క్షుణ్ణంగా అవలోకించుకున్న వ్యక్తి. కవిగా కూడా ఆయన గొప్ప పేరు ప్రఖ్యాతి సంపాదించుకున్నారు. అనువాదకుడుగా, బాలసాహిత్యవేత్తగానూ ఆయన పేరు పొందారు. 'కోణార్క', 'ఖర్‌వేలా', 'ఉడియా భాషాలో సాహిత్య' ముఖ్యమైనవి.

'తాంత్రిక్ నిమాంయ్ మే శాక్త దృష్టి' అనే హిందీ గ్రంథ రచయిత పండిత గోపీనాథ కవిరాజ్ 1887 వ సంవత్సరంలో ఢాకా జిల్లాలో జన్మించారు. జన్మతః బెంగాలీ అయిన ఈయన సంస్కృతభాగలోనూ, హిందీలోనూ, ఇంగ్లీషు లోనూ పాండిత్యం సంపాదించారు. భారత ప్రభుత్వం ఈయనను మహా మహోపాధ్యాయ బిరుదంతో గౌరవించింది. అలహాబాదు విశ్వ విద్యాలయం డాక్టరేట్ బిరుదంతో అలంకరించింది. ఆయన వ్రాసిన గ్రంథాలకన్న సంస్కరించినవి, సంపాదించినవి ఎన్నో రెట్లు ఎక్కువ.

"అంగన్‌కె పార్ ద్వార్" అన్న హిందీ కావ్యానికి కూడా సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. రచయిత శ్రీ సచితానంద్ హీరానంద్ వాత్సాయన్. ఈయన కలంపేరు 'అజ్ఞేయ్.' బి. ఎస్ సి పట్టభద్రుడైన ఈయన 1911 వ సంవత్సరంలో జన్మించారు. కథానికలూ, కవిత్వమూ, యాత్రా చరిత్ర మొదలైన వివిధ రచనా రీతులలో కూడా ఈయన రచనలు చేశారు. 'భగ్నదూత్', 'శేఖర్', 'ఏక్ జీవనీ', 'ప్రిజన్ డేస్ అండ్ అదర్ పోయెమ్స్' (ఇంగ్లీషు కవిత్వ గ్రంథము) మొదలైనవి ఆయన ఇతర రచనలు.

శ్రీ డి. అర్ మాన్‌కడ్ గుజరాతీ భాషలో 'నైవేద్య' అనే వ్యాస సంపుటికి అకాడమీ పురస్కారం లభ్యమైనది. పదికన్న ఎక్కువ గ్రంథాలు వ్రాశా రాయన. గుజరాతీలోనే కాక ఇంగ్లీషులో కూడా వ్రాశా రాయన. 'భగవాన్ ని లీలా', 'కావ్య వివేచనా' ప్రఖ్యాతి వహించిన ఆయన రచనలు.

పంజాబీ భాషలో పురస్కారాన్ని పొందిన గ్రంథం 'సాదటి' కవయిత్రి శ్రీమతి ప్రాభ్‌జోత్ కౌర్. కవిత్వమే కాక, కథలూ, నాటకాలూ కూడా ఈమె వ్రాసింది. హిందీలో కూడా సాహిత్య వ్యవసాయం చేసే యీమె గ్రంథాలలో పేర్కొన దగినవి, 'పిఠీ శాలో తోత లాగే', 'అహూన్ దేవాన్' అనేవి.

కన్నడంలో శ్రీ పుట్టస్వామి వ్రాసిన 'క్రాంతి కల్యాణ' అన్న నవలకు బహుమానం లభించింది. కథలూ, నవలలూ నాటకరచన కూడా ఈయన చేశారు. రవీంద్రనాథ్ ఠాకూర్ వ్రాసిన చిరకుమార్ సభ' అన్న గ్రంథాన్ని యీయన అనువదించారు. 'నాట్యమోహినీ', 'సుదామయీ' అనేవి యీయనకు ఖ్యాతి గడించి పెట్టిన యితర గ్రంథాలు.

మరాఠీలో ప్రఖ్యాత నవలా రచయిత 'శ్రీ రంజిత్ దేశాయ్ వ్రాసిన 'స్వామి' అనే నవలకు బహుమతి లభించింది.


మళయాలంలో శ్రీ పి. కేశవదేవ్ వ్రాసిన 'అయక్కార' అనే నవలకూ, 'అనూఖా ఆజ్ మూడా' అనే శ్రీరామ్, పి. పంజ్వాని సింధీలో వ్రాసిన స్మృతి కథకూ బహుమానాలు లభించినై.

'మేరీ హాదిశ్—ఎ—ఉమర్—ఎ— గూర్‌జాన్' అనే కావ్యానికి ఉర్దూ భాషా కవి శ్రీ ఆనంద్ నారాయణ్ 'ముల్లా' కు బహుమతి లభించింది.

తెలుగు కవి శ్రీ జి జాషువాగారి 'క్రీస్తు చరిత్ర' కు బహుమతి లభించింది శ్రీ జాషువాగారి కవితా మాధుర్యం గ్రోలి ఆనందించని తెలుగు సాహిత్య ప్రియులు అరుదనటం అతిశయోక్తి కాదు

ఇంగ్లీషు, తమిళం, కాశ్మీరీ, సంస్కృత భాషలలో బహుమానం పొందదగ్గ గ్రంథం లేదని బహుమాన నిర్ణేతలు ప్రకటించారు.

-చంద్రమౌళి. ★



'పెయింటింగ్ అన్ మెటల్స్' - అనే యీ చిత్రాన్ని లండన్ - కామన్వెల్తు ఆర్ట్ ఫెస్టివల్ కు ఎన్నిక చేశారు.

చిత్రరచన: శ్రీ యస్. వి. రామారావు.

దేశరక్షణకై ఆయుధాలు ఎంత అవసరమో

ఉత్పత్తి కూడా అంత అవసరమే.



మన సమాజంలో బహుభార్యాత్వానికి గల స్థానం ఏమిటి?

నలుగురితో మాట్లాడటం, చనువుగా వుండటం నేరమా?

వేషధారణనుబట్టి శీలాన్ని అంచనావేయటం ఎన్నటికీ తగదు!

విశాఖ

పూర్వకాలంలో మగవారు ఎన్నిమార్లు వివాహం చేసుకున్నా చెల్లేదిట. అందుకే గా ఉంది మన పురాణాల్లో (దశరథునికి గల భార్యలు, శ్రీకృష్ణుని భార్యలూ వగైరా) ఒక్కో వ్యక్తికి ఒక్కరికంటే ఎక్కువ భార్యలు ఉన్నట్లు చదివాం. కాల క్రమేణా పురుషుడు కూడా అంతమందిని ఒకేసారి వివాహం ఆడటం అవీ తగ్గుతూ వచ్చాయి. ఏ స్త్రీని అడిగినా సరే ఈ బహుభార్యాత్వం నచ్చు తుందని చెప్పదు. తన భర్త ప్రేమని ఏ స్త్రీ కూడా మరో స్త్రీతో పంచుకోవడానికి ఇష్ట పడదు. తన సంసారంలో సవతిని ఏ స్త్రీ భరిం చదు. అందుకే బహు భార్యాత్వాన్ని నిషేధిస్తూ చేసిన చట్టం మన సమాజపు భావాల్ని ప్రతిబిం బిస్తోం దనడంలో సందేహంలేదు. కట్టుకున్న భార్యని సరిగ్గా చూడక వేరే స్త్రీని వివాహ మాడే పురుషుడు చట్టప్రకారం దోషి.

స్త్రీ పురుషు లెవరైనా సరే తమ కిష్ట మున్నప్పుడు ఇష్టమొచ్చినవారిని తమ అభీష్టాను సారం వివాహం చేసుకుంటూంటే అది మృగ ప్రాయ మనటంలో సందేహంలేదు. స్వేచ్ఛగా తమ తృష్ణ కోసరం ఎంతమంది స్త్రీలనైనా వివాహం చేసుకోవచ్చంటే ఇంక స్త్రీలకి ఎంత అన్యా యాలు జరుగుతాయో వూహించుకోలేం. నాగ రికత అభివృద్ధికి చిహ్నమే ఏకపత్నీవ్రతం. సీతా రాములు ఆరాధ్య దైవాలయిన మనకి బహు భార్యాత్వం అంటే జుగుప్స ఉండటంలో ఆశ్చర్యం లేదు. మనిషి మృగంగా మారకుండా ఉండటానికి సమాజం కొన్ని హద్దులు ఏర్పరచి తీరాలి. అందుకే బహు భార్యాత్వ నిషేధ చట్టం మన అభిప్రాయాల ప్రతిబింబమే. దీని ఫలితం పూర్తిగా కన్పడుతూ ఉందా అన్నది చర్చనీయాంశం.

ఆడపిల్లలని ఎదగనిస్తే పాడయిపోతారన్న దురభిప్రాయం ఇప్పు డాట్టే లేదు. బాల్య వివా హాలు పోయి ఇప్పుడు అందరూ పిల్లలు ఎదిగాకే వివాహాలు చేస్తున్నారు. యువతులకి వివాహం జరిగేంతవరకూ ఏదైనా వ్యాపకం ఉండితీరాలి. వూరికే కూర్చుంటే నిరర్థకపు టాలోచనలు ఎక్కు వవుతాయి యువతీయువకులు తమ యవ్వన ప్రాయంలో అనేక కలలు కంటారు. చలనచిత్రాల వల్ల నయితేనేమి, నవలల వలన అయితేనేమి వారు అనేక మానసిక ప్రభావాలకి లోనవుతారు. కానీ అందరూ దీనివల్ల పొగిపోరు. అన్నిచోట్లా ఇవి దుష్ఫలితాల నివ్వవు.

కన్నెమనసు విచిత్రమైనది. కాస్తంత తెరపి దొరికితే చాలు, అనేక ఆలోచనలు ముసురుతాయి. స్త్రీ అందరికీ కూడా సాధారణంగా వివాహం చేసు కుని ఇంటిపట్టున హాయిగా ఉండాలనే ఉంటుంది. కొందరు మాత్రమే వివాహం వద్దనుకుంటారు. తమకు కాబోయే భర్తను గూర్చి కలలు కనని కన్నె ఉండరు. కానీ, అనేక వూహాలతో, తడబాటుతో వివాహబంధంలో కూర్చుని మంగళసూత్రం కట్టించుకుని కన్నెచెర విడిపించుకున్న ఆ యువతికి వివాహబంధంలో చిక్కుకుని, వూహాలోకాన్నుంచి వాస్తవానికి రావడానికి కాస్త వ్యవధి కావాలి. వూహలనుంచి మేల్కొని వాస్తవికాన్ని అర్థం చేసుకుని సంసారాన్ని చక్కదిద్దుకునేవారు చాలా మంది. కానీ, తన వూహలు తలక్రిందు లయ్యా యని, తన కలలు కల్ల లయ్యాయని తెలిసీ జీవిత సమరంలో సమానంగా నిలబడక ఓడిపోయే వారూ ఉన్నారు. అలస్యంగా వివాహ మయినంత మాత్రాన అందరూ చెడిపోతున్నారనటం సమం జసం కాదు.

ఇక కో-ఎడ్యుకేషనల్ విద్యాలయాల్లో చదివిన స్త్రీలమీద జరిగే వ్యాఖ్యానాలు వింటూంటే 'భగవంతుడా! చస్తే ఇలాంటి వాటిల్లో చదవ కూడదు. హాయిగా స్త్రీలకని ప్రత్యేకించిన వాటి

స్త్రీ

ల్లోనే చదవాలి!' అనిపిస్తుంది. కానీ చదువయ్యాక ఉద్యోగానికేనా పురుషులుండేచోట చెయ్యాలికదా! ఎప్పటికీ తప్పేదికాదు. నల్గురితో మాట్లాడితే ఇంక ఎన్ని పేర్లోను చెప్పనేరం. కాలేజీల్లో మీటింగులకి ఉండకపోతే కోప్పడతారు. ఆలస్యం అయి భయపడితే ఎవరేనా సాయం వస్తే ఇంక ఆ సాయం వచ్చిన వారికీ ఈ అమ్మాయికీ ఏదో ఉందని వెంటనే పుకార్లు. జ్ఞానం, మానం, పరువు ఉన్న ఏ స్త్రీ కూడా చూస్తూ చూస్తూ తెలిసుండీ శీలాన్ని కోల్పోదు.

నల్గురితో మాట్లాడుతూ చనువుగా ఉంటే ఇంక చెప్పనేరం అతి జాగ్రత్తగా మసలితేనే లేడీ



స్టూడెంట్సుని బతకనివ్వరు కదా! ఇంక కాస్త అజాగ్రత్తగా ఉంటే అడగాలి! ఇవి తల్చుకుంటే మా స్నేహితురాలు జ్ఞాపకం వస్తుంది.

ఆపిల్ల గొప్పింటపిల్ల. అందమైనదీనూ. మాతో చదివేది కానీ పెక్షను వేరు. లేడీస్ సెక్రటరీగా ఎలక్టయింది. అప్పటినుంచీ యూనియన్ ప్రెసి డెంటుతోటే అది మాట్లాడాల్సి వచ్చేది. చిన్నప్ప ట్నుంచీ కాస్త ధైర్యవంతురాలు. నల్గురితో మాట్లాడ్డానికి భయపడేది కాదు. మా కేది కావా లన్నా అదే చేసిపెట్టేది. ఇంక దాన్ని గూర్చిన విమ ర్శలు వింటుంటే 'హే భగవాన్! ఎందుకీ ఆడ జన్మ?' అనిపించేది. ఆఖరికి దాన్ని చూడ్డానికి వచ్చిన పెళ్ళికొడుకు స్నేహితుడి తమ్ముడు మా కాలేజీలో ఉండేవాడు. ఆ అబ్బాయి చిలవలు పలు వలతో చెప్పినది విని ఆ మహాశయుడు 'అందుకే ఆలస్యంగా పెళ్ళిళ్ళవుతే ఆడపిల్లలు చెడిపోతారు' అని విమర్శచేసి వెళ్ళిపోయాడు. ఇక రంగువల్లుల ఎక్కిన ఆడపిల్లల గూర్చిన చీటికి మాటికి విమర్శలు కోకొల్లలు.

ఒక్కమనిషి పవిత్రంగా ఉండటం, లేకపోవడం ఆయా వ్యక్తిపై ఆధారపడి ఉంటుంది. కాలు జారడానికి అనేక అవకాశాలుండీ పవిత్రతని కాపాడు కుంటూ నిలబడేవా రున్నారు. పురుషుడు ఎలా గయితే తన భార్య పవిత్రంగా ఉండాలని కోరు కుంటాడో స్త్రీ కూడా అలాగే కోరుకుంటుంది. లాగా పోగా ఆలస్యంగా వివాహాలు జరిగినందువలన యువతీ యువకులు తమ వివాహబంధం కాపాడు కోవాలంటే తమలో ఏ ఒక్కరు వివాహాత్పూర్వం పొరబాటు చేసినా దాన్ని మన్నించగలగాలి. ముప్ఫయి ఏళ్ళు ఎదిగి వివాహం చేసుకున్న మగవాడు వివాహా త్పూర్వం ఎప్పుడేనా కాలుజారితే అది తెలిసిన భార్య సహృదయంతో మన్నించాలి అదే మగ వారికి వర్తిస్తుంది. నేను ఇలా రాసినంతమాత్రాన ఆలస్యంగా వివాహం చేసుకున్న ప్రతివారూ కాలు జారుతున్నారని కాదు. అందుకే ఈ విషయం అర్థంచేసుకున్న స్త్రీలు పవిత్రతకి ప్రాముఖ్యత ఇవ్వలేదనిపిస్తుంది. దాని అర్థం వారు మగవారు పవిత్రంగా ఉండక్కరలేదని కోరుతున్నారని కాదు. ఒకవేళ పొరబాట్లు జరిగినా "అందరూ శ్రీరామ చంద్రు లెలాగ అవుతారు?" అని సరిబెట్టుకో చూస్తారు. (ఆమధ్య పత్రికలో స్త్రీలు పవి త్రతకి స్థానం ఇవ్వలేదని వ్రాశారు.)

ఇక పాశ్చాత్య నాగరికత ప్రభావంవల్ల మన హిందువులు తమ జాతి ఉన్నతి తెల్పడం కోసర మని 'సీత' కి ఇంకా ప్రాముఖ్యత ఇస్తున్నారు ఘోషా రద్దు, నాగరిక అలంకరణ వేషం ఇ ఏమంత శోచనీయం కాదు. గర్హనీయమైనవి కావు. స్లీవ్‌లెస్ రవిక వేసుకున్నంత మాత్రాన ఒ స్త్రీ గుణం మంచిదికాదనడం చాలా శోచ నీయం. ఉంటున్న వూరునిబట్టీ, ఆయా వ్యక్తుల

బిరుదులని బట్టే ఉంటుంది వారి వేషభాషలు. అంతేకాని వేషం గుణానికి దర్పణం అనటం చాలా అన్యాయం. ఈనాడు స్లీవ్‌లెస్ వేషను కనుక అది వేసుకున్నవారే లేదు పమిటె పూర్తిగా కప్పుకోవడం వేషనయితే అది చేస్తారు. దినదినం వేషన్లు మారుతున్నాయి. భర్త ఉద్యోగం వలన ఇంటికి ఎవరినేనా పిలుస్తే వారిని చక్కగా ఆదరించాల్సిన బాధ్యత గృహిణిది. ఆ వచ్చిన మగవారితో కులాసాగా కబుర్లు చెప్పినంత మాత్రాన ఆవిడ శీలం చెడిపోయిన దనటం అన్యాయం.

విద్యాలయాల్లో ఆఫీసుల్లో పనిచేసి నల్గురిలో మసలగల్గిన ఆడవారు తలుపుచాటునుంచి జవాబు చెప్పినా హాస్యాస్పదంగానే ఉంటుంది. ఒక్కో స్త్రీకి వేషను ఏదయినా, దాన్ని అనుకరించాలని ఉంటుంది. వెంటనే స్వతహాగా భయపడే స్వభావం లేకపోతేను ఇంట్లో ఆంక్ష పెట్టేవారు లేక పోతేనూ ఆలోచనని క్రియాపూర్వకంగా చేస్తుంది. అదే విమర్శలకి భయపడేవా రయితే చెయ్యనేరరు.

"మాశావా ! ఆవిడా ఆవిడ వేషం ? ఆ ఉల్లిపొరలాంటి చీర ఆ చేతుల్లేని రవికా అసలు ఆవిడే ఆదోరకం సుమా !" అన్న విమర్శలు గర్హనీయమైనవే గాని అలంకరణ ఏమీ గర్హనీయం కాదు. ఎవరి అభిరుచి వారిది నామట్టుకి నాకు ఈ విమర్శలు నచ్చవు. వేషం వ్యక్తిగతమైనది దాన్ని గూర్చి విమర్శించడానికి ఇతరులకి హక్కు లేదు ★

వనితావాణి

వంటలు

5—3—65 పత్రికలో భామాదేవిగారు 'అటుకుల పులిహోర' చేసే విధం వ్రాశారు చాల బాగుంది. కాని చిన్న సవరణ. ఈ రోజులలో 'నిమ్మ ఉప్పు' అనేది బజారులో దొరకుతోంది. అది నీటిలో (కొంచెం నీటిలో) కలిపి పులిహోరలో కలుపుతే చాలు. ఈ నవ నాగరికత ప్రబలిన రోజులలో చింతపండు పులిహోర ఏం ఖర్మ.

భామాదేవిగారు పోపు (పెసరపప్పు) లేకుండా పులిహోర చేశారే ! తులం నిమ్మ ఉప్పుకు 5 సోలల అటుకులవరకూ చేసుకోవచ్చు. తరువాత ఈ పులిహోరలో నూపిండి (నువ్వుల పప్పుది) జీడిపప్పు, కొబ్బరి (ఎండుకొబ్బరికోరు) కూడా వేసి చేసుకొంటే ఇంకా రుచిగా ఉంటుంది. పోపులో కరివేపాకు కూడా వేసుకొంటారు.

అటుకులు వేడినీటితో తడిపి పెట్టి స్టీలు పళ్లెంలో దిమ్మరపోసి దానిపై నిమ్మఉప్పునీరు, పోపు, పసుపు, బాగా కలిసేలా కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటుంది.

భామాదేవిగారు చెప్పిన అరసోల అటుకులకూ ఒక రెండు చిటికెడుల నిమ్మ ఉప్పు చాలు.

విధంగా ఉంటుంది అటుకుల పులిహోర పవిత్ర అంతేకాని భామాదేవిగారు వ్రాసినట్లు, సౌభాగ్యం, కరివేపాకు లేకుండా, పులిహోర అని వ్యవహరింపబడదు.

కె. రామచంద్రం. (ముంగండ)

మానసంరక్షణకోసం

మీరు ప్రారంభించిన వనితాలోకం కొత్త సీరియల్ "మాన సంరక్షణకోసం" చాలా ఆసక్తిదాయకంగా ఉంది. రాబోయే వ్యాసాలు కూడా ఇదేవిధంగా ఉంటాయని ఆశించవచ్చా?

రాగిణి, శాంత (వరంగల్లు)

టర్కీ-వ్యాసం

19—3—65 తేది ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురించిన "టర్కీదేశంమువ్వట్లు" బాగుగానే యున్నదికాని, వనితాలోకములో ప్రచురించుట అంత సమంజసముగా లేనట్లు నాకు అనిపిస్తున్నది.

జి. ఎలిజబెత్. (కావలి)

* * *

టర్కీ దేశాన్ని గురించి తెలియజేసిన వాణ లక్ష్మిగారికి ధన్యవాదాలు. కాని ఇందులో టర్కీలో స్త్రీలను గురించి ఏమీ తెలియజెయ్యలేదు.

కె. సుధారాణి. (విజయవాడ)

చలవ లేక వాషింగ్

చలవ లేక వాషింగ్ వ్యాసం చాలా బాగుంది. స్త్రీలకు ఉపయోగకరమైన ఇటువంటి వ్యాసాలు వీలైనంత ఎక్కువగా ప్రచురిస్తారని ఆశిస్తాము.

డి బాలా త్రిపురసుందరి. (మద్రాసు) ★



"ఇది అక్షరాలా మీ ఫొటోయె! ... పొరపాటున మీవాడు మావాడు కాళ్ల కుర్చీలో కూర్చున్నారనవ్వాడు."

మానసంరక్షణకోసం-2

పవిత్రతకు పరిహారం

నార్మన్ రొఖామ్

"ఐరిష్ వాళ్ళు చెప్పిందాన్నిబట్టి— దాదాపు ప్రతి ఇంట్లో ఒక్కొక్క కుటుంబాన్ని పెట్టాడుట" అన్నాడు బెర్నార్డ్‌షా.

ఆ 'అతను' — సర్ విలియం విల్‌డే దుబారా మనిషి, దుర్నీతిపరుడైన అతను ఓస్కార్ విల్‌డేకి తండ్రి. సర్ విల్‌డే నడవడిక సరైందని చెప్పటానికి ఎలాంటి అవకాశంలేదు. అతడు ఐర్లెండ్‌లో ఎన్నదగిన నేత్ర వైద్య నిపుణుడు. డబ్లిన్ వైద్యులలో పేరెన్నికగన్న శస్త్రవైద్యుడు. విక్టోరియా రాణీగారి ఆస్థాన నేత్రవైద్యుడు అయితే అతడు ధూర్తుడు, నిర్లక్ష్యం గల వ్యక్తి! లావుగా పొట్టిగాఉండే అతని ముఖం కోతి ముఖంలా ఉన్నా ఆడవాళ్ళు అతనంటే ఎక్కువ ఇష్టం చూపించే వారట! డబ్లిన్‌లో ఎవరినోటవిన్నా అతని ప్రేమ కథల్ని గురించిన మాటలే!

"వాడికి పోయేకాలం దగ్గరికొచ్చింది" అను కునేవాళ్ళు డబ్లిన్ ప్రజలు వాళ్ళల్లో వాళ్ళు.

డబ్లిన్ ప్రొఫెసర్ కుమార్తె మిస్ మేరీ ట్రావర్స్,సర్ విల్‌డే భార్యపై నష్టపరిహారానికి దావా వేసినప్పుడు 'చూశావా నే చెప్పింది నిప్పు లాంటి నిజం' అన్నాడొక డబ్లిన్ పౌరుడు

తను జబ్బుగా ఉన్నప్పుడు సర్ విలియం, పేషంట్‌గా ఉన్న తనతో ప్రేమాయణం నడిపాడనే కరపత్రాలు మిస్ ట్రావర్స్ పంచిపెట్టిందని సర్ విల్ డే భార్య డా ట్రావర్స్‌కి ఉత్తరం వ్రాసింది డబ్బుకోసం మిస్. ట్రావర్స్ ఇలా చేస్తున్నదని విల్‌డే భార్య వాదన

'అభూత కల్పనలతో నష్టపరిహారార్థం కోర్టు కెక్కిన మిస్ ట్రావర్స్‌కు ఫార్తింగ్ కూడా దక్కదా టంటుం'ది సర్ విల్‌డే భార్య.

డా ట్రావర్స్, విల్‌డే భార్య రాసిన ఉత్తరాన్ని నిర్లక్ష్యంగా డ్రాయర్ సొరుగులో పారేశాడు. మేరీ ట్రావర్స్ దాన్ని జాగ్రత్తచేసి సలహాదారు నికి చూపించింది. దాన్నాధారంగా 2000 పౌన్లు నష్టపరిహారం వసూలు చెయ్యవచ్చని సలహాదారు అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.

అయితే సర్ విల్‌డే భార్య ఆ ఉత్తరాన్ని దుష్ప్రచారానికి ట్రావర్స్‌కి రాయలేదు దాన్ని చూసైనా తన కుమార్తెను అదుపులో ఉంచుకుంటాడనే ఉద్దేశ్యంతోనే వ్రాసింది

దీనికి కారణం—ఒకసారి సర్ విలియం విల్ డే వై. యం. సి. ఏ. లో ఉపన్యాసం ఇస్తూండగా మిస్ ట్రావర్స్ అక్కడికెళ్ళి 'తనవద్ద వైద్యం చేయించుకుంటున్న ఒక యువతిపై సర్ విల్‌డే మరాగతం' అని ఉన్న కరపత్రాలను పంచిపెట్టిందట.

ఈ కేసులో పని చేయటానికి మిస్ ట్రావర్స్ తరఫున సార్జెంట్ ఆర్మ్‌స్ట్రాంగ్ సర్ విల్‌డే భార్య తరఫున సార్జెంట్ సులీవాన్ నియమింపబడ్డారు.

సార్జెంట్ ఆర్మ్‌స్ట్రాంగ్ వాదించేదాన్ని బట్టి చూస్తే సర్ విల్‌డే మాన మర్యాదలు మంట కలుస్తున్నాయి. తన దగ్గర వైద్యం చేయించుకుంటున్న మిస్ ట్రావర్స్‌ని మొదట్నుంచి 'ప్రియమైన మేరీ' అంటూ సర్ విల్‌డే సంబోధించేవాడుట! అంతే గాకుండా ఆమెకి గుడ్డలు కొనుక్కోడానికి, ఇతర ఖర్చులకీ డబ్బుకూడా అప్పుగా ఇస్తూండేవాడని, అదేగాకుండా ఎక్కడవస్తే అక్కడ ఆమెతో బాటు కన్పిస్తూండేవాడని. దానికాధారా అబ్బా యని ఆర్మ్‌స్ట్రాంగ్ వాదన.

"ఈ చిన్న చిన్న సహాయాలు, సాన్నిహిత్యం దాచుకున్న దురుద్దేశానికి విలియం విల్‌డేకి బాగా తోడ్పడ్డాయి" ఆర్మ్‌స్ట్రాంగ్ బల్లగుద్ది చెప్పాడు.

అదేసమయంలో కోర్టులో జరిగే వాదనలు విన టాని కొచ్చిన ఒక బాలిక తెలివి తప్పి పడిపోయి బయ టికి తీసికెళ్ళబడింది.

"అప్పుడు..." మళ్లీ తన వాదనని మొదలు పెట్టాడు ఆర్మ్‌స్ట్రాంగ్. "..విలియం విల్‌డే తన అసభ్య ప్రవర్తనను గురించి 'ఎవరితోనూ చెప్పవద్దని, మనిద్దరిలోనే ఆ విషయం ఉండే టట్లు చూడమని' మిస్ ట్రావర్స్‌ని బతిమాలు కున్నాడు"

తనపై దుర్నీతిచర్య జరగగానే క్రోధంతో మిస్ ట్రావర్స్ విల్‌డే భార్య దగ్గరకు వెళ్లింది కానీ ఆమె చేత కూడా చివాట్లు తిన్నది. తర్వాత విషం తిని ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించింది.

"ఆ కరపత్రం" తప్పు. అయితే అది పగ తీర్చుకోవాలనే ఆవేశంతో చేసిన పని ఆ అమ్మాయి పరాభవంతో కుమిలిపోతూ చేసిన చర్య అది" అని ఆర్మ్‌స్ట్రాంగ్ కోర్టువారికి చెప్పాడు.

విల్‌డే భార్య తరఫున వకాల్తా తీసుకున్న సార్జెంట్ సులీవాన్ తన క్రాస్ ఎగ్జామినేషన్ మొదలు పెట్టగానే మిస్ ట్రావర్స్‌పై అంతవరకూ ఏర్పడ్డ సానుభూతి మంచులాగా కరిగిపోసాగింది. అది జరిగింతర్వాత రెండవ పర్యాయం కూడా మిస్ ట్రావర్స్, విలియం విల్‌డేని సంప్రదించటం జరిగిందనే సంగతి బయట పెట్టించాడు సులీవాన్.

మొదటిసారి అతను మీపై దురాచారం జరిపి నప్పుడు మీరు తెలివితప్పి పడిపోయారు. మళ్లీ రెండోసారి అటువంటి దేమయినా జరిగిందా?" సార్జెంట్ సులీవాన్ ప్రశ్నించాడు.

"లేదు"

"పోనీ, మీరు తెలివి తప్పి ఉండగా జరిగిందా"

"నాకు తెలీదు."

"అదేనా మీరిచ్చే సమాధానం ? విలియం విల్‌డే మిమ్మ్మ వశపర్చుకోడానికి ప్రయత్నాలేమీ చెయ్యలేదా ?"

"అతని బలవంతం, మొరటుతనం అలా జరగ టానికి దారితీసినయి." ఆమె నిదానంగా సమాధానం చెప్పింది.

"అలా తరచుగా జరుగుతుండేదా ?"

"రెండు, మూడుసార్లు జరిగింది."

"అతని ప్రవర్తన అవిధంగా ఉన్నప్పటికీ మీరు అతనివద్దకి పదేపదే వెళ్తుండేవారు కదూ !"

"అవును."

"మీరు అతనివద్ద డబ్బు తీసుకుంటుండేవారా ?"

"తీసుకునేదాన్ని"

"అతనికోసం బాల్‌డాన్స్‌కు టిక్కెట్లు సిరే కొన్నారు కదూ ?"

"అవును"

"మీరు బాల్‌డాన్సు కనువైన డ్రస్ కూడా కొన్నా రనుకుంటాను ?"

"కొన్నాను."

"అది కొనటాని కెవరి డబ్బు వాడారు ?"

"అతని డబ్బే."

సార్జెంట్ సులీవాన్ విజయగర్వంతో నవ్వాడు

"అయినా అతను మీపట్ల అవినీతికరంగా ప్రవర్తిస్తూనే ఉన్నాడు కదూ ?"

"అవును" ఆమె గొణిగినట్లు సమాధానం చెప్పింది.

సార్జెంట్ ఆర్మ్‌స్ట్రాంగ్ మిస్ ట్రావర్స్‌ని 'పవిత్రమైన యువతి' గా చిత్రించాడు. కానీ సులీవాన్ అభిప్రాయం ఆమె 'అబద్ధాలు చెప్పే దుర్వర్తనగల యువతి'

సర్ విలియం విల్‌డే తనపట్ల అసభ్యకరంగా ప్రవర్తించినప్పుడు తనను రక్షించమని ప్రక్కనున్న గదిలోని పనివాళ్లను కేక వెయ్యలేదు సరికదా ఆ విషయాన్ని తన తండ్రితో కూడా చెప్పలేదు. ముందు ముందు మేరీ ట్రావర్స్ జీవితం నాశనం కాకుండా ఉండేందుకే విలియం విల్‌డే భార్య డాక్టర్ ట్రావర్స్‌కి అలా ఉత్తరం వ్రాసిందని వాదించాడు సులీవాన్.

ఇదంతా విన్న న్యాయాధికారి మేరీ ట్రావర్స్ వైపు జాలిగా చూశాడు. ఆమె సర్ విలియం వది లేసిన భార్యల్లో ఒకతని తెల్సుకున్నాడు. మిస్ ట్రావర్స్ 'కరపత్రం' మాత్రం తప్పే. అయితే శ్రీమతి విలియం విల్‌డే డా ట్రావర్స్‌కి వ్రాసినలేఖ మాత్రం నష్టపరిహారాన్ని కోరే చర్యే ' అని అభిప్రాయపడ్డాడు జడ్జి.

సర్ విలియం విల్‌డే భార్య వ్రాసిన లేఖలో ఉన్న విషయాలు వాస్తవాలు కావని జ్యూరీ తెల్సుకుంది.

జడ్జి "వాది కనుకూలంగానే తీర్పు" చెప్పాడు.

మిస్ మేరీట్రావర్స్ తన 'పవిత్రత'పై కోరిన నష్టపరిహారం విలువలో 1/1,920,000 వ వంతు (పౌనుకు ఒక ఫార్తింగ్ మాత్రం) ఇవ్వాలని తీర్పు చెప్పాడు న్యాయాధికారి

పాఠ్యానికి కూడా దాని సర్ విలియం విల్‌డే మాత్రం చట్టవిరుద్ధమైన అతని చర్యలకు పెద్ద మొత్తాన్నే కోర్టువారికి ఇచ్చుకోవాల్సి వచ్చింది.

(పరిహారం మరోసారి)



విజ్ఞుడు

రాంబాబు

'అతను' అంటే మా దూరపు బంధువుల్లో అబ్బాయి. వాళ్ళు చాలా కాలం నుంచి బొంబాయి ప్రాంతాల్లోనే స్థిరపడిపోవటం మూలాన్ని, అతనిగురించి ఎప్పుడూ వినటమే కాని, చూడటం పడలేదు. అతనిని మొట్టమొదటిసారిగా వాళ్ళ అక్క పెండ్లిలో కలుసుకున్నాను.

మేడమీదికి వెళ్లేసరికి గదిలోంచి ఎవరో మాట్లాడుతున్న ధ్వని వినిపిస్తోంది. మగ గొంతుక. గది గుమ్మం ఇవతల నిలబడ్డాను. అతను ఏదో చెప్పుకుపోతున్నాడు. "...... నాకు చరిత్ర, పాలిటిక్స్ అంటే వళ్లు మంట. ఎవరికున్నది వాళ్లకి చాలదు. ఇతరులదాని కోసం ప్రాకులాట. దానితో యుద్ధాలు ! అసలు దేనికో దానికి ఒకళ్లతో ఒకళ్లు కొట్టుకోకపోతే తప్ప ప్రజలకి తోచదని నా అభిప్రాయం. టేక్ ఫర్ ఇన్‌స్టెన్స్— మొగుడు, పెండ్లాం ఉన్నారనుకోండి. వాళ్లు ఒక్క వారం రోజులు పొత్తుగా ఉంటారా, ఏ దెబ్బలాటా లేకుండా ? ఉండరు ఉండలేరు. వాళ్లకి దెబ్బలాడుకోనిదే తోచదు. ఎటొచ్చి దీనినే మోడరన్ కవులు 'ప్రణయ కలహం' అన్నారు. అన్నా, తమ్ముడూ అయితే కుటుంబ కలహం. రాజా, రాజా మహా యుద్ధం ! సరే. రాజ్యం దొరికిందయ్యా! ఊరుకుంటారా ? లేదు. అప్పుడు శాంతి కోసం కొట్లాట !"

లోపలి కెళ్లాను. అతను మధ్యలో కూర్చుని ఉన్నాడు. చుట్టూ ఒక పదిమంది ఉన్నారు. నన్ను చూడగానే అతను ఆగాడు. అక్క పరిచయం చేసింది—'చక్రవర్తి.'

"నేను చక్రవర్తినండి ! అంటే ఏ దేశానికి నేను చక్రవర్తిని కాను సుమండీ ! నా స్వంత సామ్రాజ్యానికి నేను చక్రవర్తిని. మీ పేరు తెలుసుకోవచ్చునా అన్నా ?" అని అడిగాడు.

"నా పేరు రాంబాబు. నేను వరసకి మాకు తమ్ముడ్ని ....."

"ఓ ! రాంబాబుగారా ! దయచేయండి, దయ చేయండి! అహో ఠీవీ, అహో ఠీవీ! కూర్చోండి మిమ్మల్ని గురించి ఎప్పుడూ వినడమే కాని, చూడటం పడలేదు. మా బావగారు చెబుతోండే వారు అప్పుడప్పుడు."

నా జేబులో ఉన్న డిటెక్టివ్ పుస్తకంమీద అతని దృష్టి పడింది "నాకి డిటెక్టివ్ పుస్తకాలంటే వళ్లు మంటండీ అసలు ఇప్పటి కథలంటే కూడా పరమ చికాకు. ఏదో ఇంగ్లీషు కథ తీసుకుని మక్కికి మక్కి కాపీ కొట్టేస్తారు మనవాళ్ళు. నాకా పాతవాళ్లే నచ్చారు. విశ్వనాథ సత్యనారాయణ, గురజాడ — వీళ్లండి అసలు రచయితలంటేను ! నా బుక్ రాక్ చూడండి. ఫుల్ ఆఫ్ దోజ్ గుడ్ వోల్డ్ బుక్స్ !" అన్నాడు.

"ఇప్పటి కథలు లైట్‌గా హ్యూమరస్‌గా ..."

నా వాక్యం పూర్తవకుండానే అతనందుకున్నాడు.

"నా మొహం హ్యూమరండీ! ఇప్పటి వాళ్లకి హ్యూమర్ అంటే ఏమిటో తెలుసా అని ! జోక్ వేస్తే నవ్వడం చాతకాదు ఇప్పటి వాళ్లకి. గురజాడ, భమిడిపాటి— వాళ్లదండీ హ్యూమరస్ స్టైల్ అంటేనూ ! వాళ్లదాంట్లో ..."

"వాళ్లతో సమానంగా మోడరన్ వాళ్లలో వోడ్ హవుస్ ...." అనబోయాను.

"అతను ఇంగ్లీషువాడండి ! తెలుగువాడు కాడు. ఇంగ్లీషు రచనల్లో నాకు పాతవాటి కంటే కొత్తవే ఎక్కువ నచ్చుతాయి. డబల్‌యూ డబల్‌యూ జాకబ్స్ చూడండి ! చాలా మంచి హ్యూమరిస్ట్. చార్లెస్ డికెన్స్ ఒకడు. పాతవాడయినా పిక్‌విక్ పేపర్స్‌లో అతను ...." ఇంకా ఏదో చెప్పుకుపోతున్నాడు.

నువంతకేసి చూశాను. "చూశావా అతని పెళ్ళివాగుడు" అన్నట్లు. కాని ఆమె ఇటువైపు చూడటంలేదు. అతని వాగుడుని శ్రద్ధగా వింటోంది. అతనికి తెలియని విషయం ఒకటి మొదలుపెట్టి అతని ధోరణి అపుదామనిపించింది. ఇతని వాలకం చూస్తే సీరియస్ నోవల్స్ ఏవీ చదివినట్లు కనుపించటంలేదు. ఒక రచయిత పేరు చెప్పి చూద్దాం. 'సి ....' అతను వినిపించుకునే పరిస్థితిలో లేడు. అసలు ఊపిరి తీసుకుంటున్నాడా అనే అనుమానం వచ్చింది నాకు. ఏదో మంది పోయింటు వేశాననుకున్నట్లున్నాడు— ఆగి అందరికేసి చూశాడు. ఇదే సమయమని గొంతు సర్దుకుని "సామర్‌సెట్ .." అనబోయాను. కాని, అతను అందేసుకున్నాడు.

"మామ్స్ రచనలండీ అసలయిన రచనలంటే. ఏదయినా వర్ణించాలంటే అతనే వర్ణించాలి ముఖ్యంగా మనుష్యుల్ని, ఆర్డినరీ పీపుల్, ఎవ్విళ్ళీ తెలుగువాళ్లు తమ కథలలో హీరో హీరోయిన్స్‌ని అసాధారణమైన వ్యక్తుల క్రింద, అతి సౌందర్యవంతులుగా, అన్నివిధాలా 'దీ బెస్ట్' అని అభిప్రాయం వచ్చేటట్లు రాస్తారు. ఇది నాకు ఇష్టం ఉండదు. అతి మంచివాళ్లన్నా, అతి ధైర్యవంతులన్నా, అతి తెలివైనవాళ్లన్నా నాకు కిట్టదు. 'దీనికి కారణం ఇవేమీ నీలో లేకపోవడమే' అని మీరంటే నేనేమీ అభ్యంతరం పెట్టను కాని, ఓనెస్ట్‌లీ స్పీకింగ్, మరీ అందమైన అమ్మాయిలంటే నాకు భయం. 'ప్రపంచంలో మరీ అందమైనవి ఎందుకూ పనికి రానివి—ఉదాహరణకి నెమలి, మొదలయినవి' అన్నాడు రస్కిన్. నెమలిలాగ అంత అందమయిన అమ్మాయికి కంఠం కూడా నెమలి లాగే ఉంటుందని నా అభిప్రాయం. అందుకే భయం. మోరోవర్ అన్నివిధాలా మంచివాళ్లసలు ఈ ప్రపంచకంలోనే ఉండరని అనుకునే వాళ్లల్లో నే నొకడిని. ఇదంతా ఇప్పుడెందుకు కాని, ఇంతకీ చెప్పొచ్చేది

అంటే మామూలు వాళ్ళు ఈ వర్ణనంతా ఒక పేజీలో రాసిపారేస్తారు. అది అంత ఇంప్రెసివ్‌గా ఉండదు. మాకు కథలలో కూడా నాయిక చాలా అందమైనదే. కాని అతను ఆ అందాన్ని గురించి ఒకే పేజీలో గుచ్చెత్తి రాసెయ్యకుండా, తమాషాగా, ఒక పుటలో జుట్టుని, మరొక పుటలో కళ్ళని—అలాగ ఆ అమ్మాయిని గురించి ఒక్కొక్క పుటలో కొద్ది కొద్దిగా చొప్పున వర్ణించి, చివరికి ఆ అమ్మాయి చాలా అందమైనది అన్న 'భ్రమ'ని కలుగజేస్తాడు. అదీ అతనిలో ఉన్న బ్యూటీ ! ఇంకా అతనిలో ఉన్న విశేష మేమిటంటే "

ఇతను అన్ని రకాల పుస్తకాలనీ క్షుణ్ణంగా చదివేసినట్లున్నాడు. ఏదయినా ఇంకొక విషయం గురించి మాట్లాడాలి. ఆలోచనలో పడ్డాను. అతను తెగ మాట్లాడేస్తున్నాడు. నా ఆలోచన కూడా సాగటంలేదు. గొప్ప చిక్కే వచ్చింది ! ఎలా ఎలా ?

ఇంతలో అత్తయ్య వచ్చి 'భోజనానికి లేవండర్రా" అంది. అందరూ లేచారు నేనూ లేచాను. అక్కడ తీరిగ్గా ఆలోచించవచ్చు.

"నాకు మన భోజనమంటేనే ఇష్టమండీ ! నార్తిండియన్ పీపుల్‌కి అసలు భోజన మంటేనే ఏమిటో తెలియదు. ఎప్పుడూ పప్పూ అన్నమే తింటూ ఉంటారు. వెరైటీ ఉండదు. మనకి చూడండీ ! సాంబారూ, చారూ, పచ్చళ్ళూ—లక్షా తొంభయి . " వాగుకుంటూ వస్తున్నాడు వెనకాల—బృందంతో సహా !

భోజనాల కోసం టేబిల్స్ ఎరేంజ్ చేశారు పోయి చివర టేబుల్ దగ్గర కూర్చున్నాను అతను తన బృందంతో సహా నా దగ్గరికి వచ్చాడు "మీరు మా అతిథులు. చీఫ్ గెస్ట్స్. నేను హోస్ట్‌ని. కాబట్టీ నేను మీ దగ్గరే కూర్చోవాలి." కూర్చున్నాడు బృందం అంతా కూడా అక్కడే చేరింది.

"పెళ్లిళ్లంటే కూడా మనవేనండీ. ఆ బెంగాలీ వాళ్ల పెళ్ళిళ్ళు చూడండి—ఒక్కరోజు. అసలు పెళ్లి ఎటెండ్ అయినట్లే ఉండదు ...." చెప్పుకుపోతున్నాడు.

లాభంలేదు. ఇతను ఎవ్వరినీ మాట్లాడనివ్వడు. సరికదా, చివరికి ఆలోచించ నిచ్చేటట్లు కూడా లేదు. ఇంతమంది ఉన్నారు ఒక్కళ్ళూ మాట్లాడడానికి ప్రయత్నించరేం ? అందరూ ఏకమైతే, అతని నోరు కట్టెయ్యవచ్చు. కానీ అంత కలయిక తెలుగువాళ్ల కేదీ ?

పైగా అందరూ అతని మాటలు విని ఆనందిస్తున్నట్లే తోస్తోంది ముఖ్యంగా వసంత. నిజం చెప్పొద్దూ ! నాకు కొద్దిగా ఈర్ష్య కలిగింది అందరూ అతని పట్ల ఆశక్తి చూపిస్తున్నందుకు కాదు వసంత ఆసక్తి చూపిస్తున్నందుకు. ఏమైనా సరే అతని నోరు కట్టెయ్యాలి

ఉన్నట్టుండి ఒక మంచి ఆలోచన తట్టింది సినిమాల గురించి మాట్లాడితే ? తెలుగువి, ఇంగ్లీషువి కావు అవి అతను తప్పకుండా చూసే ఉంటాడు బెంగాలీ వాటి గురించి ఖరగ్‌పూర్‌లో ఇంజినీరింగు చదవటం మూలాన్ని నేను బెంగాలీ నేర్చుకోవటం సంభవించింది అందువలన ఆ సినిమాలు చాలా నే చూశాను. బెంగాలీ నేర్చుకోవడం ఎంత మంచిదయింది ? అతను మాట్లాడటం అవగానే సినిమాల గురించి మొదలుపెట్టేస్తే.

సావుగంట తరువాత మంచినీళ్ళు త్రాగడానికని ఆగాడు. "సినిమాలు మీరు చూస్తారా ?" అని అడిగాను. చూస్తున్నట్లు ఈల వూపి త్రాగుతున్న మంచినీళ్ల గ్లాసు ప్రక్కన పెట్టేసి "సినిమాలు చూడనివాడు మనుష్యుడనబడడు ఈ కాలంలో ......"

"తెలుగువి కావు ....."

"తెలుగువని ఎవడన్నాడండీ ! తెలుగు అసలు నేను చూడను చూస్తే బెంగాలీవి చూడాలి. మొన్న 'ఖుదితో పాషాన్' చూశాను ...." చచ్చాం! ఇతను బెంగాలీ సినిమాలు కూడా చూశాడు కాని పరవాలేదు. తెలుగువి చూడలేదంటున్నాడు. వాటిని గురించి మాట్లాడుతే సరి ! కాని ఏం లాభం ? సమయం దాటిపోయింది. అతను వినిపించుకునే స్థితిలో లేడు. బెంగాలీ సినిమాలని వర్ణించేస్తున్నాడు.

భోజనాలయాయి ఎందుకో ఆగాడు.

"తెలుగువి కూడా చాలా బాగుంటాయండీ మీరు చూడనంటున్నారు కాని ...." నా వాక్యాలు పూర్తయే ప్రాప్తం లేదు ఇవాళ అతను అందేసుకున్నాడు. "చూడలేదని ఎవడన్నాడండీ ? చూశాను. కాని బెంగాలీవి, ఇంగ్లీషువి చూసినన్ని చూడలేదు. అంతే. అసలు మనవాళ్లకి డైరెక్షన్ తెలియదండీ. పోనీ బెంగాలీవాళ్ళ నయినా చూసి నేర్చుకోరు. ఒక్క స్టోరీ వాల్యూ తప్ప ఇంకేమీ ఉండదు. ఆ స్టోరీ కూడా ఏ బెంగాలీ సినిమాలోంచో కాపీ చేసినదై ఉంటుంది. ఫలానా సినిమా చూశాను ఆ హీరో నలభయి ఏళ్లవాడు కాలేజీ స్టూడెంట్ లాగ బయలుదేరుతాడు ఏమన్నా నాచురల్‌గా ఉందా ? సరే ! ఇంక ఆ హీరోయిన్ ఉంటుంది—రెండువందల ఏభయి పౌన్లు ...."

చుట్టూ చూశాను వెంకట్రావు భుజంమీద మంచి కెమేరా వేళ్లాడుతోంది. అదీ ! ఫోటోగ్రఫీ గురించి మాట్లాడుతాను ఇరవయి నిమిషాల తరువాత అవకాశం లభించింది. "ఏం కెమేరాహోయ్ అది ?" అని అడిగాను వెంకట్రావుని చెబుదామని నోరు తెరిచాడు.

ఇంతలో అతను అందుకున్నాడు. "మినోల్టా ఏ ఫయిన్ అండి. దాని షేప్ చూస్తే తెలియటంలేదూ ? .."

ఈ శనిగ్రహం గాడికి ఫోటోగ్రఫీ కూడా తెలుసా ? ఇంకేం దారి ?

అతను మాత్రం వాగుకుపోతున్నాడు ". నా దగ్గర కూడా ఒక కెమేరా ఉంది. యాషికా ఫ్లెక్స్—యాషికోర్ లెన్స్—త్రీ పాయింట్ ఫైవ్ యాషినాన్ లెన్స్‌ది దొరుకుతుందేమో అని ట్రయ్ చేశాను కాని దొరకలేదు అసలు నన్నడుగితే జైస్ కెమేరాలండీ కెమేరాలంటే ! ఈ జపనీస్ కెమేరాలు మంచివే కాని ఆ జైస్ కెమేరాలలో ఉన్న పెర్‌ఫెక్షన్ ఇంక ఏ కెమేరాల్లోనూ ఉండదు ఫోటోగ్రఫీ నా హాబీలెండి ఎ జైస్ కెమేరా విత్ ఎ టెస్సార్ లెన్స్ ఎండ్ ఎ సింక్రో కాంపూర్ షట్టర్—అంటే మనం కళ్ళు మూసుకుని కొనొచ్చు అంత ఫ్లాలెస్‌గా ఉంటాయి అవి. కోంటేక్స్ చూడండి! ఇట్ ఈజ్ ది బెస్ట్ కెమేరా విత్ ఎ మెటల్ ఫోకల్ ప్లేన్ షట్టర్. లైకా కూడా దీందుకూ పనికి రాదు దాని ముందర. మా ప్రొఫెసర్ దగ్గరఒకటి ఉండేది. అసలు ఫోకల్‌ప్లేన్ షట్టర్ అంటేనే "

వసంతకేసి చూశాను. వాడు చెప్పేది శ్రద్ధగా వింటోంది. "వసంతా ! అలా పార్కులోకి వెళ్లి వద్దామా ?" అన్నాను.

ఆ శనిగాడు వినేశాడు "నేనూ వస్తా పార్కులోకి. అసలు ప్రతి మనిషికీ రోజూ కొంత నడక అవసరం. రోజూ ప్రొద్దుట సాయంత్రమూ రెండు మైళ్ళు, రెండంటే రెండు మైళ్లు నడుస్తే చాలు. హెల్త్ ఎంత బాగుంటుందనుకున్నారు ? ఒక్క ఫర్లాంగు కూడా నడిచి వెళ్ళరు మన వాళ్ళు. రిక్షా ఎక్కవలసిందే అందుకే మనవాళ్ళ హెల్త్‌స్ అలా అఘోరిస్తూ ఉంటాయి. నా హెల్త్ చూడండి ! నా బరువు నూట నలభయి ఐదు పౌన్లు. ఈ నడక ఒకటే కాకుండా రోజూ సాయంత్రం ఏభయి దండీలు,వంద బస్కీలు తీస్తాను ఇవి కాకుండా చెస్ట్ ఎక్స్‌పేండర్ కూడా ఉపయోగిస్తాను. అసలు మంచి ఫిజిక్‌కి "

పార్కుకి వెళ్లాము. ఒక సావుగంట కూర్చున్నాము అంతసేపూ అతను మొక్కల గురించి, పువ్వుల గురించి లెక్చరు దంచుతూనే ఉన్నాడు. అదంతా వ్రాయడం నాతరంకాదు

వెనక్కి బయలుదేరాము. వసంత, లక్ష్మి కొంచెం వెనక బడ్డారు "ఇంతేనండి ఈ ఆడవాళ్ళు ! ప్రతి దాంట్లో మగవాళ్ళతో సమానంగా ఉంటామని బయలుదేరుతారు. తీరాచూస్తే గట్టిగా నడవలేరు ఆఫీసుల్లో పనిచేసే ఆడవాళ్ళు పదింటికి ఆఫీసయితే అధమం ఏడింటికయినా ఇళ్ళనుంచి బయలుదేరుతారనుకుంటాను. లేకపోతే వాళ్ళు లంచవర్‌కి గాని ఆఫీసుకి చేరుకోలేరు. అందుకే 'ది వీకర్ వెసెల్' అన్నాడెవడో. పోనీ వాళ్లకి బుర్రలయినా ఇచ్చాడా దేముడు అంటే అదీ లేదు. 'వై డూ గరల్‌స్ క్యారీ సొమెనీ బుక్స్ విత్ దెమ్ ?' అని అడుగుతే 'బికాజ్ దే క్యారీ లెస్ ఇన్ దేర్ బ్రెయిన్‌స్' అన్నాడుట "నో వుమన్ ఈజ్ ఎ జీనియస్. ఉమెన్ ఆర్ వోన్‌లీ ఎ డెకొరేటివ్ సెక్స్' అని ఆస్కార్ వైల్డ్ అన్నాడు. 'ది కెపేసిటీ ఆఫ్ ఏ పీమేల్ బ్రెయిన్ ఈజ్ టెన్ పర్సెంట్ లెస్ దేన్ దట్ ఆఫ్ ఎ మేల్ బ్రెయిన్' అని మెడికల్ చదువుతున్న వాళ్ళు చెబుతోనే ఉన్నారు ! ఇంకా చెప్పాలంటే, కోలే అన్నట్లు 'బట్ వాట్ ఈజ్ ఎ వుమన్? వోన్‌లీ వన్ ఆఫ్ నేచర్స్ ఎగ్రీయబుల్ బ్లన్‌డర్స్' ... "

ఆడవాళ్ళ గురించి కొటేషన్స్ దంచేస్తున్నాడు. ఇంటికివచ్చి అందరము అక్కడ ఉన్న జంబుఖానా మీద కూర్చున్నాము గోడకి ఆనుకుని, ఆ సాగుతున్న శబ్ద ప్రవాహానికి మైమరచి ఒక చిన్న కునుకు తీశాను అరగంట తరువాత మెలకువ వచ్చింది. అతనింకా ఆడవాళ్ళని దూది ఏకుతున్నట్లు ఏకుతూనే ఉన్నాడు " 'ఫ్రీ ఈజ్ ఈక్వెల్ టు వన్' అని ఋజువు చెయ్యగలం కాని మహాప్రభో, పెళ్లాం చెప్పినది తప్పని ఋజువు చెయ్యలేము. పైగా ఈ ఆడవాళ్ళంతా మొగుళ్ళ చేతుల్లో అష్ట కష్టాలు పడిపోతున్నట్లు ఏడుస్తారు " మొగవాళ్లు వింటున్నారు, బాగానే ఉంది. కాని ఆడవాళ్ళు కూడా మాట్లాడకుండా

[illegible]యున్నా రేమిటి ? వాళ్ళని ఒక్కొక్క తిరిగి [illegible] [illegible]. మళ్ళీ ఆలోచన మొదలుపెట్టాను. ఇంక మనుష్యుల గురించి లాభంలేదు. జంతు జాలం గురించి మొదలెట్టి చూస్తాను.

ఎవరో తుమ్మితే అతను అడిగాడు. "చిరంజీవ" అన్నాను. "అసలు ఈ తుమ్మగానే చిరంజీవ అనేది ..." చచ్చాం ! ఇంక తుమ్ము గురించి లెక్చర్ కాబోలు !

"మేమొక అల్సేషియన్ కుక్కని పెంచుతున్నాము" సందర్భం లేకపోయినా మధ్యలో అనేశాను.

"ఈ కుక్కల్ని పెంచడ మొక ఫేషనయిపోయిందండీ ఈమధ్య. ఒక్క కుక్కని ఇంట్లో ఉంచుకోవటం, 'బివేర్ ఆఫ్ ది డాగ్స్' అని బోర్డు గేటుమీద ! ఒక్క కుక్క ఉన్నా సరే "

"జంతువులు, ముఖ్యంగా వైల్డ్ ఏనిమల్స్ " మళ్ళీ ఒక విఫల ప్రయత్నం చేశాను.

"వైల్డ్ లైఫ్‌ని గురించి ఆమధ్య కొన్ని పుస్తకాలు చదివానండి కొన్ని కొన్ని జంతువుల స్వభావాలు విచిత్రంగా ఉంటాయి. టేక్‌ఫర్ ఇన్‌స్టెన్స్—చీతా. చాలా ఇష్టం నాకు. చంపబోయే ముందు అవతలి జంతువుకి వార్నింగిచ్చి అప్పుడు చేజ్ చేసి మరీ పట్టుకుంటుంది అవసరం వచ్చినప్పుడు అది గంటకి ఏభయి మైళ్ల స్పీడ్ మీద కూడా పరిగెట్టగలదు ... "

"అబ్బా !" సభలో ఒక కంఠం.

". మనవాళ్లు ఫూలిష్ పీపుల్ లేడి అన్నిటి కంటే త్వరగా పరిగెట్టగలదని అంటారు కాని, చీతా, లేడిని రెండు నిమిషాల్లో తరిమి పట్టుకోవడం నేను కళ్ళారా చూశాను అంటే నిజంగా కాదనుకోండి, సినిమాలో ..."

ఇంకా ఏమి టాపిక్స్ ఉన్నాయి ? సమయాని కొకటీ జ్ఞాపకం రాదు. షూటింగు గురించి మాట్లాడుతే ? ఎలాగో వీలు చూసుకుని "తుపాకీ" అనగలిగాను.

"ట్వెల్వ్ బోర్ గన్ అండీ ! షూటింగ్‌కి ఐడియల్ ....."

"ఏం బోరుగన్నో ! నువ్వు మాత్రం తెగ బోరు కొడుతున్నావు" బయటికనే ధైర్యం లేక

విజ్ఞాడు

[illegible]లో అనుకున్నాను.

".... బాగా పెద్దసైజు పెద్ద పులి కూడా దానితో చచ్చిపోతుంది. అంటే రోయల్ బెంగాల్ టైగర్, మొదలయినవన్నీ కూడా చచ్చిపోతాయి. రికోయిల్ కొంచెం హెచ్చుగా ఉంటుందనుకోండి. అయినా ఫరవాలేదు బైదవే మీరెప్పుడయినా షూటింగ్‌కి వెళ్లారా ? వెడితే ఎప్పుడూ ఇండియన్ మేడ్ గన్‌ని తీసుకు వెళ్లకండి. అది సమయానికి ఫయిర్ అవుతుందో లేదో తెలియదు విన్‌చెస్టర్ కాని, బ్రవునింగ్ కాని తీసుకు వెళ్లండి. ఇంకొక మాట ....."

అసలు అతని నోరు కట్టుదామనుకోవటం నాదే బుద్ధి పొరబాటు. అతనికి తెలియని విషయం లేదు. అతనిని ఆపడం ఎవరి తరమూ కాదు. ఇక్కడినుంచి లేచి వెళ్లిపోతే మంచిది లేచాను.

"ఎక్కడికి ?" అడిగాడతను.

"అబ్బే ! ఏంలేదు ఉత్తినే అలా తిరిగి వద్దామని" అన్నాను.

"అదేమిటండీ ! మనమంతా సరదాగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటోంటేనూ! కాసేపు కూర్చోండి" అన్నాడు చెయ్యి పట్టుకుని లాగుతూ. కూర్చున్నాను.

మళ్లీ మొదలుపెట్టాడు. "మీకు బోరు కొడుతున్నట్లు కనిపిస్తోంది కాబట్టి నాకు జరిగిన ఒక చాలా ఇన్‌టరెస్టింగ్ అనుభవం ఒకటి చెప్తున్నాను వినండి. వైల్డ్ లైఫ్ అంటే నాకు చాలా ఇష్టం అని చెప్పాను కదా ! ఐ సింప్లీ లవ్ ఇట్ ! అప్పుడప్పుడు అనిపిస్తుంటుంది ఏ అడవిలోకో పోయి ఒక నెల్లాళ్లు ఈ వైల్డ్ లైఫ్‌ని స్టడీ చెయ్యాలని కాని తీరికేది ? ఒకసారి ఆఫీసు పనిమీద నాన్నగారు బీహార్ వెడితే నేనూ వెళ్లాను. అప్పుడు హజారీబాగ్ నేషనల్ పార్క్‌కి వెళ్లాము. చీకటి పడగానే స్పాట్ లైట్ తీసుకుని జీప్‌లో బయలుదేరాము .. "

ఇప్పుడదంతా రాస్తానని మీరు భయపడకండి అతను మాట్లాడేవి వ్రాయటం మొదలుపెడితే ఏ పత్రికనయినా ఒక ఏడాది నడిపించవచ్చు ఇంక అతను చెపుతున్నది వినటం నాతరం కాదు. పోనీ వసంతతో నయినా మాట్లాడుదా మంటే అవిడగారు ఇటున్నైపు చూడటమయినా లేదు. మిగిలినవాళ్ళందరూ కూడా అతని పిచ్చి వాగుడునే వింటున్నారు. పోనీ ఇంకొకచోట కెక్కడికయినా పోదామన్నా అతడు వదలడు కదా.

తల పట్టుకుని కూర్చున్నాను.

"తల నొప్పిగాండీ ?" అడిగాడు పిచ్చివాడు.

"ప్రస్తి వేసుకో" అంది వసంత.

"నో యూజ్ అండీ. ఈ తలనొప్పి మాత్రలు పట్టే దండుగ. అవి వేసుకున్నామనే తృప్తి తప్ప తలనొప్పి, తలనొప్పిలాగే ఉంటుంది. బెస్టు వే ఏమిటంటే ....."

బాబోయ్ ! ఇంక వినలేను ఊపిరి ఆడటం లేదు నాకు. నీళ్లల్లో తల ముంచేసి, ఆ తలని పైకెత్తకుండా గట్టిగా పట్టుకున్నట్లుంది "కీ" తరగని గ్రామఫోనతను. తుపాకీ నుండి వచ్చిన గుండుని ఆపడం ఎంత సులభమో, అతని వాగ్ధాటిని ఆపడం అంత సులభం ఇంక లాభంలేదు. సాయంత్రం మేమయినా బండి ఉంటే ఇంటికి పోతా.

వసంత ఒక తలనొప్పి మాత్ర, ఒక గాజు గ్లాసులో మంచినీళ్లు తెచ్చి ఇచ్చింది. మళ్ళీ మొదలుపెట్టాడు వాగుడురాయుడు. "నా కేమిటో ఈ స్టెయిన్‌లెస్ స్టీలు గ్లాసులన్నా, కంచాలన్నా పరమ అసహ్యం. వాటిల్లో బ్యూటీ ఉండదు. క్రోకరీ అంటే పోర్సిలిన్‌దయి ఉండాలి. అవి విరిగే అవకాశం లేకపోతే దనుకోండి అయినా వాటికున్న బ్యూటీ "

పావుగంట తరువాత ఆగాడతను ఎవరూ మాట్లాడలేదు అతను అందరికేసీ చూస్తున్నాడు ఎవరయినా ఏమయినా అంటే ఆ ముక్క పట్టుకుని లెక్చరు కొడదామనేమో! ఇప్పటి కెక్కింది ఈ మొద్దు బుర్రకి ! మనం అందిచ్చేమాట అతని గ్రామఫోనుకి 'కీ' లాంటిది ఆ 'కీ' నే ఇయ్యకుండా ఉంటే ?

బాగుంది ఈ ఐడియా మాట్లాడకుండ కూర్చున్నాను. చెయ్యి కదుపుతే ఆ కదలిక గురించి వాగేస్తాడేమో ! ఎందుకయినా మంచిదని కదలకుండా కూర్చున్నాను నా అదృష్టంకొద్దీ మిగిలిన వాళ్లెవరూ కూడా మాట్లాడలేదు వాళ్ళకీ బోరు కొడుతోంది కాబోలు !

ఒక నిముషం గడిచింది నేనతన్ని కలుసుకున్న తరువాత ఒక నిముషం వరకు అతను మాట్లాడకుండా ఉన్నది ఇదే మొదటిసారి బ్రతికాం ఇం మాట్లాడడు మాట్లాడలేడు


విజయగర్వంతో ఒకసారి వసంతకేసి చూశాను కాని ... ఇంతలో .

"మనం నోరు మూసుకుని కూర్చుంటే అందరూ మనని ఫిలాసఫర్ అనుకుంటారని లాటి ప్రోవర్బ్ ఒకటి ఉంది నాకు—సమ్ హవ్—ఫిలాస అంటే అంత ఇష్టంలేదు బియర్స్ అన్నట్లు ఫిలాసఫీ అంటే 'ఏ రూట్ ఆఫ్ మెనీ రోడ్స్ లీడింగ్ ఫ్రమ్ నోవేర్ టు ' ."

వీడు ఆగడు వీడిని ఆపడం నా తరంకాదు బుద్ధిలేక వచ్చాను ఇక్కడికి నాకు మోక్షంలే పరమేశ్వరా ?

ఆ రాత్రి సినిమాకని అందరూ బయలు దేరితే నేనూ కదిలాను. మర్నాడు ప్రొద్దుట నే కనపడలేదని అంతా వెతుక్కున్నారట. ఇ

[illegible]





వైజ్ఞానిక గాధాశతి

13

డాక్టర్

"లూథర్ బర్బాంక్ పూవుల రంగుల్ని మార్చాడు. అంతే కాదు కింద్వైన రంగుల్లో పూవులు పూసేటట్టు చేశాడు."

"ఏ పూవుల్ని?"

"నాలుగైదు రంగులలో పూసే పూవుల్ని చంద్రకాంతపూలు ఎరుపూ, పసుపూ, తెలుపూ రంగులలో పూస్తాయి గదా ? అందులో ఒక్క రంగు వచ్చుడు. ఈ రంగుల మేళనముతో ఏ ఛాయ ఇవ్వమైతే ఆ ఛాయకు పువ్వుల్ని పూయించవచ్చునని రుజువు చేశాడు బర్బాంక్."

"రెండు వేరువేరు పూల వరాగ సంపర్కము చేసినట్లయితే, ఆ రెండు రంగులూ కలిసే రంగుతో పూస్తే విత్తనాలు ఏర్పడతాయని మాకు ఏమో చెప్పలేదా ?"

"ప్రధానంగా ఆ విత్తుల వల్లనే. అందుకే అది అంత [illegible] పూవు మూల వర్ణములు కావు, పలు రంగుల పోటీలో వివరించుతున్న రంగులు నిజమే కనబడుతున్నాయని వృక్ష శాస్త్రజ్ఞులు చెప్తారు. పరిశీలనగా చూస్తే రంగుల చంద్రకాంత పూవు రేకలు ఇంకో రంగులో ఉండడమూ, ఆ కర్ణిక పత్రాలు సగం ఒక రంగుది ఇంకొక సగం ఇంకో రంగుది ఉండడమూ, ఒక రంగు పూవు దళాలమీద మరో రంగు చార ఉండడమూ కనబడుతుంది చిరకాల వికాసముతో నడచిన ఒడుదుడుకుల ముద్రలు అంతర్యముతో ధరించే చంద్రకాంతపు మొక్కల ప్రత్యేక శాఖలు ఈ రంగు పూలమొక్కలు కనుక ఏటిని వరాగసంపర్కము ద్వారా మేళనము చేస్తే ఆ శాఖలకు మేళనము జరిగి అనేక ప్రభావాల ఛాయల కోలాహలముతో నిలిచే రంగులు తేలాయి పూలలో.

ఈ రకాలలో మనము చూస్తున్న రంగుపూలు వచ్చినా, విత్తి వాటిని పెరిగి వికసించుకుని మళ్ళీ వాటితో వాటిని కలిపి ఆ రంగు స్థిరం చేసుకోవాలి లేదా, మళ్ళీ కావలసిన రంగుల పూలతో కలిపి మనకు కావలసిన రంగుకి తెచ్చుకోవాలి. నాలుగైదు తరాల వరకూ చూస్తేనేగాని రంగ స్థిరముకాదు మళ్ళీ ఈ పూలను దీర్ఘము చెయ్యాలన్నా, మరేగుణము కావాలన్నా ఇదే అవృతము నడపాలి

'చంద్రకాంతం పూల' ని ఉదాహరణకి చెప్పేను గాని డిసెంబరు పూవులూ, కూరలూ, పళ్ళూ ఏ రకాలైనా సరే ఈ పద్ధతిలో మనకు కావలసిన రంగు, రుచి, వాసనా ఇచ్చేటట్టు చేసుకోవచ్చును


తోటల్లో పెరిగే రకాన్ని అడవిలో పెరిగే వాటితో కలపడము కూడా చెయ్యవచ్చును ఆ అడవి రకాలు పులుపూ, గట్టి గలిగి మనకి (ఆ రూపంలో) పనికిరాకపోవచ్చును కాని ఆ రకాలలో కూడా ఎన్నో మెట్లు ఎక్కి వచ్చిన ఛాయలూ, గుణాలూ ఇమిడి ఉంటాయి వాటితో తోట రకాల ఛాయలు కలిపి అనేక రకాల్ని మన ఎంపికకు అందిస్తాయి. పళ్ళ రకాల గుణాలు కలుపుకోవచ్చును. రంగు, సైజు, వాసన, రుచి, అన్నీ మనకి కావలసినవి తెచ్చుకోవచ్చును ఈ పద్ధతి అసహజ మార్గం కానే కాదు అనేక మార్గాలలో సాగే గుణాలలో మనకు కావలసిన వాటిని ఎంచుకుంటున్నాము సృష్ట్యాది నుంచి గాలి, తేనెటీగలూ, పక్షులూ చేసే పనే మనము చేస్తున్నాము ఇందులో వైపరీత్యమేమీ లేదు శతాబ్దాల తరవాతైనా జరిగేదే ఇది ఇలాంటి మేళనము వల్లనే ఇన్ని రకాలు ఏర్పడ్డాయి

బెర్నార్డ్ షాకి ఒక యువతి వ్రాసిందట "అందరూ మిమ్మల్ని అందమైన సంతానం మీరు మేధావులు. మనము వివాహము చేసుకుంటే నా అందమూ మీ మేధ కలిసిన పిల్లలు కలుగుతారు" అని. షా జవాబిచ్చాడట. "నా అందమూ మీ మేధా గలవాళ్ళు కాక పోతే ?" అని. ఇక్కడ అలాంటి ఫలితము రాదా అంటారేమో పాఠకులు అలాంటి ఫలితము వస్తే అది ఒక్కటే ఫలితము కాదుగదా ? ఎన్నో ఛాయల బహుళ సమ్మేళనము అవతరిస్తుంది. వాటిలో కావలసినవి ఎంచుకొని మళ్ళీ మేళవిస్తాము, మళ్ళీ మేళవిస్తాము ఎంతవరకూ ? మనకు కావలసిన గుణాలు అలవడి నాలుగైదు తరాల వరకూ నిలిచే వరకూను !


టి వేంకటరామన్‌గారు తయారుచేసిన చెరకు లిలాటిచే నీరు బాగా దొరికి ఎరువు వేయగల చోట చెరకును వెదురుతో కలిపేరూ, నీరు దొరక ని చోట పెంచడానికి రెల్లుతో కలిపేరు తెలుగునాటి రూపు మారింది ఈ రెండో రకం చెరకుతో. ★



ఆరోగ్య
అనారోగ్య
పరిస్థితులలో
మహిళలు
ఆధారపడునది
లోధ్ర
ఆరోగ్య
సౌభాగ్యములకు
65 సంవత్సరముల పైగా
ప్రసిద్ధి నొందినది
కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14



ఉత్సాహవంతులుకండి...
లాలిత్యం పొందండి...
రోజంతా
శోభచేకూర్చుకోండి!
చార్మిస్
టాల్కమ్ పౌడర్ ఆనందప్రదమైన వాసన కలిగి వున్నది
CHTP.G.12.TEL



ఎన్నో రకముల
యింట్లో వాడుకొనే క్లియర్‌టోన్ ఉపకరణములు
Kleertone
రేడియంట్
హాట్ ప్లేట్
ఇంపీరియల్ ఇస్త్రీపెట్టె
ఇంట్లో వాడుకొనే ఇస్త్రీపెట్టె
కెటిల్
టోస్టర్
టేబుల్ మరియు
సీలింగ్ పంకాలు
ఎలెక్ట్రిక్
గడియారం
మడతపడే స్టీల్ ఫర్నిచరు
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
GRA
JWTGRA-2804 (A)



సంపెంగాలూ సన్నజాజులూ

ఆవసరాల రామకృష్ణారావు

జరిగిన కథ

మంజుల వివాహం కోసం కట్నం తీసుకొని కొడుకు పెళ్ళి చేస్తాడు తండ్రి తర్వాత మంజుల వివాహం అవుతుంది సహృదయం గల అన్న చెల్లెల్ని చదువుకోమని సలహా యిస్తాడు ఆరేళ్ళ గడిచేప్పటికి ఐశ్వర్య పట్టాతో బాటు వాలు గేళ్ళ మధురిమను కూడా పొందుతుంది మంజు ఎం. ఏ. పరీక్షకు బలవంతంచేసి భర్తని ఒప్పి స్తుంది కానీ ఆమె పాసవుతుంది, భర్త ఫెయిలవుతాడు తనకు చదువు మీద శ్రద్ధ లేదని చెప్తాడు ఫైనల్‌కి వెళ్ళాలనుకొన్న మంజుకు మొదట ఆశాభంగం కలిగినా తర్వాత ఉద్యోగం చేయనని ఆమె షరతుకు ఒప్పుకుని అంగీ కరిస్తాడు భర్త మంజు అన్నయ్య సంసారం కుంటుపడుతుంది న్యాయం పేరుతో ఉద్యోగాన్ని వదులుకునే స్థితికి వస్తాడు ప్రసాదరావు భర్తకు తెలీకుండా తన నగను అమ్మి అన్నయ్య అప్పును తీరుస్తుంది ఇంటికి తిరిగి వచ్చిన మంజు, భర్త ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నట్లు, అప్పులు చేసినట్లు తెల్సుకుంటుంది అన్నయ్య సంసారం గురించి, ఆరోగ్యం గురించి ఏవిధమైన సమాచారం తెలియకపోవడంవల్ల ఆందోళన పడుతుంది మంజు అక్కడికి వెళ్ళిచూద్దామన్నా వీల్లేకపోతుంది.

16

ఆరోజు మామగారు నన్ను నాకి బాకీ తీర్చ లేదని అక్కమంచిన మాటలా అని వెళ్ళేను. ఇలాంటిది నేను ఎంత కని పట్టించుకోకుండా ఉండ గలను? ఈ బాకీవాళ్ళు తీయని ఉండగాలారు, మరి ఆ మనోభావాలు అలా ఖర్చ్ పెట్టి ఇచ్చి పెడతారేమో! పెళ్ళితో మరింతగా నా ప్రేమం పెరిగిపోతోంది. ఇలా బాకీలు పెరుగుతున్నంత కాలం [illegible] తీర్చుకుండా [illegible] [illegible]!

'[illegible] ఈ ఇంటి పద్ధతేం బాగులేదు. [illegible] అని మొదటిసారి అని [illegible]. [illegible]. 'ఈ విషయంలో [illegible] [illegible] అని [illegible].

[illegible]

'ఏమండీ ఈమధ్య బాకీలు మరీ ఎక్కువై పోయినట్టున్నాయేమిటి? అప్పులవాళ్ళు నిలబడ నీయడంలేదు ఎప్పుడూలేంది ఎందుకిలా జరి గింది?'

'జరిగిపోయినదాన్ని గూర్చి ఆలోచించడం తెలి వైనవాళ్ళు చేసే పని కాదనుకుంటాను'

'మరి ఏమిటి తెలివైనవాళ్ళు చేసే పని, చల్లగా అప్పులు చేసేసి బాకీలవాళ్ళని ఇంటిముందు తోలడమా?'

ఆయన ఇటువైపు తిరిగారు నా వైపు చూస్తూ అన్నారు

'దీనికి జవాబు నీకేం హితవుగా ఉండదు అందుచేత అడక్కు' నా పెదవులు వణికాయి అక్కడితో సరిపెడితే బాగుణ్ణేమో నాలో సహజ మైన ఆసక్తి నన్ను వూరుకో నిచ్చిందికాదు

'ఇంతవరకు వచ్చాక హితవుగా ఉంటేనేం, లేక పోతేనేం? మనసులో పెట్టుకుని బాధ పడేకన్న ఒకరిమీద ఒకరికున్న దుఃఖం పైకి వెళ్ళగక్కు కోడమే మంచిది కష్టమైనా, కఠినమైనా ఇద్దరికీ హితవు కలిగేటట్లు సంసారం నడుపుకు రావడమే అన్ని విధాలా కోర తగినది'

'అయితే నేను ఏ పరిస్థితుల్లోనూ సహనం కోల్పోనని మాత్రం నాకు మాట ఇయ్యి.'

'సరే చెప్పండి!'

'తెలిసీ తెలియక [illegible] [illegible] లేదు [illegible] నీకు [illegible] చెప్పను. జరిగిన విషయాన్ని ఇప్పుడు నా అనుభవాన్ని ఇప్పుడు [illegible] విషయం [illegible] [illegible]. [illegible] సంసారం [illegible] [illegible] [illegible] ఏ [illegible] కారణం!

అంటే [illegible] శ్రీ విద్య మాట ఉన్న యీ [illegible] కోణం [illegible]? ప్రేమం [illegible] నేను గానుండలేదా?

'సంసారాన్ని [illegible] [illegible] నిర్లక్ష్యంతోనే బాధపు పెంచుకు ఎక్కి పెడతారు? నా అక్కయ్య ఇళ్ళలోట్టుతో మాకేత చేసిన మాట యీ ఆరు వేల రూపాయలున్నవి, మామ హోటల్లో పెట్టిన లొంగిన రూపాయలు పిల్లల బాకీ, సిగరెట్టు ముఠాలంతో పెట్టిన అరవై రూపాయల అయిపోకి నాకదునే అడిగ్నన్నావా?'

ఆయన దృఢంగా నిశ్చయంగా అన్నారు

'అవును అంతేకాదు ఆదేవనిగా నేను పేకాట ఆడి మాటవిప్పై కిడపోవడానికి విదదునే కారణం!'

నేను కొయ్యబారి పోయాను.

'అవును. ఆశ్చర్యపోకు. నీకు తెలియని మరి కొన్ని విశాలు విను. మధురిమా, కామేశ్వరక్కా ఉంటున్నప్పుడు, రాత్రి తొమ్మిదిగంటలు వేళ, స్వేత పట్టక, ఒంటరితనం భరించలేక, మేడమీద అటు యిటూ సిగరెట్టు కాల్చి పచారు చేస్తూ ఉం వాణ్ణి ఎదురింటి మదుం మీద అప్పలనాయు గాడు వస్తూపోతూ ఉన్నవాళ్ళని అడిగేవా 'బాబూ ఎల్తారా?' అనేవాడు అంటే సినిమ 'బాబూ వినుకుంటారా?' అనేవాడు అం త్రాగుడు నా చెవులు మూసుకునే వాణ్ణి సినిమా వెళ్ళి పోయేవాణ్ణి సగం ఆట అయిపోయినాక క్లబ్బుకి వెళ్ళి పోయేవాణ్ణి అలా ఏ రెండిం వరకూ పేకాట ఆడి అక్కడే పడుకునేవాణ్ణి.

'ఒకసారి నీతో చెప్పేను నీ చదువుధ్యాస పడి యీ దీమణ్ణి మరచిపోకని కాని ను మరచిపోయావు నీకూ నాకూ అడ్డు వస్తున్న కనుకనే చదువంటే నాకంతగా కసి అనిపోల్చుకో పోయావు. ఒంటరి రాత్రులు నీభర్త అను వించే వియోగాన్ని విరహాన్ని ఊహించుకో పోయావు నేనాశించిన ప్రేమామృతాన్ని నామీ కురిపించ లేకపోయావు!

ఈ మాటలకు నేను చేసే వ్యాఖ్య ఏముంది ఆయన తీరు పంపదను అర్థం చేసుకోలేక పోం సందుకు సిగ్గుపడ్డాను, పశ్చాత్తాప పడ్డాను

'అందుకే నే అంటాను, జరిగిన విషయా తలుచుకోడం ఎవరికీ హితవుగా ఉండదని, ముం జరిగేదేదో ముప్పటించుకోడమే మంచిదని

'పాత విషయాలు ముందుంచుకోకపోతే మున ముందు నాటలో మంచి చెడ్డా మనకేం తెలుస్తుంది నాటి వీటిని పక్కనూకంతో వదిలి ఎలా తప్ప దాయి?'

'సరూ ఏ గోల నీకే తెలియాలిగాని—అ ముఖ్య విషయం ఒకటి నీతో మాటాడుం మనుకుంటున్నాను నీ మనసులో ఏముందో దా కుండా చెబుతావా?'

నా గొంతుకలో తడారిపోయింది ఇంచుమించ ఈ వెల్లాళ్ళనుంచి బాధిన నానగ విషయ తమిళంగా బయట పడుతోందన్నమాట ఎప్పు కప్పుడు చెబుదామని నోట కొనదాకా వచ్చి అక్క ఆగిపోయి అనవసరంగా కాలయాపన చేసి దాచి

ఆరహస్యం ఇక దాగదన్నమాట. కానీ ఎప్పు కైనా తెలియడమే మంచిది

'మరేంలేదు, నీ నగ విషయం!'

ఏమి లేక పోవడానికి ఏముంది? అసలై విషయమే అదీ రాబోయే ఉరుముల్నీ, మెరుపుల్నీ తలుచుకుంటూ సిద్ధంగానే ఉన్నాను

ఇలాంటి విషయాలు ఎంత భార్యా భర్త లైనా ముందుగా సంప్రదించుకుని చేసుకుంటే బాగుంటుంది కాని ఈ మనస్సున్నది ఉందే అది లేనిపోనివి కల్పించుకుని మాయ తెరలు కప్పుతూ ఉంటుంది.



అన్నిటికీ ఊకొడుతున్న నా బుద్ధి హఠాత్తుగా మేలుకుంది. ఈయనకి నేను చంద్రహారాలు అమ్మేసిన్న సంగతి ఎలా తెలిసినట్టు? ఆ నగ తీసి పెట్లో పెట్టుకున్నాననుకున్నారో ఏమో ఒక్కసారి కూడా నన్నడిగిన పాపాన పోలేదు ఈ విషయం ఆయనకు చెప్పకుండా నేను జాప్యం చెయ్యటంలో ఉన్న ముఖ్య కారణాల్లో ఇదొకటి. 'అడగ లేదు గనుక చెప్పలేదు' అంతే.

'ఈ లెక్కతో బాకీలన్నీ తీరిపోతాయిగదా అనే ఉద్దేశంతో అలా చేశాను. నిజంగా చాలావరకు తీరిపోయినట్టే. మహా ఉంటే ఇంక వంద రెండొందలు ఉంటుందేమో. ఇక అయిదు ఆరు నెలలు జాగర్తగా కాలక్షేపం చేస్తే అసలు కాణీ అప్పు లేకుండా చేసుకోవచ్చు. అంతగా అవసరం రాదు కాని వస్తే [illegible] ఆ చంద్రహారం తాకట్టు పెట్టవచ్చు'

ఆఖరిమాట వింటే ఇంతవరకూ నే నెంత గుడ్డిగా ప్రవర్తించానో అనుకోవచ్చు. కాని ఈయన మాట్లాడుతున్నది దేన్ని గురించో అదిమాత్రం పూర్తిగా అర్థం కాలేదు

'అలా తెల్లమొహం వేస్తావేం, నీకు చెప్పకుండా చేశాననా? నీమీద నాకు పూర్తి నమ్మకముంది. కుటుంబానికి కష్టం కలిగితే అనవసరంగా ఆవేశ పడవని నాకు తెలుసు. ఇంట్లో ఉండి కూడా ఎందుకు చెప్పలేదంటావేమో. ఆడదానికి నగల మీదున్న వ్యామోహం అలాంటిది. ఎంతటి సంస్కా[illegible] అమ్ముతూంటే బాధపడకుండా ఉండలేదు. నీవు నమ్మినా, నువ్వు త్యాగం కాదని మూల పడేసినా, తీరా అమ్ముతానంటే గట్టిగా నువ్వు వద్దంటే నేనేం చేసేది? అందుకనే అన్నీ అయిపోయాక నీతో చెప్పడం.'

కట్నానికి వచ్చుకున్న సొమ్ముతో ఈయన అప్పులు తీర్చేశాక మిగిలిన దానితో నా కొక రాళ్ల నెక్లెసు చేయించారు. ఇలాంటి నెక్లెసు పాతబడిపోయింది గనుక, అదీగాక దాని గొలుసు తెగిపోయింది గనుక నాలుగైదేళ్ళ్లు తీసేసి పెట్లో పడేశాను. దాని బంగారం కరిగించి మధురిమకు ఒక గొలుసూ, రెండు జతల గాజాలూ చెవికి పెట్టే జూకాలూ చేయించాలని ఏనాటినుండో కోరిక. అది ఈయన అమ్మేశారన్నమాట. నాకు తెలియకుండా ఈయనా, ఈయనకి తెలియకుండా నేనూ [illegible] అమ్మటం చిత్రమనిపించింది.

'ఏం ఆ నెక్లెసు నీకు తెలియకుండా అమ్మినది కోపమా?'

'లేదు. అవసరం వచ్చినప్పుడు కాకపోతే ఈ నగలు దిగేసుకు ఊరేగడానికా? కొంతవరకైనా మన అప్పులు తీరిపోతే అంతకన్న సంతోషించ వలసింది ఏముంది? నేనే మీదాన్ని అయినప్పుడు నా ఒంటిమీద బంగారం మీది కాక ఏమవుతుంది? మీ వస్తువు మీరు తీసి వాడుకోడానికి నాతో చెప్పటం దేనికి?'

ఆయన ముఖం మరింత కాంతిమయం అయింది.

'నువ్వింతటి సంస్కారమున్న దానివని తెలుసు. అందుకే అంతగా సాహసించాను. పోనీలే ఇన్నాళ్లూ నీ దగ్గర ఒక విషయం దాచానే అది చెబితే ఏమనుకుంటావోనని అనేక విధాల సతమతమయ్యే వాణ్ణి. ఇప్పుడు నా మన సెంత తేలికై పోయిందో చెప్పలేను. అయినా అది మర్చి చేయించి నీ మెళ్లో వేసేదాకా నాకు తోచదనుకో. ఏటొచ్చీ అది నువ్వు వాడడం లేదనిగాని......అయినా నీ కిష్టమైన చంద్రహారాలు ఉండనే ఉన్నాయిగదా!'

ఇంక ఆలస్యం దేనికి? నా రహస్యం బయట పెట్టడానికి కూడా ఇంతకుమించి తరుణంలేదు. నేను మాత్రం దాన్ని ఎన్నాళ్ళని దాచి పెట్టగలను, దాచి సుఖపడగలను! అదింకో విధంగా ఖర్మం కాక ఆయన చెవిని పడితే?

నేను లేచి కూచున్నాను.

'కూచున్నావు దేనికి? పడుకో' అన్నారు ఆయన.

'అలాకాదు. నేను కూడా ఒక ముఖ్యమైన విషయాన్ని మీకు చెప్పకుండా ఉంచాను. అంత దాచవలసిన అవసరం కూడాలేదు నిజానికి. ఏమిటో చెబుదా మనుకుంటే కుదరక అలా అలా అనవసరంగా ఆలస్యం అయిపోయింది. మీ మంచితనం మీద నా విశ్వాసమూ, ఆ పరిస్థితుల ప్రభావమూ ఆ పని చేసేటట్టు చేశాయి. మీరు సహనంతో వినగలరని సహజమైన విషయంగా తీసుకోగలరని నాకు నమ్మకముంది.'

'ఏమిటి ఈ సొద? ఆ చెప్పేదేదో త్వరగా చెప్పు' నేను ఏమీ మాట్లాడకుండా [illegible]

[illegible] చేసింది.

'త్వరగా చెప్పమంటే ఇంత ఆలస్యమా ఏమిటి?'

'చంద్రహారాలు కూడా అమ్మేశాను అవసరం వచ్చి' చూస్తూండగా ఆయన [illegible] దిగజారిపోయింది. క్రోధాన్ని [illegible] లేచి కూచున్నారు.

'ఎందుకు? అది నువ్వు ఎప్పుడు అమ్మేసినట్టు?'

ఆ స్వరమూ మారిన ఆ స్వరూపమూ చూస్తూంటే నాలో మిగిలిన కాస్త ఓర్పు హరించుకుపోయింది.

'ఎందుకంత గట్టిగా అరుస్తారు? అసలంత అవసరం రాకపోతే ఎవరు మాత్రం నగల్ని అమ్ముకొంటారు?'

'అంటే నే నెందుకు నీ నగని అమ్మానని [illegible]?'

[illegible]

'అలా అయితే ఆ ముఖ ప్రీతి మాటలు దేనికి? మనసులో ఇంత బాధ పడుతున్న దానివయితే పైకి ఆ తీపి కబుర్లు దేనికి? నీ కడుపులో ఉన్న కల్మషమేదో అప్పుడే వెళ్లగక్కక తీరిపోనే' అన్నారు.

'మీ రనవసరంగా రెచ్చిపోతున్నారు. [illegible] ఎప్పుడూ అనని మాటలు అంటున్నారు.

'[illegible] మాటలు నావి. [illegible]



ఇంతకైనా చెప్పకుండా అమ్మెయ్యడానికి మీకు అధికారం ఎవరిచ్చారో!'

'అధికారం' అన్న మాట వినగానే నా ఒళ్ళు మండిపోయింది. ఇక నా నాలికే నా కంఠటికే ఏలిక్కై కూచుంది.

'అధికారాలూ, హక్కులూ అన్న ప్రవక్తే వస్తే నాకు లేని హక్కును నే నేమీ దుర్వినియోగం చేసుకోలేదు. ఆ సంగతి లేని అధికారం ఎవరు చెలాయించారో వాళ్ళకే తెలియాలి'

అభిప్రాయ భేదాలన్నవి రాకనే పోవాలిగాని వచ్చిన తరువాత మాటల యీటెలు హృదయాన్ని చేసే పదునైన గాయాలు ఏ మారణాయుధాలూ చెయ్యలేవు. సామాన్యులకు సహితం ఆ సంగతి స్పష్టంగా తెలుసు కాని ఎన్నిసార్లు ఎంత గట్టిగా పళ్ళతో కరిపించినా, నాలికకి బుద్ధి ఉండదు ఎన్నిసార్లు లెంపలు వాయించుకున్నా, ఎంతటి సభ్యతలూ, సంస్కారాలూ ఉన్నాయనుకున్నా, ఎంతగా చదుకుకున్నవాళ్ళైనా, ఎన్నెన్ని వర్యాయాలు బుద్ధులువచ్చి బుర్రలు బొప్పి కట్టినా నాగరికులు అనబడే మానవులు కూడా ఈ బల హీనతను మానుకోలేకుండా ఉన్నారు. మాటలు రాని జంతువుల్నీ, పక్షుల్నీ, పసిపిల్లల్నీ, మూగ వాళ్ళనీ ప్రపంచమంతా సానుభూతితోనూ, సాదరం తోనూ చూడ్డానికి కారణమేమో! జవాబు చెప్పని భగవంతుణ్ణి భక్తితో కొలవడానికి అన్ని కారణాలతోపాటు ఇదే ఒకటేమో! 'లేని అధికారం ఎవరు చెలాయించారో వాళ్ళకే తెలియాలి' అంటే గ్రారుకోగల మొగాళ్ళెంత మందుంటారో వాళ్ళకి తెలియాలి మావారు మాత్రం వూరుకోలేదు

'నీ నగను అత్యవసర పరిస్థితుల్లో నేను అమ్మడం లేని అధికారం చెలాయించడం అయితే నువ్వే నా దానివి అయినప్పుడు నీ ఒంటిమీద బంగారం నాదికాక మరెవరి దవుతుందని ముందుగా నువ్వే అనివిచ్చావే, హక్కులన్నీ ధారాదత్తం చేసినట్టు, ఆ మాటలూ ఈ మాటలూ ఒకే నోటినుండి వచ్చేయని ఎలా నమ్మడం?'

'ఎలా నమ్మేవా? వెయితా వినండి గతాన్ని మరచిపోయి ముందు సంగతే ముందుంచుకోడం మంచిదని ముందే తలవిచ్చారనే తమరు ఎప్పుడో అమ్మిన నా నగ గురించి ఇప్పుడింత బాధ పడుతున్నా రెందుకో తమరు? ఇంట్లో నేను ఉండగానే ఏమంటావో అని నాతో చెప్పకుండా తమరు నగ అమ్మితే సరిపెట్టుకున్నానే, ఇంతకంటే ముఖ్యమైన విషయంతో మీరు దగ్గర లేని పరిస్థితుల్లో నేను నగ అమ్మితే—నా సంస్కారాన్ని మెచ్చుకున్న తమరు, ఏమాత్రం సహించలేక బయటపడి పోయారెందుకో? మీరే పరిస్థితుల్లో నగను అమ్మేరో మారు మాట ఆడకుండా విని సానుభూతితో సమర్థించానే, ఎంత హృదయ విదారకమైన పరిస్థితుల్లో నే నది ఉపయోగించవలసి వచ్చిందో ఇప్పటికైనా కనుక్కొనే కనీస సభ్యత కోల్పోయా రెందుకో తమరు?

నా కళ్ళమ్మట గిర్రున నీళ్ళు తిరిగితే నేనే సిగ్గుపడి తుడుచుకున్నాను. ఆయన అహంకారం నా మాటలవల్ల పెరిగిందేకాని తగ్గలేదు.

'ఎవరు చేసిన పనులు వారు సక్రమమైనవని సమర్థించుకోడంలో అసంబద్ధ మేమీలేదు. విచక్షణ కోల్పోయిన వాళ్ళతో వాదించి, ప్రయోజనం లేదు! నేను నీ నగ అమ్మినా అది స్వార్థానికి కాక

నేల పెంగలూ నిన్న జాబిలూ

సంసార సౌఖ్యంకోసం, మన కుటుంబ గౌరవం కోసం ఉపయోగించాను. నీ నగ నువ్వేంచేసి ఉంటావో వూహించడం నువ్వనుకున్నంత కష్టమైనది కాదు. ఆ దరిద్రపువాళ్ళకోసం, ఆ రోగిష్ఠివాళ్ళ కోసం ఉపయోగించి ఉంటావు. అంతకన్న ఏముంది'.

ఆపుకుందామన్నా నా కన్నీళ్ళు ఇక ఆగలేదు. జ్ఞాన వైరాగ్యాలనుమించిన ఆయురారోగ్యాలు ఉన్నాయేమో నాకు తెలీదు ఎప్పుడూ ఎదుటి వాళ్ళ మంచికే పరిశ్రమించే పరమ యోగులు ఎప్పుడూ ఉంటారు ఆస్తికతను మించిన ఆరోగ్యం, సంతృప్తినిమించిన సౌభాగ్యం ఉంటాయా? మా అన్నయ్య రోగిష్టివాడూ మా వదిన దరిద్రపుదీ అయితే ఇక లోకంలో ఆరోగ్యం అన్నమాటకు నిర్వచనం ఎటువంటిదో నా వూహకుమాత్రం అందనిది గంపెడు కష్టాలలో ఉన్నవాళ్ళూ పుట్టెడు రోగాలతో బాధ పడుతున్నవాళ్ళని అనవలసిన మాటేనా ఇది? ఆప్తులైన వారిని ఆదుకోవలసిన విధానమేనా ఇది? నా కళ్ళమ్మట నీటి చుక్కలే కాదు, నిప్పురవ్వలూ కురిశాయి

'మీ భావాల పరిధీ, మీ పడికట్టురాళ్ళ పరిమితి ఇంతేనా? ఇంతవరకేనా? స్వంత చెల్లెలి కోసం సర్వస్వం సమర్పించిన స్వార్థత్యాగి మా అన్నయ్య ఈనాడు రోగిష్టి వాడైనాడా? వినయ సహనాలలో వినమ్ర వచనాలలో భర్తనుమించే పరమసాధ్వి మా వదిన మీకీనాటికి దరిద్రగొట్టు మొహం అయిందా? మీ మానసిక ఆరోగ్యం ఇంతగా దెబ్బతిందా? పరుల ఇంట్లో వందలు వందలు పై ఖర్చు చెయ్యడానికి సందేహించని మీ కామేశ్వరి సిరిసంపదలు చూసి మురిసిపోయే స్థితికి దిగిందా మీ మనసు? భార్య పదిహేను రోజులపాటు పై వూరికి వెడితే భరించలేక పిచ్చి పేక లరుబు గోరినంత దృఢత్వంగల తమరేనా మంచివాళ్ళైన మావారి గురించి వ్యాఖ్యానిస్తుంట? కొంచెమైనా మంచి, చెడ్డ......'

'షటప్'

'ఇంతవరకు వచ్చాక, పడకూడని మాటలు పడ్డాక, అనకూడని మాటలు అన్నాక ఇంకా ఎంతకని మూస్తారు నా నోరు? నా నోరు మూయగలరేమో, నా కళ్ళు కప్పగలరేమో నా మనస్సు ఆలోచించడాన్ని ఆపగలరా?'


ఇప్పటికీ నీలాంటి వాళ్ళు నీ తప్పుల్ని కప్పుకోలేవు. శాశ్వత సత్యాలను కాదనలేవు. ఎవరు చేసినది వారికి సరిపనదే. ఎవరివాళ్ళు వాళ్ళకెక్కువే

'కావచ్చు. కాని ప్రపంచంలో మంచి చెడ్డా అంటూ లేవా? మాట మీరన్నదీ నే నన్నదీ ఒకటే కాక దాని మటుకు దానికి విలువలేదా?'

'ఉండొచ్చు. ఉండకపోవచ్చు. అది వేరే విషయం. కాని ఈ వాగ్వాదంవల్ల ఇవాళ చాలా విషయాలు నేను గ్రహించగలిగాను. అంధకార సదృశమైన నీ అహంకారం స్పష్టంగా చూడగలిగాను. నేను చేసిన తప్పు కూడా గ్రహించగలిగాను. కాని అపరాధం సరిదిద్దుకునే అవకాశం సాధారణంగా నాలాంటి వాళ్ళకు లభించదని రుజువు చెయ్యడానికి నీ విజృంభణే చక్కని ఉదాహరణ. ఇష్టం వచ్చినట్టు నిన్ను ఎదగ నియ్యడమే నేను చేసిన తప్పు. ఆశ్రయాన్ని కూడా ఎదిరించి ఉపేక్ష చేసి అవమానపరిచే అంత ఎత్తుకే ఎదిగేవు నువ్వు.


ఆకర్షణతోనూ, అందంతోనూ నన్ను వశపరుచుకుని అవునవిపించుకుని ఆకాశ శిఖరాలు అందుకున్నావు నువ్వు. నిన్నిప్పుడేమని ఏం లాభం? నిన్ను పెంచి పెద్ద చేసిన వాళ్ళ కిచ్చేస్థానం నిన్ను భాగస్వామిని చేసుకుని నీతో జీవితమంతా ముడి పెట్టుకున్న వాళ్ళకి నువ్వెక ఎప్పుడూ ఇవ్వలేవు. నీ అన్నయ్యా, వదినా వాళ్ళముందు నీ భర్తా సంసారమూ నీకిక కనిపించవు. అన్నిటిని మించి—ఆఖరికి నిన్ను కూడా మించి నువ్వు చదువుకున్నదాని వయ్యావు. ఇప్పుడు నీ కంటికి మరీ చిన్న పురుగుల్లా మనుష్యులు కనపడ్డంలో ఆశ్చర్యం లేదు ఇప్పుడు నువ్వు నన్నే లెక్క చెయ్యని స్థితిలో ఉన్నావంటే అదేమని అనుకోడం అవివేకం. ఇప్పుడు చిన్న చిన్న విషయాలను కూడా బ్రహ్మాండమంత పెద్దదిగా పెంచి మనుష్యుల మనసులమీద మరీ మానసంతగా గాయాలు చెయ్యడం నీకు తెలుసు. ఎందుచేత ఇలా జరిగింది? నీ చదువుంది మీ అన్నయ్య ఉన్నాడు ఇంకెవరెలాపోతే నీకేం?'

అవివేకంతోను అవిద్యతోను కూడిన ఇలాంటి ఆరోపణలకు ఎవరు ఏమని జవాబు చెప్పగలరు? 'మాటకి మాట తెగులు, నీటికి నాచు తెగులు' అనే ధోరణిలో జరుగుతున్న ఈ సంభాషణ ఎక్కడికి దారితీస్తుందో మాత్రం ఎవరు చెప్పగలరు? (సశేషం)



'మీ కుక్కకి డ్రైవొస్తుందా?' ... 'కుక్కకాదయ్యా ... నేనూ డ్రైవ్ చేస్తాను.'





నటి విజయ

ఫొటో : ప్రభాకర్

9-4-1965 శుక్రవారం నుంచి 15-4-1965 గురువారం వరకు.

మేషం :

ఈవారం ప్రారంభంలో సామాన్యంగానే ఉంటుందికాని రాను రాను అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. శుభమూలంగా ధన వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం :

వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగానే ఉంటాయిగాని వారాంతంలో కొన్ని అనవసరమైన వ్యయ ప్రయాసలకు గురి కాగల సూచనలు ఉన్నాయి అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు కొంచెం ఆలస్యం కాగలవు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వృత్తిలో అనుకూలమైన వార్తలను వింటారు. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగానే ఉంటుంది ఆరోగ్యం బాగా ఉంటుంది బంధువుల వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలెత్తడంవలన ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది సంతానానికి కించి దనారోగ్యం చేయవచ్చును. పోటివారిలో గౌరవం లభిస్తుంది.

మిథునం :

గ్రహబలం అనుకూలంగా ఉంది. వ్యాపారంలో మీరు ఇదివరకు ప్రయత్నించి లాభం లేదనుకొన్న వ్యవహారాలు కూడా ఇప్పుడు అనుకూలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా వారాంతంలో లాభించగల సూచనలు ఉన్నాయి. కోర్టు వ్యవహారాల్లో కొంచెం శ్రమ మీద అనుకూలత లభించవచ్చును. ప్రయాణాలు మాత్రం మీరు అనుకొన్నంత ప్రయోజనకరంగా ఉండవు. ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం :

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇప్పుడు చేసే ప్రయాణాలు కొన్ని వ్యర్థమై పోయినట్లు కన్పిస్తాయిగాని వాటివల్ల ముమ్ముందు మీరు తగిన

మీ	మే	వృ	మి
ర బు శు		గు రా	చం
శ	వారఫలం మహేష్		
			కు
	కే		

ప్రయోజనాన్ని పొందగలరు. మీవల్ల ఇంతకు ముందు ఉపకారం పొందిన వ్యక్తులే ఇప్పుడు మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో మీ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు క్రమంగా ప్రోత్సాహకరంగా ఉంటాయి రావలసిన డబ్బుమీద ఆధారపడి భారీ వ్యవహారాలకు పూనుకోవడం తగదు.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు రావచ్చును. సంఘ సేవికలకు మంచి సమయం.

సింహం :

ఈవారం శుభా శుభ మిశ్రమంగా ఉంటుంది వారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో కొన్ని చికాకులు కలగవచ్చునుకాని వారాంతానికి అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఆశించినంత ప్రోత్సాహకరంగా ఉండవు వృత్తిలో పోటీవారితో పోటీ పెరగడంవలన మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది దైవ కార్యాలు నెరవేరుతాయి

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. విలాస వస్తువులు కొంటారు.

కన్య :

ఈవారం అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. వారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాలు సామాన్యంగా ఉన్నా వారాంతానికి చాలా చికాకులను ఎదుర్కోవలసి వస్తుంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదిలివేయడం మంచిది. ఉద్యోగంలో మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాలవల్ల ఇప్పుడు ఇబ్బంది రావచ్చును. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. అనారోగ్య సూచనలు ఉన్నాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. పోటి

ఈవారం ధరలు

అపరాల ధరలు వారం ప్రారంభంలో కొంచెం పెరిగి వారాంతానికి కొంచెం తగ్గుతాయి. మిర్చి ధర పెరగవచ్చును. బెల్లం ధర నిలకడగా ఉండి పెరుగుతుంది. నూనె, నువ్వుల ధరల్లో ఒడుదుడుకులు రావచ్చును. అలంకార వస్తువుల ధరలు పెరుగుతాయి.

వారితో మాట పట్టింపులు రావచ్చును. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలకు ఆటంకాలు వస్తాయి.

తుల :

వృత్తి వ్యాపారాల్లో శ్రమమీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. భారీ ఎత్తున చేసే వ్యాపారాల్లో కొత్త సమస్యలు తలయెత్తుతాయి. ఆదాయం మామూలుగానే ఉన్నా రావలసిన డబ్బు సమయానికి అందడంవలన అన్ని వ్యవహారాలు ఇబ్బంది లేకుండా నెరవేరుతాయి. వృత్తిలో ఎదుట పొగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం ప్రారంభంలో కొంతవరకు లాభిస్తాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. కళాకారిణులకు యోగవంతమైన సమయం.

వృశ్చికం :

కొన్ని వ్యవహారాల్లో మీరు అభివృద్ధిని సాధించినా మరికొన్ని వ్యవహారాల్లో చికాకులు రావడం వలన ఈ వారం మీరు అదనంగా సాధించిన ప్రయోజనం ఏమీ ఉండక పోవచ్చును. వ్యాపారంలో ఎవరితోనూ వాద ప్రతివాదాలకు దిగడం మంచిదికాదు. వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి కోర్టు వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో అభివృద్ధిని సాధించగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. వైద్యులకు, కంట్రాక్టర్లకు అనుకూలమైన సమయం.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది, సాంఘిక కార్యక్రమాలు బాగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు :

ఈవారం ప్రారంభంలో అంత బాగా ఉండదు కాని వారాంతానికి అన్ని వ్యవహారాల్లోను తగిన అభివృద్ధిని సాధించగలరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ఇదివరకు ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు మాత్రం పూర్తిగా నెరవేరడానికి

[illegible] ప్రయత్నాలు ఫలించడంవలన ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు. అననుకూలమైన వార్తలను వింటారు

మకరం :

వృత్తి వ్యాపారాల్లో ఆదాయంకంటే హడావుడి అధికంగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన లాభం రావలసిన వ్యవహారాలను కూడా వదలుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నూతన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. వృత్తిలో కొత్తవారి పోటీని ఎదుర్కోవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరగడంవలన మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. డబ్బుకు సంబంధించిన వాగ్దానాలు చేయడం మంచిది కాదు ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువ్యవహారాల్లో గౌరవాన్ని పొందగలరు. పుణ్యకార్యాలు చేస్తారు.

కుంభం :

వృత్తి వ్యాపారాల్లో కొన్ని చికాకులు వచ్చేటట్లు కన్పిస్తాయిగాని మీరు చాకచక్యంతో వ్యవహరించడంవలన వాటినుండి తప్పించుకొని తగిన అభివృద్ధిని సాధించగలరు. వ్యాపారంలో [illegible] మంది వ్యక్తులు మీకు నష్టం కలిగించడానికి చేసే ప్రయత్నాలే మీకు లాభదాయకం కాగలవు సాహసముతో కూడిన వ్యవహారాలు వారాంతంలో లాభిస్తాయి సాంఘిక కార్యక్రమాల్లో ప్రముఖ పాత్రను నిర్వహించగలరు. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్పుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

మీనం :

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మీరు అనుకొన్నట్లుగా జరగకపోయినా వారాంతానికి ఆదాయం మాత్రం బాగానే ఉంటుంది. వృత్తిలో ఇతరుల మాటలను నమ్మి నూతన వ్యవహారాలకు పూనుకోవడం మంచిదికాదు. ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి. ఉద్యోగంలో కార్యభారం పెరగగల సూచనలు ఉన్నాయి. సాంఘిక కార్యక్రమాల్లో ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన వ్యయం జరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉన్నా కొంచెం బలహీనత కన్పించవచ్చును. బంధువుల వ్యవహారాల్లో ఇదివరకు ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి. ★

జన్మదినఫలం

ఏప్రిల్-9

ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీరు తగినంత అభివృద్ధిని సాధించగలరు. కాని, మీరు దాని నిమిత్తం పొందిన వ్యయప్రయాసలతో పోల్చినప్పుడు ఈ సంవత్సరం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చును. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో సంవత్సరం మధ్యలో నూతనావకాశాలు లభిస్తాయి. వృత్తిలో సాటివారి పోటీ అధికం కావచ్చును. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడం ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. విద్యార్థులు చాలా శ్రమమీద కృతార్థులు కాగలరు.

ఏప్రిల్-10

వృత్తి వ్యాపారాల్లో మీరు ఘన విజయాల్ని ఏమీ సాధించలేకపోయినా, గత సంవత్సరం మీరు ప్రారంభించిన వ్యవహారాలు ఇప్పుడు పూర్తి చేయడంవలన ఆదాయం పెరుగుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో క్రమాభివృద్ధిని సాధించగలరు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. కాని మీ శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తించడం వలన గౌరవం బాగా ఉంటుంది రాజకీయ వ్యవహారాల్లో నూతనోద్యమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు. సాహిత్య కళారంగాల్లో కృషి చేసేవారికి యోగవంతమైన సమయం.

ఏప్రిల్-11

ఈ సంవత్సరం అన్నివిధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. భారీయెత్తున చేసే వ్యాపారాల్లో మీకు కొంతమంది మిత్రుల సహాయం లభిస్తుంది. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాల్లో అధికారులు మీపట్ల అనుకూలంగానే ఉన్నా యితరుల జోక్యం వలన కొంచెం ఆలస్యం కావచ్చును. సంవత్సరాంతంలో సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి. వృత్తిలో నూతన మార్గాల ద్వారా ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వస్తాయి విలాసయాత్రలు చేస్తారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. విద్యార్థులకు కొంచెం శ్రమమీద క్లాసు రావచ్చును.

ఏప్రిల్-12

ఈ సంవత్సరం ఆదాయం బాగా ఉన్నా వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా జరగకపోవచ్చును. వ్యాపారంలో మీరు ఇదివరకు ప్రయత్నంచేసి నిరాశ చెందిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో సాటివారితో పోటీ కొంచెం తగ్గుతుంది. ఉద్యోగంలో మీ అభిప్రాయాలను అమలు జరుపడానికి తగిన అవకాశాలు లభిస్తాయి సాటివారు కొంతమంది మీమీద పనిగట్టుకొని దుష్ప్రచారం చేసే ప్రమాదం ఉంది. స్థిరాస్తి వ్యవహారాలు మాత్రం అంత బాగా ఉండవు ఆరోగ్యం బాగా ఉంటుంది శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

ఏప్రిల్-13


సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉంటుంది కాని రానురాను అన్ని వ్యవహారాల్లోనూ అనుకూలత లభిస్తుంది వ్యాపారంలో మీ పరిస్థితి బాగానే ఉంటుంది. కాని, మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాలవల్ల కొంత ఆందోళన కలుగుతుంది వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ప్రయాసకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చును. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి ఆదాయం బాగానే ఉంటుంది. రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానం చేయడం మంచిదికాదు. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. విద్యార్థులు మొదటనుంచీ శ్రద్ధగా చదవడం మంచిది.

ఏప్రిల్-14

వృత్తి వ్యాపారాల్లో ఇంతవరకు మీకు అనుకూలంగా ఉన్న వ్యక్తులే యిప్పుడు మిమ్మల్ని వ్యతిరేకించడంవలన మీవారెవరో, పైవారెవరో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును వృత్తిలో కొంచెం శ్రమమీద యదాతథ స్థితిని కాపాడుకొంటారు. ఉద్యోగంలో మీరు ఎంత మంచిగా ప్రవర్తించినా అది ఇతరులకు చెడుగానే కన్పిస్తుంది ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు. కుటుంబ వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కావచ్చును.

ఏప్రిల్-15

ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగానే ఉంటాయి కాని కార్యసాధన కోసం మీకు అంతగా యిష్టంకాని వ్యక్తులతో సన్నిహితంగా వ్యవహరించవలసిన పరిస్థితి అప్పుడప్పుడు ఏర్పడుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందడం వలన అన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. వృత్తిలో కొంతమంది ప్రముఖ వ్యక్తుల సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో ఉన్నతస్థానం కోసం మీరు చేసే ప్రయత్నాలు సంవత్సరం మధ్యలో అనుకూలించవచ్చును. సాంఘిక వ్యవహారాల్లో ఎవరితోను వాద ప్రతివాదాలకు దిగడం మంచిదికాదు. సంతానానికి కించి దనారోగ్యం చేయవచ్చును. విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు బాగా ఉంటాయి. పారిశ్రామిక వేత్తలకు మంచి సమయం. ★



నిజం

వై. జానకి

గాడు మురళి.

"ఎందుకూ? ఏమైనా కొనుక్కు తినడానికా?" చదువుతున్న పేపర్లోంచి ముఖం బయటికి పెట్టి చూశాడు లక్ష్మణరావ్. వెంటనే తల అడ్డంగా వూపాడు మురళి. ఏదో చెప్ప బోయాడు కూడా. అంతలోనే మళ్లీ లక్ష్మణరావ్ అన్నాడు "రోడ్డుమీద దుమ్ము పడేట్టుగా పెట్టుకుని అమ్ము తుంటారే వేవో అవి కొనుక్కో కివ్వడూ?" మురళెప్పుడూ అలాం టివి కొనడని తెలుసు.

"ఛీ. నేనెప్పుడూ కొనుక్కోను. మా మాస్టారు చెప్పారు అలాంటివి కొనుక్కుతింటే రోగాలొస్తా యని అప్పట్నించి మా తరగతిలో ఎవ్వరూ రోడ్డు మీద మూతలేకుండా పెట్టుకుని అమ్మేవేవీ కొను క్కుని తిన్నట్లేదు."

"మీతరగతిలో వాళ్లేకాదు మీబళ్లో ఎవరు కొనుక్కున్నా నువ్వు చెప్పాలి వాళ్ళకి"

"ఆఁ. నేను చెప్తాను మొన్నేమో, గోపీ మా బడి కెదురుగుండా కూర్చుని జీళ్ళమ్మే అవ్వ దగ్గిర కొన్నాడు వాటి మీద బోలెన్నీగలు వాలు న్నాయి. దుమ్ము పడుతోంది. అయినా వాడు కొన్నాడు నేనేమో అది లాక్కుని దూరంగా పడే శాను అప్పుడు వాడేడుస్తూ పోయి మామాస్టా రితో చెప్పాడు."

"మీ మాస్టారేమన్నారు నిన్ను?"

"నన్నేమీ అన్లేదు వాణ్ణే తిట్టారు అలాం టివి తినకూడదని వాడి కర్థమయ్యేలా చెప్పారు" గర్వంగా చెప్పాడు మురళి.

"ఊఁ. సరే ఇంతకీ నీ కజా దేనికి?

"మరి......మరేమో......గాలిపటం కొనుక్కో డానికి"

"ఐతే ఒక్కటా ఏం చాలుతుంది. దారం కొనవా మరి? వద్దా?"

కావాలన్నట్టుగా తల వూపాడు.

"ఊఁ. అమ్మని పిలు. తీసిమ్మంది పెట్లోంచి."

"ఏమిటి" సరిగ్గా అప్పుడే అక్కడికి వచ్చింది సావిత్రి.

"వీడికి డబ్బులు కావాల్ట"

"వాడికా? ఎందుకూ? అడ్డమైనవీ కొనుక్కు తిని రోగాలు తెచ్చుకోడానికా?"

"అబ్బబ్బ వాడలాంటి పనెప్పుడూ చెయ్య డులే వాడికీ తెల్సు. వాడిక్కావల్సిందిచ్చి పంపు త్వరగా. బడికి టైమైపోతోంది"

"ఎందుకురా నీకు డబ్బులు?" నిసుగ్గా చూసింది

భయపడుతున్నట్టుగా మెల్లిగా చెప్పాడు "గాలి పటం........"

నీ చెట్టుకో పట్టుకుంటుంది. అంతే. అంతటితో దాని పనిసరి కడుపు నిండినా కాలు నిండినా పన్లేక పోతే సరి ఏమీవద్దు బడికిపో. వేళదాటిపోతుంది" విసురుగా లోపలికి వెళ్ళిపోయింది. బిక్కమొహం వేసుకుని నాన్నవంక చూడటంతప్ప ఏం చెయ్యలేక పోయాడు మురళి.

నేను మాత్రం ఏం చెయ్యనన్నట్టుగా మాట్లా డకుండా పేపర్లోకి మొహం దూర్చేసుకున్నాడు లక్ష్మణ్రావ్.

సంచి భుజంమీదికి లాక్కుని మెల్లిగా కాళ్ళీడ్చు కుంటూ బడికి బయల్దేరాడు మురళి.

సాయంత్రం బడి వదలగానే అక్కడే దగ్గర్లో ఉన్న కొట్లో గాలిపటాలు, దారం కొనుక్కుని బడి వెనకాలున్న జాగాలోకి నడిచారు సత్యం, హరి, రామూ, గోపీ, బాబు.

"ఒరే మనందరికీ పోటీరా. ఎవరి దెక్కు వెత్తుగురుతుందో?" తన ఎర్రటి గాలిపటం వంక చూసుకుని మురిసిపోతూ అన్నాడు సత్యం.

పందెమంటే పందెం అన్నారు తక్కిన వాళ్ళు. వాళ్ళలా పోటీ లేసుకుని ఎగరేస్తుంటే నోరు తెరుచుకుని చూస్తూ నుంచున్నాడు మురళి.

"ఒరే మీ అమ్మ గాలిపటం కొనుక్కోడానికి నీ కెందు కివ్వలేదురా డబ్బులు." తన గాలిపటం చెట్టుకి తగులుకోకుండా జాగ్రత్తగా పక్కకి తప్పిస్తూ అడిగాడు గోపీ.

"వాళ్ళమ్మెప్పుడూ వాడికి డబ్బులివ్వదుగా?" సత్యం జవాబు.

"ఒరే మురళీ! మీ ఇంట్లో అసలు డబ్బు సంపాయించేది మీ నాన్నా లేకపోతే అమ్మా" రామూ పరిహాసం.

మిగిలిన వాళ్ళందరూ ఆ మాటకి నవ్వుతుంటే మురళి కళ్ళు నీటిని నింపుకున్నాయి ఆ సమ యంలో వాళ్ళమీదకన్నా అమ్మమీదే ఎక్కువ కోపం వచ్చింది.

* * *

"ఒరే! పెద్దబజార్లో మీరెవ్వరైనా చూశార్రా?" ఠీవిగా నిలబడి హో మంచి పోజిచ్చాడు సత్యం తన తరగతి పిల్లలందరికీ నాయకుడు

"అంటే?" అన్నారందరూ అర్థంకాక

"అహ అసలు చెప్పండి ఏమన్నా చూశారా?"

"అసలు మేమటె శ్తేగా!"

"అయితే చెప్పేస్తున్నాను వినండి అక్కడ.. అ.. అదేంటి దాన్నేమంటారు ...అ.....గుర్తొ చ్చింది డేరా ...."

"డేరానా? ఎవరున్నారు దాంట్లో?"

"చెప్తున్నానుగా.. ... ఎవరేముకున్నారంటే దాన్లో మాజిక్కులు చేసేవాడు."

"గారడీవాడా?" గారడీవాళ్ళు చేసే తమాషా లెన్నో వాళ్ళమ్మ చెప్పగా విన్నాడు రామూ

"ఆడేను అబ్బో బోల్డన్ని మాజిక్కులు చేస్తాట్ట బేడిస్తే లోపలికొచ్చి చూడనిస్తాడు."

"బేడిచ్చి ఎంతమందైనా వెళ్ళచ్చా?" గోపీ అనుమానం.

"అబ్బా! ఆశ, దోసె, అప్పడం, వడ. ఒక్కొ క్కళ్ళూ బేడివ్వాలి నాయనా?"

"అదేగా నేను చెప్పాలనుకున్నది. రేపు శనివారం కదా మధ్యాహ్నం బడిలేదుగా మనకి. పొద్దున్న బడి వదిలిపెట్టగానే ఇంటికెళ్ళి అన్నం తినేసి, బేడ తీసుకుని అందరం బడిదగ్గర కొచ్చి కలుసు కోవాలి. ఇక్కణ్ణించే వెళ్ళాలి. సరేనా?"

"ఓ. యస్."

"ఏరా మురళీ నువ్వు రావా?" నవ్వుతూ చూశాడు సత్యం.

"వస్తా్రా!"

"ఆరోజు గాలిపటం కొంటానని కోశావుగా అప్పుడేమైందీ? ఈసారీ అంతే అవుతుంది"

"కాదురా. నే నొస్తాను" అనేసి గబగబా ఇంటివైపు నడిచాడు మురళి

ఆరాత్రి అన్నం తింటూ మెల్లిగా అడిగాడు, "అమ్మా! మరే మేం మాజిక్కు చూట్టాని కెళ్ళద్దా?"

"మేమంటే ఎవరురా?"

"మరి... మరే నేమూ, సత్యం, హరి, గోపీ బాబు ఇంకా వస్తారమ్మా?"

"ఏం మాజిక్కు?"

అమ్మ అలా ప్రశ్న వేస్తుంటే తప్పకుండా పంపిస్తుందనే అనుకున్నాడు మురళి

అక్కడ పెద్ద బజార్లోకి వచ్చాడుటమ్మా మాజిక్కులు చేసేవాడు గారడీ వాడంటారు కదమ్మా అది చేసేవాణ్ణి. మరి బేడేటమ్మా చూట్టానికి ఓ చిన్న డేరా వేసుకున్నాట్ట. నువ్వు కూడా వస్తావామ్మా చూట్టానికి. బావుం టాయిట సత్యం చెప్పాడు " ఇంకా ఏదో చెప్పబోతుండగానే సావిత్రి ముఖం చిట్లించి కుంపటిమీద పాలు దింపటానికి లేస్తూ అంది

"అలాంటివేం బాగుండవురా అలాంటివాటికి నానా రకాల జనం బేడ బేడే కదా అని మూగు తారు నిన్ను తోసి పడేస్తారు లోపల కూర్చో డానికి ఏమన్నా ఉంటాయి గనకనా? మన్నా జనంతో నుంచోలేవు కూడా.. వూ........పెరుగువేస్తా నన్నం కలుపు"

"కాదమ్మా మరి నేను నుంచోగలను."

"చెప్తున్నానుగా వద్దని పెద్ద సర్కసేదైనా వచ్చినప్పుడు వెళ్దాంలే ఇటువంటి వాటికి వెళ్ళ కూడదు"

"ఎందుకెళ్ళకూడదు ?"

"అబ్బబ్బ నీకు చెప్పలేను అన్నం తిని వెళ్ళి చదువుకో"

అంతే ఇంక అమ్మ దాన్ని గురించేమీ మాట్లాడ దని తెల్సిపోయింది మురళికి పెరుగన్నం సయించ లేదు "నాన్న నడిగితే?" అనుకున్నాడు కంచంలో గీతలు గీస్తూ "అమ్మొద్దంటే నాన్నేం డబ్బు లివ్వడు అప్పుడమ్మ గాలిపటంవద్దు ఏం వద్దంటే నాన్న మాట్లాడకుండా వూరుకున్నాడుగా. నేను డబ్బు లిస్తాను కొనుక్కోరా అన్నాడా?

హాల్లో కూర్చున్న లక్ష్మణరావ్ మురళి అడ గడం, సావిత్రి వద్దనడం అన్నీ విన్నాడు.

* * *

ఒకటిన్నరైంది ఇంకో అరగంటే ఉంది. ఏంచెయ్యాలో తోచలేదు మురళికి. అమ్మ నిశ



తోంది. వాళ్ళింట్లో లేదు.

"ఏంచెయ్యాలి? సత్యం, రాముా వాళ్ళందరూ ఈపాటికి బయల్దేరుంటారు ఇంటి దగ్గర." కాలు కాలిన పిల్లిలా ఆ మూలకీ ఈ మూలకీ తిరుగుతున్నాడు మురళి.

"అసలు అమ్మెందు కివ్వదూ డబ్బులు. రెండణాలేగా. ఇంకా పెద్ద పర్కస్‌కయితేనే ఎక్కువ డబ్బు అవుతాయి. దీనికయితే వేడేగా! ఇంట్లో కోళ్ళన్ని డబ్బులున్నాయిగా!" ఆలోచిస్తున్న మురళి చిన్ని బుర్రలోకి మెరుపులాంటాలోచన వచ్చింది.

"అవును తీసుకుంటే ఏం? అమ్మెప్పుడూ వంటింట్లో డబ్బులు పెడుతూనే ఉంటుంది. ఒక్క రెండణాలేగా. పర్వాలేదు. తీసేసుకుని వెళ్ళి పోతే సరి. "వంటింట్లోకి చప్పుడు చెయ్యకుండా వెళ్ళాడు. షెల్ఫ్‌లో కింద అరలోనే కనపడ్డాయి. దరిగ్గా వచ్చెండు పైసలే తీసుకోబోతుంటే మళ్ళీ భయం లోపల్నించి తొంగి చూసింది

"దొంగతనం చేస్తున్నావా?" బెదిరించింది మనసు

చెయ్యి వెనక్కి తీసేసుకున్నాడు కానీ కాళ్ళ ముందర నవ్వుతున్న సత్యం, గోపీ రూపాలు కని పించేసరికి చెయ్యి ముందుకే వెళ్ళింది. గబుక్కుని జేబులో పడేసి, వచ్చి చెప్పులు తొడుక్కున్నాడు.

"ఎక్కడికిరా బయల్దేరావ్?" ఇటునించి అటు తిరిగి పడుకుంది సావిత్రి.

"గోపీ వాళ్ళింటికమ్మా లెక్కలు చేసుకుంటాను"

"చదువుకోసరం అని పేరేగాని మీరు చేసేది ఆట్లాడ్డమేగా! సర్లే తొందరగా వచ్చెయ్ మళ్ళీ" నిద్రమత్తులో ఉండబట్టి సరిపోయిందిగానీ లేక పోతే 'పుస్తకాలు తీసికెళ్ళవేం మరి?' అని తప్ప కుండా అడిగేదే

అసలా వూహ రానేలేదు మురళి బుర్రలోకి వచ్చుంటే ఏ పుస్తకం చేతిలో పట్టుకునేవాడేమో.

* * *

"వంటింట్లో షెల్ఫ్‌లో నేను కేడ పెట్టాను. ఇప్పుడు జ్ఞాపకం వచ్చి చూస్తే లేవు. వాడు తీసి పట్టున్నాడు." పత్రిక పేజీలు తిరగేస్తూ అంది సావిత్రి.

అక్కడే కూర్చుని ఏదో రాసుకుంటున్న లక్ష్మీ రావ్ అంతకుముందే గ్రహించాడు సావిత్రి ఏదో దీర్ఘంగా ఆలోచిస్తోందని అందుకే అలా పత్రిక అటునించి ఇటూ, ఇటునించి అటూ పూరికే తిప్పుతోందని

"ఎవరూ? మురళా?"

"మరింకెవరు?"

"వాడి నడిగావా మరి?"

"అడిగాను. తీశాని చెప్తే డేవిటి?"

"ఒకవేళ తియ్యలేదేమో?"

"బావుంది. ఇంకెవరున్నారు మరి తియ్య డానికి పనివాళ్ళు వంటింట్లోకి రానేరారయ్యె ఆయినా రెండణాలకోసం అటువంటి పని చేస్తారా వాళ్ళు?"

భర్త ఏమీ మాట్లాడక పోయేసరికి మళ్ళీ అంది, "నిన్న రాత్రి ఇవాళ ఏదో మాటిక్కుట బూడ్డావి తెల్తావని అడిగాడు."

"విన్నాను" తాటిన తాటిదాళా, పెద్దా రాయు

నిజం

లోక్లి పడేసి కుర్చీల్లో వెనక్కి చేరబడి కూర్చు న్నాడు లక్ష్మీరావ్

ఒకసారి తలెత్తి చూసి మళ్ళీ పత్రిక వంకే కళ్ళు తిప్పింది సావిత్రి.

"వేనొద్దన్నాను."

"అదీ విన్నాను" అలా వద్దనడం తనకేమాత్రం నచ్చలేదన్నట్టుగా ఉన్న అతని కంఠధ్వనిని స్పష్టంగా వినగలిగింది.

"అందుకే అంటున్నాను వాడు తీశాడని. వద్దన్నారుకదా అని చెప్పకుండా ఆ డబ్బులు తీసి కుని వెళ్ళాడు పైగా చదువుకోడానికి వెళ్తున్నా నని అబద్ధం కూడా చెప్పాడు."

"మరి పుస్తకాలు తీసికెళ్తున్నాడో లేదో చూడలేదా నువ్వు?

"పుస్తకాలు పట్టుకుంటేమాత్రం ఎలా తెలు స్తుంది. చదువుకోడానికే వెళ్తున్నాడని అమకో డానికి ఓ పుస్తకం పట్టుకోవచ్చు వెళ్ళడం ఇంకెక్కడికో వెళ్ళొచ్చు అయినా పుస్తకాలున్నదీ లేనిదీ నేను చూడలేదు వాడు వచ్చేటప్పటికి నేను వంటింట్లో ఉన్నాను"

"వాడిప్పుడు నిద్రపోయినట్టున్నాడుగా? రేపు నే నోసారి అడగనా మళ్ళీ?"

"అడిగితేమాత్రం ఏం లాభం? నాకు చెప్పిన జవాబే వస్తుంది" అంతటితో సంభాషణాగి పోయింది

* * *

మళ్ళీ రెండు మూడు సార్లు వంటింట్లో డబ్బులు మాయమవడం కనిపెట్టింది సావిత్రి ఇంక ఉండలేక ఒకరోజు మురళింట్లో లేనప్పుడు మళ్ళీ భర్తతో చెప్పింది అంతా విని మండి పడ్డాడు లక్ష్మీరావు. "నువ్వే కారణం" దానికి అంటూ.

కారణం నేనా?" నమ్మలేనట్టుగా చూసి అర్థం కానట్టు తెల్లబోయింది.

"నువ్వే. ముమ్మాటికీ నువ్వే" మన్మథుణ్ణి భస్మం చేసిన సమయంలో త్రినేత్రు డెలా ఉన్నాడో తెలియకపోయినా ఇప్పు డీ సమయంలో వూహించుకోగలిగింది సావిత్రి.


ఎలాగో ధైర్యం కూడగట్టుకుని తడబడుతూ అంది "వాడు మంచి పన్లు చెయ్యాలని, మంచి పేరు తెచ్చుకోవాలనీ దేవుణ్ణి ప్రార్థిస్తానుగానీ ఇలా దొంగతనం నేర్చుకోవాలని కోరుకుంటానా?"

"ఊరికే దేవుణ్ణి ప్రార్థిస్తే అవుతుందా?" అప్రయత్నంగా పైకే పలికా యీ మాటలు లక్ష్మీరావు పెదాలు.

ఆ మాట వినసొట్టె అంది సావిత్రి "రోడ్డు మీద ఏవి పడితే అవి కొనుక్కు తిని ఎక్కడలేని రోగాలు తెచ్చుకుంటాడేమో అని, పదిమందితో వెళ్తే చెడిపోతాడేమోనని ఇంట్లో ఉన్నా, బయట ఉన్నా వాడిమీదే నా మనసుంటుందే అటువంటిది.." గొంతు జీరబోయి మాట్లాడలేకపోయింది సావిత్రి. కన్నీళ్ళు చెంపల్ని తడుపుతున్నాయి. మెల్లిగా పమిట చెంగుతో కళ్ళు తుడుచుకుంటూ నుంచుండి పోయింది

"నీలో ఒక లోపం ఉంది నాకు బాగా తెలుసు" కోపం అంతా ఎక్కడికి పోయిందో మరి. చాలా మెల్లిగా, అతి మృదువుగా అనాటున్నాడు లక్ష్మీ రావు.

ఒక నిముషం ఆగి మళ్ళీ చిరునవ్వు నవ్వుతూ అన్నాడు "నేను చిన్నప్పుడు బడికెళ్ళకుండా ఎప్పుడూ గాలి పటా లెగరేస్తూ ఉండేవాణ్ణి. అసలొకవేళ నీ కా సంగతి తొమ్మిదేళ్ళ క్రిందట తెలిసుంటే ఇప్పుడీ ఇంట్లో ఉండేదానివికాదా? నే నిలా ఎందుకంటున్నానో నీ కీ పాటి కర్థమయ్యే



నిజం

[illegible] కిటికీ దగ్గరకెళ్ళి బయటికి చూస్తూ నిల్చున్నాడు.

ఆలోచించడానికి ప్రయత్నిస్తున్న సావిత్రి వంక వెనక్కి తిరిగి ఒకసారి చూసి అన్నాడు. "నువ్వనుకునే దేమిటో నే నర్థం చేసుకున్నాను. గొప్పవాళ్ళ పిల్లలు గాలిపటాలు ఎగరెయ్యడమేమిటి చక్కగా ఏ క్రికెట్టో, రింగో ఆడటం నేర్చుకోక అని నువ్వనుకుంటావు. ఏవో అటువంటి ఆటలే ఆడాలని నీ ఉద్దేశ్యం. అందులో తప్పుందని నేననను. కానీ గాలిపటాలు ఎగరేస్తే కూడా ఏమీ తప్పు లేదనే నేను చెప్పేది. నీకటువంటివాటిమీద చిన్న చూపు అది మన గొప్పకి, పరువుకి భంగం అనుకుంటావు. అందుకే ఆరోజు వాణ్ణి నువ్వు గాలిపటం కొనుక్కో నివ్వలేదు అవునా కాదా?"

ఏం మాట్లాడాలో తెలియలేదు సావిత్రికి ఆ మాటలర్థం అయి లేకదా తనేమన్నా మాట్లాడటం!

"వాడెదురుగుండా నిన్ను కాదని నేను డబ్బు లివ్వడం ఎందుకని వూరుకున్నాను. నీలో మార్పు కోసం ఎదురు చూద్దామనుకున్నాను. వాడు రోజా మాజిక్కేదో చూడ్డానికి వెళ్తాననడం, నువ్వు వద్దనడం కూడా విన్నాను. అప్పుడు కూడా నేనేం మాట్లాడలేదు. విని వూరుకున్నాను తప్ప. నువ్వు వాడితో ఏమన్నావప్పుడు?"

తలెత్తి చూడలేకపోయింది సావిత్రి.

"అలాంటివాటికి మనం వెళ్ళకూడదన్నావు గుర్తుందా? అంటే నీ ఉద్దేశ్యం 'మనం గొప్ప వాళ్ళం. అలాంటి రెండణాలకే చూపించే మాజిక్కులు బీదవాళ్ళకోసం వాళ్ళే చూస్తారు మనం చూడటం ఏమిటి"ని కదూ! దానికి వాడెళ్ళాడంటే నీకు నామర్దా అనిపిస్తుంది అవునా? కానీ నువ్వొకటి మర్చిపోయినట్టున్నావు వాడు చిన్నవాడు. గొప్ప, బీద అనే భేదాలు వాడికిలేవు. తెలియవు కూడా. గోపీతో ఎంత సరదాగా, సంతోషంగా ఆడతాడో, గుడిసెలోఉండే రంగడితో కూడా అంత సరదాగానూ ఆడగలడు వాడు"

ఇంక నిల్చోలేక రెండు చేతుల్లోనూ ముఖం దాచుకుని ప్రక్కనేఉన్న కుర్చీలో వాలిపోయింది సావిత్రి.

"ఏడుస్తున్నావా? పర్వాలేదు నువ్వు చేస్తున్న తప్పు కొంతమాత్రం కన్నీళ్ళు కారచ్చు" నవ్వగలిగాడు లక్ష్మణరావు.

"గొప్ప, బీద తారతమ్యంలేని వాడికి నువ్వు అటువంటి రెండు జాతులున్నాయని నమ్మకం కలిగించి ఆ రెండింటినీ వాడి మనస్సులో వేరు వేరు అరల్లో బిగించడానికి ప్రయత్నిస్తున్నావు. కాదనగలవా? నువ్వేడవాలని కాదు నేనిదంతా చెప్తున్నది. నీ లోపం ఏమిటో తెలుసుకుంటావని. ఒకసారి రంగడు తను మట్టితో చేసిన బొమ్మొకటి చూపిస్తానని మురళిని వాళ్ళింటికి రమ్మన్నాడు నీకు జ్ఞాపకం ఉండే ఉంటుంది మురళి వెళ్ళబోతుంటే నువ్వు వద్దన్నావు. ఆ బొమ్మ రంగడిని మనింటికే తీసుకొచ్చి మురళికి చూపించమన్నావు. రంగడు తెచ్చాడనుకో. కానీ నువ్వప్పుడు మురళికి నూరిపోసిన హితబోధ నేను మర్చిపోలేదు."

చల్లని గాలి కిటికీలోంచి వచ్చి తాకుతున్నా సావిత్రి ముఖంమీద స్వేద బిందువులు ఆరట్లేదు. ఎంత తుడుచుకున్నా కన్నీరు కూడా స్రవించడం ఆగట్లేదు. వణికే కంఠంతో అంది "వద్దు ఇంకేం చెప్పద్దు. నాకేం చెప్పద్దు"

"కాదు. నన్ను చెప్పనీ. నీ లోపం ఏమిటో ఇవాళ నీకు పూర్తిగా తెలియాలి. వంట చెయ్యాలని తొందరా? పర్వాలేదులే. ఓ పూట భోజనం లేకపోయినా ఏమీ ప్రమాదంలేదు కానీ సమయం వచ్చినప్పుడు మనలోఉన్న లోపాలు తెల్సుకుని దిద్దుకోకపోతే ముందు ముందు పెద్ద ఆపదలో చిక్కుపడతాం"

రెండు క్షణాలు మౌనం వహించి మళ్ళీ అన్నాడు లక్ష్మణరావ్.

"నువ్వారోజు మురళి, 'రంగడింటి కెందు కెళ్ళకూడదమ్మా' అనడిగినప్పుడు "వాళ్ళమ్మ మనింట్లో పని చేస్తుంది కదురా? పని చేసే వాళ్ళింటికి మనం వెళ్ళడమేంటి? ఎవరైనా నవ్వరూ? ఛీ. వెళ్ళకూడదని చెప్పావు అప్పటినించీ వాడసలు రంగడితో సరిగ్గా మాట్లాడ్డమే మానేశాడు నువ్వు వాణ్ణి ప్రేమించవలసిన దానికన్నా ఎక్కువే ప్రేమిస్తున్నావు నాకు తెల్సు. కానీ ఆ ప్రేమ, గారాబం ఇస్తున్న మనసిక వెల్తురులో, నువ్వు వాణ్ణి పూలబాటమీదుగానే పంపుతున్నాననుకొని ముళ్ళబాటలోకి తోస్తున్నావు అది నీకు తెలియట్లేదు నలుగుర్లోకీవెళ్తే వాడు నలిగిపోతాడని భయం నీకు. అకారణం కూడా ఉందిగా ఆరోజు వాణ్ణి మాజిక్కు చూడటానికి పంపించకపోవడానికి? వాడి సంగతి తెలిసి కూడా నువ్వు డబ్బు లెప్పుడూ ఇవ్వట్లేదు వాడికి క్లాస్‌లో అందరూ తెచ్చుకుంటూ ఉంటే వాడికి చిన్నతనంగా ఉండి ఉంటుంది. నిన్నడిగితే ఎలాగూ ఇవ్వవని తెల్సిపోయింది అందుకే చెప్పకుండా తీసుకోవడం అలవాటు చేసుకున్నాడు. మన కెలాగో లేకపోతే పోనీ ఏదో అనుకోవచ్చు. ఉండి కూడా వాడలాంటి పనికి అలవాటు పడ్డాడంటే కారణం నువ్వు కాదా? పెద్దయ్యాక కూడా వాడీ అలవాటు మానుకోలేక ఇంట్లోనేకాక బయట కూడా చేస్తుంటే అప్పుడు తెలుస్తుంది నీకు. ... రేపు వాళ్ళ మేస్టారు క్లాస్ పిల్లలందర్నీ ఎక్కడికో తీసికెళ్తారని చెప్పాడుకదూ! డబ్బులేవన్నా కావాలంటే ఇచ్చి తప్పకుండా పంపించు వాణ్ణి రేపు" చెప్పులు తొడుక్కుని గబగబా బయటికి వెళ్ళిపోయాడు లక్ష్మణరావ్.

*　　*　　*

ఆ రాత్రి మురళిని గురించీ, దొంగతనం గురించీ ఆలోచిస్తూ పడుకుంది సావిత్రి.

"అమ్మా! మరే! మా మాస్టారు రేపు మా అందర్నీ ఒక తోటకి తీసికెళ్తున్నారమ్మా పొద్దున్న ఏడున్నరకి స్కూల్ దగ్గరకి అందర్నీ వచ్చెయ్యమన్నారు అన్నం తినేది కూడా తోటలోనే. అక్కడ బోల్నన్నాటలాడుకుంటాం. అక్కడే యేం చేశామో, ఏం చూశామో అన్నీ మా పుస్తకాల్లో రాయాల్ట కూడా నమ్మా మళ్ళీ సాయంత్రం చల్లబడ్డాక వచ్చేస్తాం"

"ఎంతదూరం ఉంటుందో ఏమో?" ఇష్టం లేనట్టుగా మొహం పెట్టింది సావిత్రి

"మైలు దూరంకంటె కొంచెం ఎక్కువటమ్మా అంతే!"

"మైలు దూరం నువ్వు నడవలేవు"

"నేను నడవగలనమ్మా" అందరూ లైన్లు కట్టి నడుస్తున్నట్టు కళ్ళముందు కనిపించింది మురళికి అప్పుడే వెళ్ళిపోయినట్టే సంబరపడి పోతున్నాడు

"వాళ్ళిష్టం వచ్చినట్టు తిప్పుతారు. మళ్ళీ తర్వాత నాల్రోజులు పడకేస్తావు ఎందుకొచ్చిన గొడవ హాయిగా ఇంట్లోనే ఆడుకో."


డబ్బులేం తీసుకు రమ్మన్లేదు కాబట్టి తప్పకుండా పంపిస్తుందనే అనుకున్నాడుగానీ ఇలా అంటుందనుకోలేదు మురళి

"రేపు వాడిని వెళ్ళనివ్వకూడదూ?" లక్ష్మణరావ్ కలగ జేసుకున్నాడు

"వెళ్ళడమంటే మాటలా? ఎన్ని మైళ్ళు తిరగాలో ఏమో?"

"వాడొక్కడే వెళ్తున్నాడా ఏమన్నానా? పిల్లలందరూ కలిసి వెళ్తున్నప్పుడు ఆ సరదాలో వాడికి కాళ్ళు నెప్పులూ ఉండవు, ఏవీ ఉండవు ఒకవేళ ఇంటికొచ్చింతర్వాత కాళ్ళు నెప్పులన్నాగానీ సరదాగా తిరిగిందానిముందు వాడికదెక్కువనిపించదు. వాడి కిష్టంగా ఉన్నప్పుడు పంపించడానికి మనదేం పోయింది?"

ఆ [illegible]



ఒక్కడే నడిచి వెళ్ళిపోయాడు మురళి.

ఏడుస్తూ చెట్టుకింద కూర్చున్నాడు.

కొంతసేపటికి ఉలిక్కిపడి మెలిక్కి తిరిగి చూశాడు భుజంమీద ఎవరిదో చెయ్యి పడేసరికి.

నల్లగా, బలంగా ఉన్న ముగ్గురు మనుషుల్ని చూసి వణికిపోయాడు.

"భయం లేదులే బాబూ! ఎవరు నువ్వు"

"నాపేరు మురళి!"

"ఇక్కడ కూర్చున్నావెందుకని?"

"మేమెవరో తెల్సా? దొంగలం"

"నీ కెవరూ లేరా?"

ఏడుపాగలేదు మురళికి.

"ఎవరూలేరుగావు(న్నా. మనో తీసి కెళ్దాం."

"మాతో వస్తావా?"

బలవంతాన ఏడుపాపుకుని మెల్లిగా అన్నాడు. "నాకు దొంగతనం చెయ్యడంవచ్చు దొంగలంటే నా కిష్టం. అమ్మెపి ఇవ్వదుగా. మనవే తీసేసుకో వచ్చుకదూ!"

"మంచి ఉషారైనవాడే!"

"ఔను. తీసుకుపోదాం. పనికొస్తాడు"

"వద్దు మా బాబుని తీసికెళ్ళద్దు తీసికెళ్ళద్దు" వణుకుతున్న చేతుల్తో గట్టిగా పట్టుకుంది సావిత్రి మురళిని.

ఇంకా గుండెల్లో దడ తగ్గకముందే మెళకువ వచ్చింది.

భయంతో అదురుతున్న పెదాలు "మురళీ.... మురళీ" అంటున్నాయి సన్నగా. కళ్ళు తెరిచి చూచేసరికి పక్కనే హాయిగా నిద్రపోతున్న మురళి కనిపించాడు సావిత్రికి తనకి వచ్చింది కల అని తెల్సుకుని బరువుగా నిట్టూర్చి 'పట్టి కలకాదు— పీడ కల' అనుకుంది మెల్లిగా

మురళిమీద వేసిఉన్న చేతులింకా కల గురించిన భయంతో వణుకుతూనే ఉన్నాయి. "తప్పకుండా నిన్ను రేపు తోటకి పంపిస్తానురా. నిజంగా పంపిస్తాను మంచివాడివికదూ నువ్వు నువ్వు దొంగల్లో చేరవు ఛి. ఛీ. నీకు దొంగతనం ఇష్టంలేదు కదూ! మంచివాడివి నువ్వు నాకు తెల్సు. గాలిపటం కొనుక్కోడానికి కూడా రేపు డబ్బు లిస్తాను నువ్వొకటి కొనుక్కొని రంగడి క్కూడా కొనిపెట్టాలి తెల్సా నీకంటే రంగడు ఒక తరగతి చిన్నకదూ. పాపం వాడికి లెక్కలు సరిగ్గా రావుట. కూడికలూ, గుణింతాలూ నీకు బాగా వచ్చుగా వాడికి చెప్తూ ఉండు అప్పుడప్పుడు వాడిచేత ఎక్కాలు కూడా రోజూ అప్పచెప్పించుకో వాడితో మాట్లాడటం మానేశావా? ఎందుకూ? నామూలానేకదూ!" తన మాటలు మురళి వింటున్నట్టే చెప్తోంది సావిత్రి

"ఇంక రేపటినుంచి నువ్వు మంచివాడివవుతావు మురళీ కాదు కాదు. నేను మంచిదాన్నవుతాను. ముందు నేను మంచి దాన్నయితేనేగా నువ్వు మంచి వాడివయ్యేది. నిజంకదూ!"

నిద్రలో 'ఊఁ' అన్నాడు మురళి. ★



ముల్లా నసిరుద్దీన్ కథలు

ప్రతిఫలం

మహీధర్ నళినీమోహన్

ఆ ఏడాది ముల్లా నసిరుద్దీన్ దొడ్లోవున్న అత్తిచెట్టు విరగ కాచింది. వాటిని రాజుకి బహుమతి ఇవ్వాలనుకొన్నాడు. తట్టనిండా కోసుకొని తైమూర్ కోటకి వెళ్లేడు.

ద్వారం వద్ద రాజభటులు ముల్లాని ఆపేసేరు. ఆయన చేతిలో బుట్ట లాక్కొని అత్తిపళ్ళు తలా నాలుగు తినేశారు. చేయగలదేమీ లేక ముల్లా గుమ్మంలోనే చదికిలబడిపోయాడు.

ఈ లోపున కొందరు దొంగల్ని పట్టుకొని కొందరు రాజభటులు అక్కడికి వచ్చేరు. బందిఖానా కోటలో వుంది. ఆ దొంగల్ని లోపలికి తీసుకు వెళ్ళబోయే ముందు వాళ్ళని లెక్కవేశారు చూస్తే ఒకడు తక్కువైనట్లు తేలింది. దారిని వస్తూండగా ఒకడు రాజభటుల కన్నుగప్పి తప్పించుకపోయాడన్న మాట. రాజభటులు హడలిపోయారు. దొంగని తప్పించుకుపోనిచ్చినందుకు తైమూర్ పీకతీసేస్తాడని భయపడ్డారు. గుమ్మంలో కూర్చునివున్న ముల్లాని జతపరచి ఆ సంఖ్య పూర్తి చేశారు. తీసుకుపోయి అందరినీ ఖైదులో పడేశారు.

ముల్లా మొర్రో అంటే వినిపించుకొనేవాళ్ళెవరు? అలాగే రోజులూ, వారాలూ గడిచిపోయాయి. ముల్లా ఖైదులోనే మగ్గిపోతున్నాడు.

ఓ రోజున రాజు తైమూర్ ఖైదు చూడడానికి వచ్చేడు. ముల్లాని గుర్తుపట్టేడు.

"ఏం నేరం చేసేవయ్యా ఇక్కడున్నావు?" అని ప్రశ్నించేడు.

తైమూరు జరిగిందంతా విని వెంటనే ఆయన్ని విడిపించేడు.

"నువ్వు తెచ్చిన అత్తిపళ్ళు అద్భుతంగా వున్నాయి. నీకు ఏం బహుమానం ఇయ్యమంటావో చెప్పు."- అన్నాడు.

ముల్లా చాలా వినయంగా నమస్కరించేడు.

"ప్రభువులు దీర్ఘకాలం సుఖంగా వుండాలి. అంతకన్న కావలసిందేమిటి? ఇప్పటికే మీ వలన మహోపకారం పొందేను. ఇంకా అడగడానికి సిగ్గువేస్తూంది. అయినా ప్రభువుల ఆజ్ఞను తీసెయ్యలేను. పదునైన మంచిగొడ్డలి ఒకటి ఇప్పించండి. చాలు."

తైమూర్ ఆశ్చర్యపడ్డాడు.

"గొడ్డలా? ఎందుకు?"

"గొడ్డలే దేవరా! ఇం! ఇల్లాంటి ప్రమాదంలో పడకుండ ఆ అత్తిచెట్టుని కొట్టేస్తా."

అపస్వరం

మూలం త్రివేణి

అనువాదం శర్వాణి

జ రి గి న క థ

పసితనంలోనే కన్నవారికి దూరమైన మీర, పెదనాన్న కృష్ణయ్యగారింట్లో పెరిగి పెద్ద దవుతుంది. గోపీ అన్నయ్యలాగా తను కూడా డాక్టర్ చదవాలని కలలు కంటుంది. కానీ ఆ కలలు ఫలించకుండా శాముతో మీర వివాహం జరిగిపోతుంది. మనస్సులోని డాక్టరవాలన్న కోర్కె తను ఇంటర్ ఫస్ట్ క్లాసులో పాసయిందని తెలియగానే బలవత్తరమౌతుంది. ఆ కోర్కెను భర్తతో చెప్పినా ఫలితం లేనందున గతాన్ని కొంత మరవచ్చు ననే వుూహతో పల్లె స్త్రీలకు విద్యాబోధన చేయాలని సంకల్పిస్తుంది. కానీ, అదీ నెలరోజులైనా సరిగా నడవక మూలపడుతుంది. మీరను చూడ్డానికి కొచ్చిన స్నేహితురాళ్ళు పల్లె వాతావరణానికి మురిసి పోతారు. శాము ప్రవర్తన వలన మీరకు అతనిమీద విపరీతమైన ద్వేషభావం కలుగుతుంది. కాని అతనిలో కొంత మంచితనాన్ని కూడా చూస్తుంది మీర. పిల్లలంటే తనకున్న అయిష్టాన్ని తెలియజేస్తుంది.

13

నుబ్బారావుగారి భార్య కావేరమ్మకు తాము ధనవంతులన్న గర్వం ఎక్కువ. మీర వాళ్ళధోరణికి తగ్గటుగా పెద్ద జరీఅంచుగల బాదామీ కలర్ కంచి పట్టుచీర కట్టుకుంది కమలమ్మగారు ఆ చీరనుచూసి ఆశ్చర్యంతో

"ఈ చీరెపుడు కొన్నావ్ మీరా?" అనడిగారు

"ఆయన బెంగుళూరు వెళ్ళినపుడు తెచ్చారు"

"ఫరవాలేదే. శామణ్ణ మంచి చీరలే ఎన్ను కుంటాడు. వెలెంత?"

"రెండువందలట."

అంత ఖరీ చీర కట్టుకున్న మీరతో సాదా చీరతో బయలు దేరటానికి ఒక్క నిమిషం బాధ పడ్డారు కమలమ్మగారు. అసూయ తొంగిచూసింది. మరుక్షణమే "ఛ, మీర నేను పెంచి పెద్ద చేసిన పిల్ల. అది మంచి గుడ్డలు కట్టుకుంటే చూసి సంతోష పడాలిగాని..." అని తమ్ము తామే సమాధాన పరచుకొన్నారు.

వరండాలో కూర్చొని అల్లరి చేస్తున్న కిశోర్‌ని ముద్దులాడుతూ, పుస్తకంలోని పేజీలను తిర గేస్తున్న నర్మద మీరను చూసి "రండి రండి" అని ఆహ్వానించింది.

కొత్తవారి రాకతో కిశోర్ ఒక్క క్షణం తెల్లబోయినట్లుగా నించున్నాడు. కమలమ్మగారిని గుర్తుపట్టి వెంటనే పరిగెత్తుకుంటూ వచ్చి, "బామ్మా" అంటూ ఆమె కాళ్ళకు పెనవేసుకున్నాడు కమలమ్మ గారు కిశోర్‌ని ఎత్తుకుని ముద్దులాడుతూ "అత్తయ్యరా" అంటూ మీరను చూపించారు. ఇంతకు మునుపు తను చూసినప్పుడు ఎర్రగా మాంసపు ముద్దలాఉన్న బిడ్డ ఇపుడు మూర్తీభవించిన ముగ్ధత్వంతో ముద్దొస్తూ ఉండటంచూసి ఆశ్చర్యపోయింది మీర. "రా బాబు" అంటూ చేతులు చాచింది.

"ఊహూ" అంటూ కమలమ్మగారి భుజం మీద తల దాచుకున్నాడు కిశోర్.

"ఇంకా కొత్త. కాస్త పాతపడనీ, తరువాత నీ పని చెపుతాడు" అన్నారు కమలమ్మగారు.

అంతలో రాధవచ్చి "లోపలికి రండత్తయ్యా. రా మీరా. అప్పుడే ఈ కొంప మిమ్మల్ని పిలవేశా డన్నమాట." అంది.

"నీకు పంట్లో కులాసాగా ఉందామ్మాయ్"

"ఊఁ"

లోపల ఏదో పని చేసుకుంటూన్న కావేరమ్మ గారు, త్వర త్వరగా చేతులు కడుక్కుని బయటికి వచ్చి "రండి రండి" అన్నారు. మీరనుచూసి "పెళ్ళిలో ఇంతున్న పిల్ల ఎంతయిం దిపుడు. మా నర్మద చెప్పిందమ్మాయ్. మీ ఇంట్లో చాలా బాగా చూశారట. అక్కడనుండి వచ్చాక పెల రోజులదాకా అదే మాట మా నర్మదకు ....."ఏ నర్మదా ఎక్కడున్నావే ఇలారా."

"వస్తున్నా ఆగమ్మా కాస్త" లోపలనుండే బదులు చెప్పింది నర్మద. కావేరమ్మగారు మీరకు చేస్తున్న మర్యాదలను కమలమ్మగారు కూడా గమనించారు. చిన్నప్పుడు పరికిణీలు కట్టుకొని నర్మదతో ఆడుకోటాని వస్తూన్న అల్లరిపిల్ల ఇప్పుడో పెద్ద జమీందారు భార్యగా తను ఇంట్లో అడుగు పెట్టడం గొప్పగా ఉందావిడకు

చిన్నప్పుడు నర్మదతో ఆడుకోటానికి వెళ్ళి నప్పుడు తనవేపు కన్నెత్తి చూడని కావేరమ్మగారు ఇప్పుడు తనను ఎంతో ఆదరాభిమానాల్తో పలుకరిస్తూండటం గమనించి మీర 'ఈలోకంలో డబ్బుకున్న స్థానం దేనికీలేదు' అనుకుంది మనసులోనే.

నర్మద, ఒక పళ్ళెంలో చక్కిలాలు, రెండు గ్లాసుల కాఫీ తెచ్చి వారి ముందుంచింది.

"ఏమిటే నర్మదా, నాకీ మర్యాదలన్నీను"

"మీ ఇంట్లో నువ్వు చేసినంతగా చెయ్యలేం గాని తీసుకో"

మీర రాత్రి ఎనిమిదింటిదాకా వారింట్లోనే కబుర్లు చెప్పుకుంటూ కూర్చుంది.

పెదనాన్న ఇంట్లో మీరకు అన్ని విధాలా అనుకూలంగానే ఉంది. కమలమ్మగారు కూతురిచేత ఏ పనులూ చేయించేవారుకాదు. మీర కోరిన వంటలు, ఫలహారాలు వెంటనే చేసి పెట్టేవారు. శ్రీపాదు కాలేజి లైబ్రరీనుండి కన్నడం, ఇంగ్లీషు నవలలు తెచ్చి పెడుతూండేవాడు. శామునుండి తప్పక వారాని కో ఉత్తరం వచ్చేది. ఎక్కువ చదువు లేకపోయినా, రసవత్తరంగా ఉత్తరాలు రాసే శాము రసికత్వాన్ని మెచ్చుకునేది మీర.

గోవిందుడి పెళ్ళి ముహూర్తాని కెక్కడ రాధకు పురుడొస్తుందోనని బెంగ పెట్టుకున్న కమలమ్మ గారిని, మనవరాలు పుట్టిందన్న వార్త సమాధాన పరిచింది. కూతురి బారసాలకు గోపాల్ రాలేదు. తమ్ముడి పెళ్ళికోసం, శలవు అట్టే పెట్టుకున్నాడు. గోవిందు పెళ్ళికి ముందు రోజున శాము వచ్చాడు. అదేరోజు సాయంత్రం గోపాల్ దిగాడు. ఇల్లు చుట్టాలతో నిండి, సందడిగా ఉంది.

మీర, గోపాలం అన్నయ్యని శాముకు పరిచయం చేసింది. శాము సంకోచంతో, "మీపరిచయం అవటం చాలా సంతోషంగా ఉందండి" అన్నాడు.

గోపాల్ తన స్నేహమయమైన ఒక్క చిరునవ్వుతోనే శాము హృదయాన్ని ఆకర్షించాడు. గోపాల్ శాము రూపాన్ని, మాటల్లోని మొరటుతనాన్ని, దాని వెనుక దాగిన సరళతను, మృదుత్వాన్ని మెచ్చుకున్నాడు.

మీర ఎదుట శామును "నీ భర్త పెర్ఫెక్ట్ జెంటిల్మన్" అని పొగడాడు. గోవిందుడి పెళ్ళి నిర్విఘ్నంగా నెరవేరింది. నూతన వధు కరుణ, మీర వెనువెంటనే స్నేహితు లయ్యారు. రెండు రోజుల్లో విడిదినుండి పరివార సమేతంగా తమ ఇంటికి మరలి వచ్చారు కృష్ణయ్యగారు.

పెళ్ళయిన మరునటిరోజే శాము పల్లెకు వెళ్ళి పోతా నన్నాడు.

"అప్పుడే ఏం తొందరయ్యా. గోపాలం కూడా వచ్చాడా. అందరూ ఒకచోట కలవటమే అరుదు. ఇంకెప్పుడు ఇలా కలుస్తామో ఏమో. ఈ నాలుగు రోజులూ ఉండి వెడుదుగాని" అన్నారు కృష్ణయ్యగారు. శాము ఒప్పుకున్నాడు.

మీర, గోపాల్ ఇంగ్లీషు సినిమాలంటే మోజు పడేవారు స్త్రీలు అర్ధనగ్నంగా నృత్యం చేస్తూంటే అసహ్యం వేసేది, శాముకు ఇలాంటి సినిమాలను ఎందుకంత ఇష్టపడి చూస్తారో అర్థమయ్యేది కాదతనికి. మీరకోసం కాకపోయినా, గోపాలంతో రానని చెప్పలేక వాళ్ళతో కలసి వో రెండు ఇంగ్లీషు సినిమాలకు వెళ్ళొచ్చాడు శాము.

గోపాల్ శలవు అయిపోగానే బొంబాయికి ప్రయాణమయ్యాడు. వెళ్ళేముందు మీరతో,

"మీరా నువ్వు పెద్దదాని వయ్యావు నీ జడ పట్టుకొని లాగటానికి వీలులేదిపుడు కాని, ఈ సారి వచ్చేసరికి నీ కూతురి జడ దొరుకుతుంది, నా చేతికి. మా కిశోరే నీ అల్లుడు ఇప్పటినుంచి మర్యాదగా చూస్తుండు వాడిని" అని హాస్యం చేశాడు. "నేనూ వస్తా"నని ఏడుస్తున్న కిశోరుని "హాస్పిటల్‌కు వెళ్ళొస్తారా బుజ్జీ" అని మరిపించి వెళ్ళాడు.

ఒకవారం గడిచేసరికి రాముకు పెళ్ళి వదిలి తిన్నే ఏళ్ళయినట్లనిపించింది ఇహ ఉండలేక పోయాడు. కృష్ణయ్యగారి అనుమతి పొంది, వెళ్ళి పోయ్యాడు.

రాము వెళ్ళిన మరునాడే మీర తలనొప్పి, జ్వరాలతో మంచం పట్టింది. కృష్ణయ్యగారు, గోపాల్‌మీద కోపంతో,

"ఏడికేం తెలీదు. మీరను వెంట పెట్టుకొని ఒకటే తిరగటం. అలసటకాదా మరి ఒట్టి మనిషి కూడా కాదు. జ్వరం రాక ఏమవుతుంది" అని చిందులు త్రొక్కారు. దగ్గరగానున్న డాక్టరును పిలిచి చూపించారు.

ఆయన లేడీ డాక్టరుకు చూపించటం మంచిది సలహా ఇచ్చారు.

కమలమ్మగారు మీరను తీసుకొని చెలువాంబా ్రటలుకు వెళ్ళారు. ఉదయం ఎనిమిదింటికి తాగి బయలుదేరితే డాక్టరుని చూడటానికి ండయింది. ఆసుపత్రి వరాండాలో వేసిన లమీద కడుపుతోనున్న ఆడవారు పాలిపోయిన హాలతో కూర్చున్నారు. గర్భపాతంవల్ల నీర ఏన స్త్రీలనుండి నెలలు నిండిన స్త్రీల వరకు రకాలవారూ ఉన్నా రక్కడ.

వారి దైన్యావస్థనుచూసి, ఆడ్రబతుకుపైనే క కలిగింది మీరకు.

పట్టు చీర కట్టుకుని మోకాలిదాకా తెల్లటి ు వేసుకొని, స్టెతస్కోపు మెడలో వేసుకొని ్టి ఖాద్సులతో వెడుతున్న లేడీ డాక్టర్లను సి మీరహృదయంలో వెనుకటి ఆకాంక్ష భూతంలా కి లేచింది. తనకూ అదృష్టం ఉండి టే ఇక్కడే వారితోటి డాక్టర్రై ఉండేది తనకా అదృష్టం లేదన్న తలంపుతో ఆమె కళ్ళల్లో నీరు తిరిగాయి.

తెల్ల చీర కట్టుకున్న నల్లటి నర్సు బయటికి వచ్చి "నెం. 151" అని పిలవగానే మీరలేచి గదిలోకి వెళ్ళింది. మీర వెంబడే కమలమ్మగారూ వెళ్ళారు.

మెడికల్ ఆఫీసర్ మీరను పరీక్షించారు ఆమె మొహం కోపంతో కందగడ్డయింది. పెట్టు కున్న అద్దాలుతీసి, తుడిచి మళ్ళీ పెట్టుకున్నారు కొంచం కోపంతో.

"నువ్వు రావటం ఇదే మొదటిసారి కదూ?" అన్నారు.

మీర ఆమె తలలోని తెలుపు మిశ్రితమైన నల్లటి వెంట్రుకలువేపు చూస్తూ "ఔను" అంది.

"ఆరోనెల వచ్చిందికదా! ఇంతవరకు రాక పోవటమేం?" అంటూ కమలమ్మగారివేపు తిరిగి

"మీ అమ్మాయా?" అన్నారు.

"అవును"

డాక్టర్ కోపంతో "అమ్మాయిని ఇప్పుడు ఇంటికి తీసుకెళ్ళకండి. ఇక్కడే వో పదిహేనురోజు లుండాలి. కాన్పు మామూలుగా అవదు. 'డయ లేషన్'కు చోటులేదు. ఆపరేషన్‌చేసి బిడ్డను తీయాలి" అన్నారు.

డాక్టర్ మాట విని భయంతో మీర మొహం తెల్లబడింది. పెదవులు వణికాయి డాక్టరది గమ నించి మృదువుగా

'నువ్వేం భయపడకమ్మా. ఆపరేషన్ చాలా సులువు. నువ్వు పురిటి నొప్పులు కూడా అనుభ వించక్కర్లేదు. నొప్పులు ప్రారంభ మవగానే తెలివి తప్పించి ఆపరేషన్ చేసేస్తాం" అని చెప్పి ఇంజ క్షన్, టానిక్కులు రాసిచ్చారు.

నర్సు, మీరను స్పెషల్ వార్డుకు తీసుకెళ్ళింది.

కమలమ్మగారికోసం ఎదురుచూస్తూ కూర్చు న్నారు కృష్ణయ్యగారు. ఆమె రాగానే, గాబరాతో డాక్టరు చెప్పిన విషయాలన్నీ భర్తతో చెప్పారు.

"ఈ కాలం పిల్లలకు వంట్లో సత్తువన్న మాటే ఉండదు. మా కాలంలో అంతా ఈ డాక్టర్లే ఉన్నారా? ఏడెనిమిది మంది పిల్లల్ని కనేవారుకారా? ఇప్పటి పిల్లల శరీరమంతా పాడు చదువుతో చచ్చు బడిపోయింది" అని గొణిగారావిడ.

ఆపరేషన్ అనగానే గుండె గభీల్‌మంది కృష్ణయ్య గారికి.

"ఇదేం గ్రహచారం దాపరించిందిరా దేముడా" అనుకుంటూ "ముందు వెళ్ళి దేము డెదుట నేతి దీపాలు వెలిగించు" అని చెప్పారు. కమలమ్మ గారు చేతులు కడుక్కొని దేముడిముందు నేతి దీపాలు వెలిగించి దణ్ణం పెట్టుకున్నారు.

కృష్ణయ్యగారు, భార్య రావటం ఆలస్యమవు తుందేమోనని అన్నముూ చారు వండి ఉంచారు.

"కమలా, క్యారియర్లో అన్న మిస్తావా ఆసు పత్రికి వెళ్ళివస్తాను"

"ఊ ఆలాగే మీర పెట్టె తాళం చెవి ఇచ్చింది. ఏభై రూపాయలు తీసుకెళ్ళి ఇంజక్షన్లు అవి తెచ్చి పెట్టండి" అంటూ కమ్మలమ్మగారు మీర పెట్టె తెరచి ఏభై రూపాయలు తీసుకొని మళ్ళీ పెట్టె తాళం వేసేశారు.

కృష్ణయ్యగారు నర్సులను అడిగి, మీర ఉన్న వార్డు కనుక్కొని లోపలికి వెళ్ళారు. పడకమీద కూర్చున్న మీర కృష్ణయ్యగారు భోజనం తేవటం చూసి,



"పెదనాన్నా, ఇంకా రెండు రోజులు ఆగ్నిం తివొద్దన్నారు డాక్టరు" అంది.

"అయితే మరేం తీసుకుంటావ్?"

"పాలు బ్రెడ్డు ఇక్కడే ఇస్తారు. పళ్ళు తినొచ్చట. డబ్బు తెచ్చారా?"

"ఆఁ తెచ్చానమ్మా."

మీర, డాక్టరు రాసిచ్చిన చీటి కృష్ణయ్యగారి కిచ్చి "ఈ ఇంజక్షన్లు బత్తాయి పళ్ళు తెచ్చి పెట్టండి.....అలాగే వచ్చే టప్పుడు కాస్త పేపరు, కలం, కవరు తీసుకురాండి. ఆయనకు ఉత్తరం రాయాలి"

మీర వుత్తరం అందిన మరునాటిరోజే ఆత్రుతతో పరుగెత్తుకొంటూ వచ్చాడు శాము ఇంటికి కూడా వెళ్ళకుండా, స్టేషన్ నుండి తిన్నగా ఆస్పత్రికే వచ్చాడు. మీరవున్న వార్డు వెతుక్కొని వచ్చే సరికి, మంచంమీద కూర్చుని పండువలచి తింటూంది, మీర. నర్సు మీర దగ్గరనుంచొని, ఒకటే కబుర్లు చెప్పేస్తోంది. శాము లోపలికి రాగానే, మాట ఆపేసి, అతని వేపేచూస్తూ బయటికి వెళ్ళిపోయింది.

మీర అతని ముఖంలోని ఆంగారును చూసి నవ్వింది. శాము కుర్చీని మంచం దగ్గరికి లాక్కొని కూర్చుంటూ,

"ఎలా ఉన్నావు, మీరా" అని అడిగాడు.

"మీరే చెప్పండి."

"చాలా చిక్కిపోయావు. డాక్టరేమన్నారు."

"ఆపరేషన్ చేసి బిడ్డను తియాలన్నారు ఇంజక్షన్లు ఇస్తున్నారిపుడు"

"డబ్బయిపోగానే రాయి పంపిస్తాను"

"మీరు ఇంటికి వెళ్ళొచ్చారా ?"

"లేదు."

"అయితే ఆకలితోనే ఉన్నారన్నమాట. వెళ్ళి భోంచేసిరండి ముందు"

"వెడతాన్లే. వచ్చేటప్పుడు బాగా టిఫిన్ తిన్నాను."

మీర బలవంతంగా అతనికి బత్తాయిపండు ఇచ్చింది. మీర మాట తీసివేయలేక తీసుకున్నాడు, శాము. పండువలచి తొనలు విడిపిస్తూ,

"ఇంకా ఎన్నిరోజు లుండాలట ?" అనడిగాడు.

"పదిహేనురోజు లుండాలట ! ఇప్పటికి మూడు రోజులైంది. తరువాత కూడా రోజూ వచ్చి వెళ్ళాలట."

అపస్వరం

గంట మూడైనా శాము పైకి లేచే సూచనలే కనబడకపోవటంతో,

"మీరు ముందు ఇంటికి వెళ్ళిరండి. తరువాత మాట్లాడుకోవచ్చు. స్పెషల్‌వార్డు కదా ఎప్పుడు పడితే అప్పుడు రావచ్చు" అంది మీర.

శాము విధిలేక లేచి బయల్దేరాడు ఇంటికి వెళ్ళి భోంచేసి వెంటనే హాస్పిటల్‌కు బయల్దేరాడు. కమలమ్మగారు "కాస్సేపు విశ్రాంతి తీసుకొని సాయంత్రం ఆసుపత్రికి వెళ్ళ" మని చెప్పినా ఆగక ఆస్పత్రికి వెళ్ళి, మీరతో మాట్లాడుతూ కూచున్నాడు. భవిష్యత్తును గురించి, మీర భయపడితే, ఆమెకు ధైర్యం చెప్పాడు. తను అధైర్యపడినప్పుడు, ఆమెచేత ధైర్యం చెప్పించుకున్నాడు.

ఆరు గంటలకు కృష్ణయ్యగారు వచ్చారు. ఎనిమిదింటికి ఇద్దరూ ఇంటికి వెళ్ళారు

"నే విక వెడతాను, మీరా. ఉదయమే వర్క్‌కు వెడతాను."

కృష్ణయ్యగారు, "అప్పుడే వెళ్ళిపోవాలటయ్యా" అన్నారు.

"అవునండి మళ్ళీ మీర యింటి కొచ్చేరోజు వస్తాను.

శామును ఇంకా ఉండమని బలవంతంచేసి ప్రయోజనంలేదని వూరకుంది, మీర

పదిహేను రోజులు ఆసుపత్రిలో గడిపేసరికి విసుగెత్తిపోయింది, మీరకు రోజూ వస్తూన్న జ్వరం తగ్గిపోయి కులాసా చిక్కింది. పెద్ద డాక్టరు, ప్రతిరోజూ వచ్చి పరీక్ష చేయించుకొని వెడుతూండమని హెచ్చరించి, ఇంటికి వెళ్ళటానికి అనుమతించారు

మీర ఇంటి కొచ్చేసరికి, ఇంట్లో ఉన్న శామును చూసి ఆశ్చర్యంతో "మీరు ఎప్పుడొచ్చారు ?" అనడిగింది.

"ఇప్పుడే, ఓ అరగం టవుతుంది నువ్వు ఇంటి కొచ్చే రోజున వస్తానని చెప్పానుగా. మరచిపోయావా ?"

"అవును. నేను మరిచే పోయాను."

శాము రెండు రోజులు మైమరుపులోనే ఉండి ఉదయంపూట మీరను ఆసుపత్రికి తీసుకెళ్ళాడు.

మూడవరోజు ప్రయాణమవుతూ, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోమని హెచ్చరించాడు, మీరని. మీర,

"మళ్ళీ ఎప్పుడొస్తారు, మీరు ?" అనడిగింది.

"నువ్వు తల్లివి కాగానే."

"కాని, మీర తల్లి కాకముందే శాము రావలసి వచ్చింది.

మీర ఎప్పటిలాగానే ఒకరోజు ఆసుపత్రికి వెళ్ళినప్పుడు, ఆమెను పరీక్షించిన డాక్టరు, ఆశ్చర్యపోయారు.

"నొప్పులొస్తున్నాయా, అమ్మాయ్ ?"

"లేదు డాక్టర్."

"సంకోచపడక చెప్పమ్మాయ్."

"నిజంగాలేదు డాక్టర్"

"లేబర్ పెయిన్ ప్రారంభమయింది. చాలా బలహీనతవల్ల నీకు తెలియటంలేదు. ఈరోజు ఇంటికి వెళ్ళకు" అని బయటికివచ్చి కమలమ్మ గారితో డాక్టరు,

"మీ అల్లుణ్ణి పిలిపించండి త్వరగా. ఆపరేషన్ చేయాలి" అని చెప్పారు.

కమలమ్మగారు గాబరాగా ఇంటికి వచ్చి, కృష్ణయ్య గారితో విషయం చెప్పారు. వెంటనే శాముకు ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం వెళ్ళింది.

డాక్టరు, ఆపరేషనుకు అంతా సిద్ధం చేసుకొని, శాముకోసం ఎదురుచూస్తున్నారు పిచ్చెత్తినవాడిలా ఆసుపత్రిలోకి ప్రవేశించిన శామును, నర్సు ఆఫీసురూములోకి తీసుకెళ్ళింది.

లేడీ డాక్టరు అతనిముందో కాయితం ఉంచి, కలం చేతికిచ్చి, "సంతకం పెట్టండి. మీ భార్యకు ఇంకోసారి కడుపు వస్తే బ్రతికే ఆశలేదు. అందుకని ఇంకోసారి కడుపు రాకుండా గర్భకోశాన్ని తీసివేయాలి. దానికి మీ అనుమతి కావాలి" అన్నారు

శాము ఏమీ ఆలోచించే పరిస్థితిలో లేడు. వణుకుతున్న చేతితో సంతకంపెట్టి బయట బల్లమీద కూర్చున్నాడు.


శాము సంతకం చేయగానే, డాక్టరు మీరను ఆపరేషన్ గదిలోకి తీసుకెళ్ళి పడుకోబెట్టారు. స్విచ్ వేయగానే కళ్ళు చెదిరేలా దీపాలు వెలిగాయి. ఆ వెలుగు భరించలేక కళ్ళు మూసుకుంది మీర క్లోరోఫారం ఇవ్వగానే, తెలివి తప్పిపోయింది.

మీరకు మళ్ళీ తెలివి వచ్చేసరికి, సాయంత్రం నాలుగయింది

కళ్ళు తెరిచేసరికి చుట్టూ ఉన్న ప్రపంచమంతా మసక మసకగా కనిపించింది. కుర్చీలో కూర్చొని తనవేపే చూస్తున్న శాము, అపరిచితుడిలా కనిపించాడు.

క్షీణ కంఠంతో "ఎవరది ?" అంది.

శాము ఆమె చేతిని మృదువుగా నిమురుతూ, "నేను మీరా" అన్నాడు. మీర పెద్దగా కళ్ళు తెరచి, అతని మొహంలోకి చూసింది. మృదుమందహాసం ఆమె కళ్ళల్లో మెరసి మాయమయింది.



"ఎప్పుడొచ్చారు ?"

"అయిదురోజులవుతోంది, నేను వచ్చి."

"వచ్చి అయిదురోజులయితే నాదగ్గరికి రాలేదేం ?"

"అయిదు రోజులుగా మీ దగ్గరే కూర్చున్నా. మీకు ఆపరేషన్ చేసిన రోజునే వచ్చాను, నేను."

"అయితే ఈరోజు ఏవారం ?"

"శుక్రవారం."

"అయితే నాకు ఆపరేషన్ చేసి అయిదురోజులు అయ్యాయన్నమాట. మరి ..... బిడ్డ .... బిడ్డ" అంటూ చుట్టూ చూసింది మీర. పక్కలో గాని, మంచానికి ఆనుకుని ఉన్న ఉయ్యాలలోగాని బిడ్డ కనిపించలేదు.

శాము, "కంగారుపడకు మీరా. నీకు శ్రమ కలగకూడదని, నర్సు బిడ్డను, వేరే చోటికి తీసుకు వెళ్ళింది."

"ఏంబిడ్డ ?"

"అమ్మాయి."

మీర ఆశా ముఖంతో "పిలిపించండి. నేను చూడాలి" అంది.

శాము లేచి బయటికి వెళ్ళాడు. మీర ఆతని రాకతో తలుపువేపే చూస్తోంది. అయిదు నిముషాలయ్యాక శాము లోపలికి వచ్చి "బిడ్డ నిద్రపోతోంది. లేచాక తీసుకొస్తారుట" అన్నాడు.

మీర శుష్కకంఠంతో "నిద్రపోతూంటేనేం ? నేనేం లేపను. తీసుకురండి. బిడ్డపుట్టి అయిదురోజులు అయినా, ఇంతవరకూ నేను బిడ్డ మొహమే చూడలేదు. తీసుకురారూ" అని ప్రతిమాలుకో సాగింది. ఆమె కంఠంలోని దైన్యత, ఆవేదన గుర్తించి, 'నాకు పిల్లలొద్దన్న' మీర ఈమేనా ? అని ఆశ్చర్యపోయాడు శాము.

తెల్లటి గుడ్డలు వేసుకున్న నర్సు ఆకుపచ్చ రంగు గుడ్డలో చుట్టిన బిడ్డను ఎత్తుకువచ్చింది. మీర పెద్దగా కళ్ళుతెరచి చూడసాగింది. దూరం నుండి బిడ్డ నల్లజుట్టు మాత్రమే కనిపిస్తోంది. నర్సు దగ్గరికి రాగానే, మీర పైకి లేవటానికి ప్రయత్నించింది.

"ష్ .... పైకి లేవకండి, మీరు. ఇంకో వారం మిమ్మల్ని పైకి లేవనివ్వకూడదని, చెప్పారు డాక్టరు. నెమ్మదిగా మాట్లాడండి. నోరెండి పోయి, నీరు కావాలంటే ఇవ్వాం. అసలు బిడ్డను ఇక్కడికి తేవద్దనే చెప్పారు డాక్టరు. మీ పట్టుదల వల్ల ...." అంటూ బిడ్డను ఉయ్యాల్లో పడుకో బెట్టి దుప్పటి సరిగ్గా కప్పింది.

లేతచిగుర్ల లాంటి గుప్పిళ్ళు బిగించి, శాంతంగా నిద్రపోతోంది, బిడ్డ. పాలబుగ్గలనూ, మృదువుగా పువ్వులా ఉన్న చేతులూ, కాళ్ళనూ చూసి చెప్ప లేని ఆనందం అనుభవించింది మీర.

ఇలాటి బిడ్డనా నే వద్దన్నాను ? అనుకుంది మనసులోనే.

"బిడ్డ మంచి ఆరోగ్యంగా ఉంది. పుట్టి నప్పుడు తొమ్మిదిపౌను లుంది." నర్సు చెప్పింది.

"నా ప్రక్కలో పడుకోబెట్టండి, కాస్సేపు" మీర ప్రాధేయపడింది.

"ఉహూఁ వీల్లేదండి బిడ్డను ఇక్కడికి తీసు కొచ్చానని తెలిస్తేనే కోప్పడుతారు అసలు మీకు కులాసా చిక్కాక, మీరే చూసుకుందురుగాని"


NIVEA
creme

అంటూ బిడ్డను ఎత్తుకొని వెళ్ళిపోయింది, నర్సు.

"వెళ్ళిపోయింది, మాశారా" అంది మీర నిరాశతో.

ఆమె కంఠంలోని ఆర్ద్రత అతని హృదయాన్ని కదలించింది. ఆమె నుదుటిమీద చేతితో నిమురుతూ,

"ముందు నీకు నయంకానీ. మన పాప మన ఇంట్లో ఉండక, ఎక్కడికి పోతుంది ? తల్లివి నువ్వు కాకపోతే, ఎవరు చూస్తారు ?" అంటూ ఓదార్చాడు.

పాప పుట్టి ఇరవై అయిదురోజు లయ్యాయి, ఇంటికి వెళ్ళొచ్చని చెప్పారు, డాక్టరు.

చంటిపాప నెత్తుకొని ఇంటికి వచ్చింది, మీర. ఆ మరునాడే బారసాలకు ఏర్పాట్లు చేసుకున్నారు. సాయంత్రం పాపను ఉయ్యాలలో వేసే శాస్త్రముంది. ముందురోజునుండి శాము, మీర పాపకు ఎలాటి ఉయ్యాల తేవాలి అని చర్చించుకో సాగారు.

"నేనూ బజారుకు వస్తాను. టెక్నలాజికల్ ఇన్స్టిట్యూట్‌లో మంచి ఉయ్యాల దొరుకుతుంది. చూసి తెద్దాం" అంది, మీర.

"మీరా, నీ కెన్నేళ్ళొచ్చినా, ఇంకనూ పసి పాపయివే ! ఇంకా మూడు నెలలు బయట తిరగకూడదని చెప్పలా, డాక్టరు ? ఈసారి నువ్వు నాకు దక్కటం, నా అదృష్టం. నువ్విలా పట్టు పట్టావంటే, నే నిప్పుడే వూరికి వెళ్ళిపోతాను" అని బెదిరించాడు, శాము.

మీర "ఊఁ ఊఁ" అని రాగం తీసింది. శాము,

"కాస్త స్థిమితంగా ఆలోచించుకో, మీరా. నా కూతురి కెలాటి ఉయ్యాల తేవాలో నాకు తెలీదూ ? నేను తెచ్చింది, నీకు నచ్చకపోతే అపుడు చూద్దాం. మళ్ళీ మార్చి ఇంకోటి తెస్తాను. సరేనా ? చెప్పు" అని ఓదార్చాడు.

"ఇంకా నీకూ, పాపకూ ఏమేమి కావాలో చెప్పు తెస్తాను."

"కాయితం, కలం తీసుకోండి అన్నీ చెప్తాను, రాసుకుందురుగాని."

శాము కాయితం, కలం చేత పట్టుకుని సిద్ధముగా కూర్చున్నాడు.

"ఒక్క ఫీడింగ్ బాటిల్, నిపిల్స్, రబ్బర్ షీట్, దోమతెర, నాలుగు డబ్బాలు కుటికురా పౌడరు . . . ."

"ఇంతేనా ?"

"ఉండండి . గ్రైప్‌వాటర్, గ్లాక్సో, గ్లూకోజ్ గిలక . . . ."

కాయితం రెండు వేపులా నిండిపోయింది.

"కాయితం పూర్తయింది."

తదేకచిత్తంతో ఏం కావాలో ఆలోచిస్తున్న మీర, "వేరే కాయితం తెచ్చుకోండి" అంది.

శాము బుద్ధిమంతుడైన విద్యార్థిలా, లేచి వెళ్ళి, మరో కాయితం తెచ్చుకుని కూర్చొని, "ఊఁ సరే చెప్పు" అన్నాడు.

మీర కావలసిందంతా చెప్పి, ఒకసారి లిస్టు చదివించుకుని, విని, తృప్తితో తల వూపింది.

తన కూతురి అందాన్ని చూసి సంబరపడింది, మీర. తమిద్దరి రూపలావణ్యాలనూ పుణికి పుచ్చుకొని జన్మించిన చిన్నారి పాపను ఎంత

అపస్వరం

చూచినా తనివితీరేదికాదామెకు. పసిపాప ముగ్ధ సౌందర్యానికి తగినట్టుగా, బుగ్గలమీద సొట్టలు పడటం చూసి మురిసిపోయింది, మీర. "నా పాప అదృష్టవంతురాలు" ని పొంగిపోయింది.

శామూ, కృష్ణయ్యగారు ఇంటికి వచ్చేసరికి మధ్యాహ్నం రెండయింది. శాము తెచ్చిన రోజ్ ఉడ్ ఉయ్యాల మీరకు నచ్చింది.

"ఫరవాలేదు. మీ అభిరుచిని మెచ్చుకోవచ్చు" అంది.

శాము నవ్వుతూ "నిన్ను ఎన్నుకున్నప్పుడే తెలియలేదా ఆసంగతి ?" అన్నాడు. మీర చెప్పిన సామానులు కాకుండా, పాపాయికి రెండు జతల బంగారు గాజులు, ఓ గొలుసు, కాళ్ళకు పాంజేబులు తెచ్చాడు. మీర, శాము బంగారం కొనటాన్ని ఆక్షేపించింది.

"ఇంట్లో మీ అమ్మగారి నగలు అన్నీ ఉన్నాయి కదా ? బంగారు వెల మండిపోతున్నప్పుడు, ఇవెందుకు కొన్నారు ?"

"ఎప్పుడైనా ఆ నగలు మన అమ్మాయి వేసుకోవలసినవేగా ?"

"ఈ పూర్వకాలపు నగలు నా కక్కర్లేదంటే .."

"అప్పటికి చూసుకుందాంలే. ఆడపిల్లకు రేపటికి లక్షణంగా, గాజులు గొలుసూ ఉండక్కర్లేదా?

ఆరోజు రాత్రి పిల్లకు పేరేమి పెట్టాలన్న విషయంలో పెద్ద చర్చే జరిగింది.

కమలమ్మగారు "రేపు పాపకు ఏంపేరు పెడదాం" అన్నారు.

కృష్ణయ్యగారు, "శామణ్ణా, మంచిపే రొకటి చూసి చెప్పు నాయనా" అన్నారు.

శాము మీరవేపు చూస్తూ "నాకేమో మా అమ్మపేరు పెట్టాలనుంది. పెద్దవారి పేరు పెట్టినట్టూ ఉంటుంది. దేవునిపేరూ కలిసి వస్తుంది" అన్నాడు.

మీర తన సూచనను విరోధిస్తుందని శాముకు మొదటే తెలుసు. తెలిసే యుద్ధానికి సన్నద్ధుడై

శంఖాన్ని పూరించాడు. మీర శాము మాటలు తనకు వినిపించనట్టు నటించి,

"నేనో పేరు పెట్టాలని నిశ్చయించుకున్నాను" అంది.

బారసాలకోసం వచ్చిన గోవిందుడి భార్య కరుణ "ఏం పేరు నిశ్చయించుకున్నారో చెప్పండి. మీరు చెప్పే పేరు తప్పక బాగుంటుంది" అంది.

కరుణకు మీరంటే అమిత ఆత్మీయత. మీర మాటలన్నీ హృద్యమయం. ఆమె ఎన్నుకునే దుస్తులు అంతా కళామయం అని భావించి, ఆమెను తన ఆదర్శవ్యక్తిగా రూపొందించుకుంది.

శ్రీపాదు "చెప్పు మీరా, నీవేపేరు చెప్పినా, నేను దానికే ఓటు వేస్తాను" అన్నాడు.

"నేను 'వీణా' అని పెట్టాలనుకున్నా."

ఆ పేరు విని శాము పులుపు తిన్నవాడిలా మొహం పెట్టాడు.

"అంత తియ్యటి పేరు పుల్లగా అనిపించిందా, మీకు ?" అంది, మీర.

పూర్వకాలపువాళ్ళయిన కృష్ణయ్యగారికి, కమలమ్మగారికి మీర చెప్పిన పేరు నచ్చలేదు.

"శామణ్ణ చెప్పిన పేరే బాగుందమ్మాయీ పేరూ బాగుంది, తల్లిపేరు పెట్టుకున్నట్టూ ఉంటుంది."

మీర మాట్లాడకుండా క్రింది పెదవి కొరుక్కుంటూ కూర్చుంది. తన కోపాన్ని దిగమింగుకుంటున్న ఆమెను చూసి నవ్వు వచ్చింది శాముకు.

మీర తేరుకుని "అది పూర్వకాలపు పేరు బాగాలేదు" అంది.

కమలమ్మగారు "పూర్వకాలపు పేర్లైతేనేం ! వాటిలో ఉండే మాధుర్యం ఇప్పటి కాలం పేర్లలో ఏది ? నీ పేరే చూడు పూర్వకాలపు పేరైనా ఎంత మధురంగా ఉంది" అన్నారు.

కరుణ, శ్రీపాదు, మీర పక్షంగానే వాదించారు కాని, పెద్దవారి నిర్ణయం ఎదుట చిన్నవాళ్ళ వాదం నిష్ప్రయోజన మయింది.

(స శే ష ం)



వేల్పులకైనా మార్పులు తప్పవు

మహేష్

(19-3-65 సంచిక తరువాయి)

వరాహపురాణం

వాయుదేవునకు, ఆదిశేషునకు జరిగిన వివాదములో విష్ణువు ప్రత్యక్షమగుట, విష్ణువు శేషాద్రి యందు నివసించుట, శ్రీ వెంకటేశ్వరస్వామి చరిత్ర, విష్ణువు వరాహ రూపమున హిరణ్యాక్షుని సంహరించి భూమి ఉద్ధరించుట, శ్రీ కృష్ణుడు సంతానము కొరకు ఈశ్వరుని గురించి తపస్సు చేయుట మొదలైనవి వర్ణింపబడినవి.

ఇవి కాకుండా విష్ణువును వర్ణించే మరికొన్ని పురాణాలు ఉన్నట్లు అక్కడక్కడ చెప్పబడింది. కాని అవి ఇప్పుడు ఎక్కడా సాధారణంగా దొరకడంలేదు. వాటిలో ముఖ్యమైనవి, ఆంగీరస ఉప పురాణం, పురుషోత్తమ పురాణం, దుర్వాస ఉప పురాణం, కౌశిక పురాణం, వృద్ధ పద్మ పురాణం, విష్ణు ధర్మోత్తరామృత పురాణం, లఘు భాగవత పురాణం, ప్రభాస పురాణం, బృహన్నారసింహ పురాణం, బృహద్వామన పురాణం, బృహద్విష్ణు పురాణం, బృహద్విష్ణు ధర్మ పురాణం.

అవతారాలు

మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, శ్రీరామ, బలరామ, బుద్ధావతారాలను విష్ణువు ఇదివరకు ధరించేడనీ, కలియుగాంతంలో కలికి అవతారం ధరించగలడనీ విశ్వసించబడుతుంది. విష్ణువే ఈ అవతారాలను ధరించేడనే భావం గుప్తుల కాలంలో అనగా క్రీస్తు తర్వాత నాలుగవ శతాబ్దానంతరం ప్రచారంలోకి వచ్చిందని ఆధునిక చరిత్రకారుల అభిప్రాయం. వేదాల్లో కూడా అవతారాల ప్రసక్తి ఉన్నప్పటికీ, దానికీ ప్రస్తుతం భావించబడుతున్న అవతాలకూ అంతగా సంబంధం కనిపించదు.

ఒక యజ్ఞ భూమిని గురించి సురులకు, అసురులకు తగాయిదా రాగా, ఒక వామనుని శరీర పరిమితిగల స్థలాన్ని మాత్రం దేవతలకు ఇవ్వడానికి అసురులు అంగీకరించేరు. అప్పుడు విష్ణువు వామన రూపంలో భూమిమీద పడుకొని తన శరీరాన్ని పెంచడం ద్వారా మొత్తం భూమిని ఆక్రమించేడని శతపద బ్రాహ్మణంలో చెప్పబడింది. ప్రళయ సమయంలో ప్రజాపతి బ్రహ్మ, మత్స్యరూపుడై మనువుయొక్క నావను రక్షించినట్లు కూడా చెప్పబడింది. ప్రజాపతి కూర్మ, వరాహ అవతారాలను కూడా ఎత్తినట్లు శతపథ బ్రాహ్మణంలో చెప్పబడింది. తైత్తిరీయారణ్యంలో వరాహ నరసింహావతారాల ప్రసక్తి ఉంది. వేదాల్లో బ్రహ్మకు చెందిన ఈ అవతారాలు తర్వాత పురాణాల్లో విష్ణువుకు చెందినట్లుగా చెప్పబడుతుంది.

మత్స్య పురాణంలో చెప్పబడిన అవతారాలు నారాయణ, నరసింహ, వామన, దత్తాత్రేయ, మాంధాతృ, పరశురామ, శ్రీ రామ, వేదవ్యాస, బుద్ధ, కలికి వాయు పురాణంలో కూడా ఈ అవతారాలు పేర్కొనబడ్డాయి. కాని అందులో బుద్ధావతారమునకు బదులు కృష్ణావతారం చేర్చబడింది. మహాభారతంలో మొట్ట మొదట, వరాహ, వామన, నరసింహ, కృష్ణావతారాలు చెప్పబడ్డాయి. తర్వాత పరశురామ, శ్రీరామ, హంస, కూర్మ, మత్స్య, కలికి అవతారాలు చేర్చబడ్డాయి. భాగవతంలో మూడుచోట్ల అవతారాల వివరాలు ఉన్నాయి. కాని వాటిలో ఒక దానికి మరొకదానికి చాలా తేడా ఉంది. అందులో ఒక చోట చెప్పబడిన అవతారాలు, వరాహ, కపిల, నారద, నర, నారాయణ, దత్తాత్రేయ, యజ్ఞ, ఉరు, విక్రమ, పృథు, మత్స్య, కూర్మ, ధన్వంతరి, మోహిని, నరసింహ, వామన, పరశురామ, వేదవ్యాస, శ్రీరామ, బలరామ, కృష్ణ, బుద్ధ, కలికి అవతారాలు.

విష్ణువు 39 అవతారాలను ఎత్తినట్లుగా అహిర్బుధ్న్య సంహితలో చెప్పబడింది. బుద్ధుడు, అర్జునుడు, మొదలైనవారిని పూర్ణావతారాలుగా కాకుండా అంశావతారాలుగా కొంతమంది భావిస్తారు. భాగవతంలోనే ఒకచోట విష్ణువుయొక్క అవతారాలు అసంఖ్యాకం అని చెప్పబడింది. భగవద్గీత కూడా ఈ అభిప్రాయాన్ని బలపరుస్తుంది.

విష్ణువు

ప్రపంచంలో మానవుడు నేటి స్థితికి రావడానికి పూర్వం పొందిన వివిధ దశలే ఈ అవతారాల అర్థమని కొందరి అభిప్రాయం. దశావతారాల్లో మొదటిది మత్స్యావతారం.

పంచ భూతములలో ఒక దానినుండి మరియొక్కటి జన్మించినది. జలమయము నుండి భూమి పుట్టినది అని తైత్తిరీయోపనిషత్తు, మనుస్మృతి మొదలైనవి చెబుతున్నాయి. సుమారు యాభై కోట్ల సంవత్సరాలకు పూర్వం భూమి అంతా నీటితో నిండి ఉన్నదని ఆధునిక చరిత్రకారులు కూడా అభిప్రాయ పడుతున్నారు. అందుచేత కేవలం జలచరమైన మత్స్యమునే మొదటి అవతారంగా గ్రహించడానికి కారణమై ఉండవచ్చును. సృష్టిలో మొదట, చిన్న చిన్న పురుగులు నాచు మొదలైన ప్రాణికోటి ఉన్నప్పటికీ తగిన శరీరము, గమనము గల జంతువులలో మత్స్యమే మొదటిదని ఆధునికులు కూడా అభిప్రాయ పడుతున్నారు.

తరువాత కొంతకాలానికి అనగా ఇప్పటికి సుమారు ఇరవై కోట్ల సంవత్సరాలకు పూర్వం భూభాగం, జల భాగం అనేవిభజన ఏర్పడినది. సముద్రాలు, సరస్సులు ఆకాలంలోనే ఏర్పడ్డాయి. అందుచేత ఆ కాలంలో జీవకోటి ఉభయచరంగా (భూమిమీద, నీటియందు సంచరించేది) ఉండేది. ఈ స్థితిలోని జీవకోటిని గుర్తింప జేసేదే రెండవదైన కూర్మావతారం. ఈ కాలంలోనే మిక్కిలి పెద్దలైన కూర్మములు, బల్లులు, మొసళ్ళు ఉండేవని శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

తరువాత కొంత కాలానికి (ఇప్పటికి మూడు నాలుగు కోట్ల సంవత్సరాలకు పూర్వం) కేవలం భూభాగమందు సంచరించే జంతువులు అభివృద్ధి చెందినవి. ఈ స్థితిని వివరించేది మూడవదైన వరాహావతారం.

తరువాత కొంత కాలానికి (ఇప్పటికి సుమారు రెండు లక్షల సంవత్సరాలకు పూర్వం) నరుని పోలిన జంతువులు వృద్ధి చెందినవి. ఇవే క్రమంగా హీడిల్‌బర్గ్ మానవుడు, నియాండర్తల్ మానవుడు అని పిలవబడుతున్న రూపాలను పొందినవి. ఇటువంటి పరిణామ స్థితిని వివరించేదే నరసింహావతారం.

ఆదిమ మానవులలో కొంతమంది చాలా పొట్టిగా ఉండేవారనీ, వారలను గుర్తింపజేసేదే వామనావతారమని కొందరి అభిప్రాయం మొదట జంతువులలో ఒకడుగా ఉండిన మానవుడు ప్రపంచమంతా తానే వ్యాపించి సకల చరాచరములపై ఆధిపత్యమును సాగించుటయే మొదట వామనుడైన విష్ణువు త్రివిక్రముడై భూమ్యాకాశములను ఆక్రమించుటకు అర్థమని మరికొందరి అభిప్రాయం. మానవుడు శారీరకముగా సామాన్యుడైనా, తన శక్తి యుక్తులచేత ప్రపంచమును జయించగలడనుటకు ఉపమానమే వామనావతారమని మరి కొందరి అభిప్రాయం శివాజీ, గాంధి, పటేల్ వంటి మానవుల వ్యక్తిత్వాన్ని గుర్తింపజేసేది వారి శరీరము కాదుకదా!

ఆదిమ మానవులు శారీరకంగా అభివృద్ధి చెందినా క్రూర మృగముల మనస్తత్వాన్ని విడిచి పెట్టలేదు. అటువంటి స్థితికి చిహ్నమే పరశురామావతారము తరువాత మానసికంగా కూడా సంపూర్ణంగా వికసించిన మానవునికి చిహ్నమే శ్రీరామావతారం. ఈ కాలంలోనే వ్యవసాయం ప్రారంభమైంది.

భారీయెత్తున దేశరక్షణకు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం

వేల్పులకైనా మార్పులు


కాని పూర్తిగా అభివృద్ధి చెందలేదు. వ్యవసాయం, పశుపోషణ ప్రాధాన్యతను పొందిన కాలానికి చిహ్నం. నాగలిని ఆయుధముగా కలిగిన బలరాముడు, మానవుడు సంఘజీవియై ఇతరులను ఏ విధంగాను బాధించకుండా ఉండడానికి ప్రయత్నించడమే బుద్ధావతారం. క్రమంగా మానవులలో అధర్మం పెరగడంవలన ధర్మ సంస్థాపనకు రాబోయేది కలికావతారమని కొందరి అభిప్రాయం.


దశావతారాలను జరగడానికి వీలులేనివి, జరగడానికి వీలు ఉన్నవి అని రెండు రకాలుగా విభజించవచ్చునని మరికొందరి అభిప్రాయం. దశావతారాల్లో మొదటి అయిదు అవతారాలు (మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామనావతారాలు) జరగడానికి అవకాశం లేనివి. మానవుడు మాతృగర్భంలో ఉండగా పొందిన వివిధ దశలే ఈ అయిదు అవతారాలని వీరి అభిప్రాయం. శుక్ల శోణిత సంయోగము వలన ఏర్పడిన పిండము మత్స్య కూర్మాది రూపాలనుపొంది, తుదకు మానవ రూపాన్ని పొందుతుందని పిండశాస్త్రం కూడా చెబుతుంది. మిగిలిన అయిదు అవతారాలు జరగడానికి అవకాశం ఉంది. పరశురామ, శ్రీరామ, బల రామావతారాలు జరిగేయో, లేదో చెప్పలేముగాని జరగడానికి అవకాశం ఉంది. బుద్ధావతార విషయంలో ప్రత్యక్ష సాక్ష్యం చాలా ఉంది. కలికావతారం రాబోయేది కాబట్టి ఇప్పుడు ఏమీ చెప్పలేమని వీరి అభిప్రాయం.

మరి కొందరి అభిప్రాయంలో దశావతారాలను జరిగిపోయినవి, జరగబోవునవి అని రెండు రకాలుగా విభజించవచ్చును. కలికావతారం మాత్రం జరగబోయేది. మిగిలిన తొమ్మిది అవతారాలు జరిగిపోయినవి. మానవుడు జన్మించినది మొదలు మరణించే పర్యంతం పొందే వివిధ దశలే ఈ తొమ్మిది అవతారాలని వీరి అభిప్రాయం.

మానవుడు జన్మించిన వెంటనే పడుకోవటం తప్ప ఏమీ చేయలేడు కనుక అది మత్స్యావతారం. తరువాత కొద్దిగా కదలు చుండుట కూర్మావతారం. కాళ్ళతోను, చేతులతోను ప్రాకుట వరాహావతారం. కొద్దిగానడచుట నరసింహావతారం. విద్యాభ్యాసమే వామనావతారం. ఇక్కడనే తగిన శ్రద్ధ చూపిన ఎడల ప్రతి మానవుడు త్రివిక్రముడు కాగలడు. బాధ్యత తెలియని కౌమారమే పరశు రామావతారం. గృహస్థాశ్రమమే శ్రీరామావతారం. జీవనోపాధి నిమిత్తం కృషి చేయడమే బలరామావతారం. వార్ధక్యంలో నీతులను బోధించడమే బుద్ధావతారం అని వూహించ వచ్చును.

ఇవే కాకుండా దశావతారాలను గురించి మరి కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. విష్ణువు మత్స్యావతారంలో సత్యవ్రతుని నౌకను రక్షించడానికీ, నోవా నౌకా వృత్తాంతానికి పోలిక ఉంది. బౌద్ధమతాన్ని స్థాపించిన గౌతమబుద్ధుడు, దశావతారాల్లోని బుద్ధుడు కాదని మరికొందరి అభిప్రాయం. ఇటువంటి వాటినన్నిటినీ చర్చించడానికి ఇక్కడ స్థలం చాలదు కాబట్టి అవతార తత్త్వం అనే ప్రత్యేక వ్యాసంలో వాటిని గురించి వివరిస్తాను. (సశేషం)


విజయా కు
ఒక కొత్త స్నేహం...
న్యూట్రీను కు
ఒక కొత్త అభిమాని...
బేబి భార్గవి
కె. ఆర్. విజయ
Nutrine
SWEETS
పాపలకైనా
పెద్దలకైనా
కమ్మని రుచికి
న్యూట్రీన్ మించిన మిఠాయిలు లేవు
న్యూట్రీన్ కొనండి...
న్యూట్రీన్ ఇవ్వండి...
న్యూట్రీన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
చిత్తూరు – ఆంధ్రప్రదేశ్



విశ్వావసు ఉగాదికి
వారి విశేష కానుక
తెలుగు సాహితీ సౌరభ, సౌందర్యాలకు వాచవి
సమగ్ర ఆంధ్ర సాహిత్యం
పన్నెండు సంపుటాలలో పరిచయం
ప్రచురణకు ముందే కొనుగోలు సదుపాయాలు
ఈ సదుపాయం ఏప్రెల్ 30 వ తేదీవరకే అతర్వాత కచ్చితంగా
అసలు ఖరీదు రూ. 5/-, పోస్టేజి ఖర్చులూ కలిసి రమారమి రూ. 6/- అమ్మకోవలసిందే.
రమారమి 3000 పుటలు
యం. శేషాచలం & కో
సమగ్ర ఆంధ్ర సాహిత్యం
ఆరుద్ర
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు
రాష్ట్రపతిరోడ్డు, సికిందరాబాదు

ఇల్లాలు

ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారి "ఇల్లాలు" చిత్రం షూటింగ్ నిర్విరామంగా జరుగుతున్నది. గీతాంజలి కొత్త నటుడు కె. నాగేశ్వరరావు ప్రధాన భూమికలు పోషించుతున్న యీ చిత్రం సగభాగం రంగుల్లోను, సగభాగం నలుపు తెలుపుల్లోను తయారవుతున్నది ముళ్లపూడి వెంకటరమణ సంభాషణలు రూపొందించారు. ఆచార్య ఆత్రేయ గీతాలు వ్రాశారు సంగీతం కె వి మహదేవన్, కళ తోట, కెమెరా రవికాంత్, ప్రొడక్షన్ కంట్రోలర్ ఎం వరాత్సరరావు, దర్శకత్వం వి సంజీవరావు, సూపర్విషన్ ఎల్ వి ప్రసాద్ ఇందులో ఇంకా రమణారెడ్డి, అల్లు రామలింగయ్య, చలం, నిర్మల, జూనియర్ భానుమతి, ధూళిపాళ ఉన్నారు.

ప్రేమించి చూడు

పద్మశ్రీ పిక్చర్సువారి "ప్రేమించి చూడు" చిత్రనిర్మాణం ముగించుకొని, వారి యూనిట్ మార్చి 16 న మద్రాసుకు తిరిగి వచ్చారు నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి, చలం, రావికొండలరావు, రాజశ్రీ, కాంచన, గిరిజ, శాంతకుమారి మొదలయినవారు నటించిన ఈ సంపూర్ణ హాస్యరసభరిత చిత్రానికి సంభాషణలు ముళ్లపూడి వెంకటరమణ వ్రాశారు పాటలు ఆత్రేయ, సి నారాయణరెడ్డి, శ్రీ శ్రీ, ఆరుద్ర, దాశరథి, ముళ్లపూడి, సంగీతం వేణు, నృత్యాలు తంగప్పన్, కెమెరా పి ఎల్ రాయ్, దర్శకత్వం పి పుల్లయ్య బి ఏ నిర్మాత వి వెంకటేశ్వర్లు, బి ఏ ఆంధ్రలో యిది శ్రీ ఫిలిమ్సువారి ద్వారా ఏప్రిల్ చివరిభాగంలోగాని, మే మొదటివారంలో గాని విడుదల కావచ్చునని తెలుస్తున్నది

హరనాథ్

నటుడు హరనాథ్ ఫిల్మిస్తాన్ వారి హిందీ చిత్రం "హమ్ కహా జా రహేహై" లో నటించుతున్న విషయం పాఠకులకు విదితమే. ఇటీవల ముప్పై రోజులపాటు బొంబాయిలో ఉండి ఆ చిత్రం షూటింగులో పాల్గొని మార్చి 16 న మద్రాసుకు తిరిగి వచ్చారు. ఆయనను నేను కలుసుకున్నప్పుడు "బొంబాయి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది అక్కడి ఫిల్మిండస్ట్రీలోని పెద్దలు నన్ను చూసి ఆకర్షితు లయినారు. కారణం ఏమిటో నే చెప్పలేను ఇద్దరు ప్రసిద్ధ నిర్మాతలు వారు ప్రస్తుతం నిర్మించనున్న హిందీ చిత్రాలలో నటించమని అడుగుతున్నారు. సంభాషణలు జరుగుతున్నవి. ఏప్రిల్‌లో నా నిర్ణయం వారికి తెలుపుతాను. మొదట మన చిత్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కదా!" అన్నారు నవ్వుతూ

సహజమయిన అందచందాలు, నటనాశక్తి సమర్థత గల యువ నటుడు హరనాథ్‌కి ఉత్తరాది వారి నుంచి ఆహ్వానాలు రావడంలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు గాని, మన నిర్మాతలు అతడిలోని ప్రజ్ఞను ఆలస్యంగా గుర్తించడమే ఆలోచించ దగినది

జయభేరి పిక్చర్స్

జయభేరివారి జానపద చిత్రం గోల్డెన్ స్టూడియోలో శీఘ్రగతిన నిర్మించబడుతున్నది. రాజ

చిత్రలహరి

సులోచన, కాంతారావు, రాజనాల, కె వి ఎస్ శర్మ, సత్యనారాయణ, బాలకృష్ణ, రాజ్‌బాబు, బాలయ్య నటీనటులు సంభాషణలు బి ఎన్ చారి, పాటలు ఆరుద్ర, సంగీతం పెండ్యాల, నృత్యాలు పసుమర్తి, కళ వాలి, కెమెరా పి దత్ నిర్వహించే యీ చిత్రానికి దర్శకుడు సి ఎస్ రావు నిర్మాతలు టి రంగారావు, టి త్రివిక్రమరావు ఆంధ్రలో ఇది అపరాజిత ఫిలిమ్స్ ద్వారా విడుదల కానున్నది

పాదుకా పట్టాభిషేకం

సిటాడల్ స్టూడియోలో అమరావతి చిత్ర వారి "పాదుకా పట్టాభిషేకం" సెట్స్‌పైకి మార్చి 18 న వెళ్లడం జరిగింది జానకీరాములు అరణ్యవాసం వెళ్లేముందు పినతల్లి సుమిత్ర వద్ద కూడా సెలవు తీసుకునేందుకు రావడం, సుమిత్ర దుఃఖంతో కుమిలిపోవడం మొదలయిన దృశ్యాలను ఆవాళ చిత్రీకరించారు దర్శకులు వసంతకుమార రెడ్డి జానకీరాములుగా కృష్ణకుమారి, కాంతారావు, సుమిత్రగా విద్యావతి, ఊర్మిళగా సబితాదేవి నటించారు నిండయిన విగ్రహంతో, గంభీరంగా చక్కని వర్చస్సుతో లక్ష్మణ వేషంలో కనిపించాడు, కొత్త నటుడు శశికాంత్ బి ఏ. ఇందులో ఇంకా దశరథునిగా ధూళిపాళ సీతారామశాస్త్రి, కౌసల్యగా వాలతి, కైకేయిగా జి. వరలక్ష్మి, భరతునిగా బాలయ్య, గుహునిగా ఏడిద నాగేశ్వరరావు నటించుతున్నారు



'దేవత'లో సావిత్రి.

ప్రేమించి పెళ్లిచేసుకో

గోకుల్ ఆర్ట్స్ థియేటర్సువారి "ప్రేమించి పెళ్లి చేసుకో!" చిత్రం ఫిలిం సెంటర్‌లో నిర్మించబడుతున్నది ఇంతవరకు పన్నెండు రీళ్లు పూర్తి చేసుకున్నది ఎన్ టి రామారావు, గుమ్మడి, రేలంగి, నాగయ్య, నాగభూషణం, చలం, కృష్ణకుమారి, గిరిజ, చంద్రకళ, హేమలత, రాధాకుమారి మొదలయినవారు నటించుతున్న యీ చిత్రానికి సంభాషణలు బొల్లిముంత శివరామకృష్ణ వ్రాశారు గీతాలు సి నారాయణరెడ్డి, రాజశ్రీ, సంగీతం టి వి రాజు, నృత్యాలు : వేణుగోపాల్, కళ : కుదరవల్లి నాగేశ్వరరావు. కెమెరా రామచంద్ర, దర్శకత్వం బి. ఎస్.



'తేనెమనసులు'లో కృష్ణ, సుకన్య.

ఆంధ్ర ప్రదేశ్

చదవండి, ప్రకటనలు ఇవ్వండి!

ప్రతి కుటుంబం చదవదగిన సచిత్ర మాసపత్రిక

తెలుగు ప్రచురణలో వరుస క్రమములో వెలువడు ఉత్సాహవంతమైన
క్రింది నాలుగు నవలలను తప్పక చదవండి.

★ మిహిరకులుడు - శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

★ ఐశ్వర్యం - శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

★ బ్రతికిన కాలేజి - శ్రీ పాలగుమ్మి పద్మరాజు

★ అడవి మల్లె - శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవి

ప్రతి నెలా 80,000 ప్రతులకు పైగా అమ్ముడవుతున్నాయి.
తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ భాషలలో ప్రచురించబడుతున్నది.

ఏడి ప్రతి వెల : 25 పైసలు మాత్రమే

ఇతర వివరాలకు వ్రాయండి:

టి. రామచంద్రరావు,

డైరెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ,

హైదరాబాదు.

చిత్రలహరి

నారాయణ, నిర్మాత : దోనేపూడి కృష్ణమూర్తి.

కొత్త నటి కుమారి చంద్రకళ యిందులో శక్కగా నటించిందని రషెస్ చూసినవారు అంటు న్నారు.

ప్రమీలార్జునీయము

ప్రమీలలో వచ్చిన ఆకస్మిక పరిణామానికి ఆశ్చర్యపోయాడు అర్జునుడు తత్తరపాటుతో "ప్రమీలా, ఏమిటిది?" అన్నాడు. ప్రమీల అతడి మాటలనూ, చేష్టలనూ సహించలేకపోతున్న దిప్పుడు "అర్జునా, ఆపు నీవాచాలత! నీకల్లి బొల్లి మాటలతో నన్నిక నమ్మించలేవు. స్త్రీ సామ్రాజ్యంలోకి ప్రవేశించి, రాణినయిన నన్నే వంచించాలనుకోవడం క్షమించరాని సాహసం నీ కుటిలయత్నాన్ని తెలుసుకోలేనంత అవివేకిని గాదు చూడు, స్త్రీ శక్తి!" అంటూ విల్లును సారిం చినది

అర్జునుడు కలత చెందాడు ప్రేమ స్వరూపిణి ప్రమీలకు ఏమయినది? ఎందు కిలా మారిపోయి నది? "ప్రమీలా, ఉన్నట్టుండి ఎందుకిలా ఉగ్ర స్వరూపం దాల్చావు? మనం పరస్పరం ప్రేమించు కున్నాం ఒకరి నొకరికి అర్పించుకున్నాము. నీ ప్రవర్తన ఆశ్చర్యకరంగా వున్నది!" అన్నాడు.


ప్రమీల ఆదిశక్తి వరప్రసాదిని అతడి మాట లసు సరకు చేయలేదు పౌరుషంగా "అర్జునా, తేనెపూసిన నీపలుకులలోని ఆంతర్యం నాకు తెలుసు! నన్నిక అవి కదుపలేవు. ఈ ప్రమీలలోని శక్తి పరాక్రమాలు నీవు చూడవలసిన సమయం ఆసన్న మయినది, కాచుకో!" అంటూ విల్లును ఎక్కు పెట్టినది ఆమె.

ఈ రసవత్తర ఘట్టము ఎస్ ఆర్ మూవీస్ వారు భారీయెత్తున నిర్మించుతున్న "ప్రమీలా ర్జునీయము" చిత్రానికి సంబంధించినది. యువ దర్శకుడు శ్రీ ఎం మల్లికార్జునరావు దర్శకత్వాన రమణీయంగా రూపొందుతున్న యీ చిత్రాలలో యన్. టి రామారావు, సరోజాదేవి, కాంతారావు, పద్మనాభం, రేలంగి, బాలకృష్ణ, రాజశ్రీ, మీనా కుమారి, గిరిజ, ఛాయదేవి మొదలగువారు నటించుతున్నారు

సంభాషణలు, పాటలు, పద్యాలు, పింగళి నాగేంద్ర రావు వ్రాశారు. సంగీతం పెండ్యాల నాగేశ్వరరావు, కళ గోఖలే, వాహినీ పిక్చర్స్‌వారి ద్వారా యీచిత్రం ఆంధ్రలో విడుదల కాబోతున్నది.

జ్వాలాద్వీపరహస్యం

మధు పిక్చర్స్‌వారి రెండవ చిత్రానికి "జ్వాలా ద్వీప రహస్యం" అని నామకరణం చేశారు. కృష్ణ కుమారి, కాంతారావు, రాజనాల, సత్యన్నారాయణ, ముక్కామల, కె వి. యస్. శర్మ, బాలకృష్ణ, సూర్యకళ, నెల్లూరు కాంతారావు మొదలయిన వారు నటించుతున్న ఈ చిత్ర నిర్మాణం పూర్తి కావచ్చింది సాహసకృత్యాలతో నిండిన ఈ జానపదా నికి సంభాషణలు జి. కృష్ణమూర్తి వ్రాశారు గీతాలు : సి. నారాయణరెడ్డి, జి కృష్ణమూర్తి, సంగీతం : కోదండపాణి, నృత్యాలు : చిన్ని—సంపత్, కెమెరా : వెంకటరత్నం, ఎడిటింగ్ : గోవింద స్వామి, నిర్మాత : పి. మల్లిఖార్జునరావు, దర్శ కత్వం : విఠలాచార్య, కో డైరెక్టరు : యస్. డి. లాల్. ఆంధ్రలో ఇది నవయుగ ఫిలిమ్స్ ద్వారా విడుదల అవుతుంది.




"ప్రేమించిచూడు" లో నాగేశ్వరరావు, కాంచన, రాజశ్రీ.


రాజాదుష్యంత

మధుమతి మూవీస్‌వారు "రాజా దుష్యంత" చిత్రం నిర్మించనున్నారు. నాగయ్య, లింగమూర్తి, మంత్రవాది శ్రీరామమూర్తి, మణిమాల, జాన్సీ, యస్. వరలక్ష్మి మొదలైనవారు నటించగలరనీ, ఉగాదికి ఈ చిత్రానికి ప్రారంభం జరుగుతుందనీ సంగీత దర్శకులు సుసర్ల దక్షిణామూర్తి ఇటీ వల తెలియజేశారు. శ్రీ శ్రీ సంభాషణలు, ఆరుద్ర, వడ్డాది పాటలు వ్రాశారు. సంగీతం : దక్షిణా మూర్తి : కెమెరా : లక్ష్మణ్ గోరే, ఆర్ట్ : సోమ నాథ్, దర్శకత్వం : హున్సూరి కృష్ణమూర్తి. దక్షిణామూర్తిగారి అధ్వర్యంలో నిర్మించబడే ఈ చిత్రానికి నిర్మాత : ఇ. వి. శర్మ.

—మోహన్ కుమార్ ★



'ప్రమీలార్జునీయం'లో రుష్యేంద్రమణి, బి. సరోజాదేవి.



సుప్రసిద్ధ హిందీ నటుడు సునీల్‌దత్ తరచు ఇతర కార్యక్రమాల్లో కూడా ఉత్సాహంతో పాల్గొంటూ వుంటారు. కోలినాస్ అనే సంస్థ నిర్వహించిన ఒక పోటీలో ఆయన అతిథిగా పాల్గొన్న దృశ్యం ఇది.

అవీ - ఇవీ - అన్నీ

క్లియోపాత్రా శతదినోత్సవం

ట్వెంటీయత్ సెంచరీ ఫాక్స్‌వారు రూపొందించిన 'క్లియోపాత్రా' రంగుల చిత్రం శతదినోత్సవం ఇటీవలనే మద్రాసులోని "సఫైర్" పిక్చర్స్ థియేటర్‌లో జరిగింది సభకు ప్రముఖ తమిళ నటుడు శ్రీ శివాజీ గణేశన్ ప్రధాన అతిధిగా విచ్చేశారు థియేటర్ తరఫున శ్రీ యశ్వంత్‌షా స్వాగతం చెపుతూ, ఈ చిత్రం నూరురోజుల పాటు ప్రదర్శింపబడటం పట్ల హర్షం వెలిబుచ్చి, అందుకు ప్రజల ప్రోత్సాహమే కారణమన్నారు తదనంతరం ట్వెంటీయత్ సెంచరీ ఫాక్స్ ప్రతినిధి ప్రసంగించారు. శ్రీ శివాజీ గణేశన్ తన ప్రసంగంలో థియేటర్ యజమానుల కృషిని కొనియాడారు. శ్రీ షా కూడా ప్రసంగించారు.

కొన్ని వివరాలు

ఈ శతదినోత్సవం మార్చి 26 న జరిగింది. అంతవరకు దాదాపు 299 ఆటలు ప్రదర్శించటం జరిగింది. వసూలయిన మొత్తం కూడా ఇంతవరకు మరెక్కడా వసూలు కాలేదని థియేటర్ యజమానులు చెప్పారు ఆనాటివరకు మొత్తం 5,54,189 రూపాయలు వసూలయ్యాయి కాని అందులో 2,33,618 రూపాయలు పన్నుల క్రింద చెల్లించటం జరిగింది

'క్లియోపాత్రా' తదుపరి చిత్రం 'సౌత్ పెసిఫిక్' మే తొలివారంలోగాని, ఏప్రిల్ ఆఖరుకుగాని, 'సఫైర్'లో విడుదల అవుతుంది

ఇటీవలనే 'సఫైర్' థియేటర్‌లో 'లైవ్‌షో' లను కూడా ప్రవేశపెట్టారు. భారతీయ ప్రాచీన సంప్రదాయాన్ని సమర్థిస్తూ కళల అభివృద్ధికి ఈ 'లైవ్‌షో'లు తోడ్పడగలవని శ్రీ యశ్వంత్ షా పేర్కొన్నారు ఇలాంటి 'లైవ్‌షో 'లను ప్రవేశపెట్టిన ఘనత భారతదేశంలో తొలిసారిగా ఈ థియేటర్‌కే లభించింది.

సవతితల్లి

నాటక ప్రదర్శనం

సుకృత లక్ష్మి విలాససభ (మద్రాస్) వారు తమ సభ వార్షికోత్సవ సందర్భంగా సవతల్లి అనే సాంఘిక నాటకాన్ని ఇటీవలే రాజా అన్నామలై హాల్లో ప్రదర్శించారు.

ఇందులో శ్రీయుతులు కె. శేషయ్య, ప్రి. శేషయ్య, వి. యస్. పంచాక్షరి, ఎస్. మునిరత్నం, సి. ఆంజనేయులు, యస్. ఎం. చంద్రశేఖర్, ఎస్. వెంకటాద్రి, ఎం. తిరువరంగం, ఎం. శ్రీనివాసులు, చి॥ ఎం. విజయకుమారి. శ్రీమతి వసుంధర, భాగ్యశ్రీ, కుమారి భారతి నటించారు.

సవతితల్లి తన సవతిబిడ్డలను పెట్టే కష్టాలు ముందు వెనుకలాలోచించక ప్రవర్తించినందువల్ల కలిగే నష్టాలు ఈ నాటకంలోని ఇతివృత్తం.

ముఖ్యంగా శ్రీయుతులు కె. శేషయ్య, ఎస్. మునిరత్నంల నటన ప్రశంసనీయంగా ఉన్నది, స్త్రీపాత్రలలో శ్రీమతి వసుంధర, భాగ్యశ్రీల నటన సహజంగా ఉన్నది. చి విజయకుమారి నటన ముచ్చటగా ఉంది. పనివాడు దుర్గయ్యగా శ్రీ చంద్రశేఖర్ నటన చక్కగా ఉంది. మిగిలిన నటీనటులు తమ పాత్రల నర్థం చేసుకొని నటించారు. ఇంకా కృషి చేస్తే వీరు చక్కని నాటకాల్ని ప్రదర్శించటానికి అవకాశం ఉంది. ★



కాలకౌశికుని ఇంట్లో జ్వరంతో బాధపడుతూ తండ్రిని తలచుకొంటున్న లోహితాస్యుని చంద్రమతి ఊరడించుట.

విజయావారి అద్వితీయ పౌరాణిక చిత్రం "సత్య హరిశ్చంద్ర"

నిర్మాత - దర్శకత్వం:

K. V. రెడ్డి, B. Sc. Hons

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambuchetty Street Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



పశ్చిమ జర్మనీలో 1760 లో తయారయిన యీ బంగారు కిరీటం నేటికీ నిశ్చలంగా వుంది.